ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అమరావతి
విజయవాడ

20 ★★★★★

గురువారం 24 ఆగస్టు 2017



విజయవాడలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో టీడీపీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

లైట్ రైల్.. సెట్!

డీఎంఆర్‌సీతో తెగతెంపులు!





- డీపీఆర్ రూపకల్పనకు నూతన సంస్థ కోసం టెండర్లు
- నాలుగు నెలలే గడువు
- ప్రస్తుత కారిడార్లతోపాటు పొడిగింపునకు నిర్దేశం
- ఎయిర్ పోర్టు, జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు..
- ఇండియా, జర్మనీలలో పేపర్ నోటిఫికేషన్
- జర్మనీ ఆర్థిక సంస్థ సహకారంతో ముందుకు

నగరంలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు వైపు అడుగులు పడుతున్నాయి. ఇప్పటి వరకూ సలహాదారుగా ఉన్న డీఎంఆర్‌సీతో తెగతెంపులు చేసుకున్న ఏఎంఆర్‌సీ ఈ ప్రాజెక్టుకు ఇతర కన్సల్టెంట్‌ను నియమించు కోవటానికి బుధవారం టెండర్లను పిలిచింది. లైట్ రైల్ ప్రాజెక్టును చేపట్టడానికి తక్షణం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉండటంతో టెండర్ నోటిఫికేషన్‌ను ఏఎంఆర్‌సీ వెబ్‌పోర్టల్‌లో పొందు పరిచారు. నాలుగు రోజుల్లో అధికారికంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టు డీపీఆర్ కోసం ఇక్కడే కాకుండా, జర్మనీలో కూడా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.

7

గోడౌనులో అగ్ని ప్రమాదం

- విద్యుత్ తీగలపై అట్టపెట్టెలు పడడంతో చెల రేగిన మంటలు
- మిక్సీలు, కుక్కర్లు దగ్ధం
- రూ.35లక్షల ఆస్తినష్టం 9



లోపల నుంచి వస్తున్న పొగ

డెంగ్యూ లక్షణాలతో ఒకరి మృతి

మృతుడు పాత రాజరాజేశ్వరిపేట వాసి

- వివరాలు 12లో...

బహిరంగ రహితం.. వేగంగా...



- జిల్లాలో 789 గ్రామాల్లో సంపూర్ణ మరుగుదొడ్లు
- త్వరలోనే ఓడీఎఫ్‌గా ప్రకటన
- ఫలిస్తున్న కలెక్టర్ చర్యలు

సామాజిక చైతన్యం వెల్లివిరుస్తోంది. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి సాకారం అవుతోంది. అక్టోబరు 2వ తేదీ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సెప్టెంబరులోనే సాధించే దిశగా జిల్లా అడుగులు వేస్తోంది. జిల్లాలోని 970 పంచాయతీల్లో 789 గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితం (ఓడీఎఫ్)గా జిల్లా యంత్రాంగం ప్రకటించింది. మిగిలిన 181 గ్రామాలను కూడా ఓడీఎఫ్‌గా ప్రకటించే దిశగా కలెక్టర్ లక్ష్మీకాంతం కొద్ది రోజుల క్రితం తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. మరో వారం రోజుల్లో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా కదులుతున్న జిల్లా ఐఎల్ఎస్ పథకంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

8

అందుబాటులో ఆధునాతన వైద్యం



పేదలకు పూర్తి ఉచితంగా.. అత్యాధునిక సిటీ స్కాన్

2



- న్యూరాలజీ సంబంధ రోగులకు వరం
- సత్వర రిపోర్టులు... సకాలంలో వైద్యం
- ఏడాదికి రూ. 6.60 లక్షల పైగా ఖర్చు

● ప్రభుత్వ పర్యవేక్షణ.. ప్రైవేటు నిర్వహణ
● పేదలకు పూర్తి ఉచితంగా.. అత్యాధునిక సిటీ స్కాన్
● న్యూరాలజీ సంబంధ రోగులకు వరం

అందుబాటులో అధునాతన వైద్యం

● రోజుకు సగటున 60 సిటీస్కానింగ్స్.. ● సోమవారం రికార్డు స్థాయిలో 100 స్కానింగ్స్
● సత్వర రిపోర్టులు... సకాలంలో వైద్యం ● ఏడాదికి రూ. 6.60 లక్షల పైగా ఖర్చు



స్కాన్ చేస్తున్న దృశ్యం



అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సిటీ స్కాన్ ప్రభుత్వ హాస్పిటల్ (జీజీహెచ్)లో అందుబాటులో ఉంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వైద్య పరికరాలు నిరుపయోగ గంగా మారడాన్ని గమనించిన ప్రభుత్వం వైద్య పరీక్షల విభాగాన్ని సంస్కరించింది. పూర్తిగా ప్రైవేటు చేతుల్లో కాకుండా, ప్రభుత్వ పర్యవేక్షణలో, ప్రైవేటు ఏజన్సీలు పరీక్షలు నిర్వహించేలా సంస్కరీకరించటంతో నిన్నటి వరకు అలంకార ప్రాయంగా ఉన్న ఖరీదైన వైద్య పరీక్షలు పేదలకు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ విభాగం అందిస్తున్న సేవలు నిరుపమానం. దీని నిర్వహణ వైద్యారోగ్యశాఖ చూస్తున్నా వైద్య పరీక్షలు నిర్వహించే బాధ్యత ఆర్‌కే సంస్థకు అప్పగించారు. కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో ఇక్కడ ప్రతిరోజూ 50 నుంచి 60 మందికి సిటీ స్కాన్ చేస్తున్నారు. ప్రతి సోమవారం ఈ సంఖ్య 80 నుంచి 100 వరకు ఉంటుంది.

● న్యూరాలజీలో కీలకం :

న్యూరాలజీ విభాగంలో రోగులకు సిటీస్కాన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పక్షవాతం, మెదడులో కణితులు, రక్తనాళాలు చిట్లడం, మెదడులో నీరు చేరడం, వెన్ను పూస విరిగిన రోగులకు వ్యాధి నిర్ధారణ కోసం సిటిస్కాన్‌కు పంపుతుంటారు. రోజూ సగటున 50 నుంచి 60 వరకు సిటీస్కాన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొందరు రోగులకు 'కాంట్రస్టు' ఇంజక్షన్ ఇచ్చి స్కాన్ చేస్తున్నారు. దీని వలన చిట్లిన రక్తనాళాలు, కణితలు గుర్తించడం మరింత సులవవుతుంది. ప్రతిరోజూ సగటున సిటీ స్కాన్ నిర్వహించే 60 మందిలో పది మంది రోగులకు ఈ ఇంజక్షన్ ఇచ్చి పరీక్షలు చేస్తున్నారు. కిడ్నీ సంబంధ రోగులకు ఈ ఇంజక్షన్ ఇవ్వకుండా స్కానింగ్ నిర్వహిస్తున్నారు.

● ఏడాదికి రూ. 6.60 లక్షలను ఖర్చు చేస్తున్న ప్రభుత్వం :

సిటీ స్కాన్‌కు సంబంధించి ఆర్‌కే ఏజన్సీకి వైద్యారోగ్య శాఖ ఒక్కో స్కాన్‌కు రూ.893 చెల్లిస్తోంది. కాంట్రస్టు ఇంజక్షన్ చేసి, పరీక్ష నిర్వహిస్తే రూ.1037 చెల్లిస్తున్నారు. రోజుకు ఇంజక్షన్‌తో 10, ఇంజక్షన్ ఇవ్వకుండా 50 పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ లెక్కన ఇంజక్షన్‌తో నిర్వహించిన పరీక్షలకు రోజుకు రూ.10,370, ఇంజక్షన్ ఇవ్వకుండా నిర్వహించిన పరీక్షలకు సగటున రోజుకు రూ.44,650 చొప్పున... ఏడాదికి రూ.6,60,240 చొప్పున ప్రభుత్వం ఆర్.కె.సిటిస్కాన్ సంస్థకు చెలిస్తోంది.

అధునాతన వైద్యం అందరికీ అందుబాటులోనే లభిస్తోంది. పేదవాడు కూడా ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోవాలనుకుంటే ఏమాత్రం భయపడాల్సిన పనిలేదు. ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్)లో కాస్టలీ వైద్య పరీక్షలన్నీ సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చాయి. అత్యంత ఖరీదైన వైద్య పరీక్షలలో సిటీ స్కాన్ ఒకటి ! పక్షవాతం, బ్రెయిన్ ట్యూమర్లు తదితర ప్రాణాంతక వ్యాధి నిర్ధారణలకు దోహదపడే సిటీ స్కాన్ సేవలు పేదవాడికి ఉచితంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో అధునాతన సిటీ స్కాన్ పరీక్షలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

- ప్రభుత్వాసుపత్రి


స్కాన్ పరిశీలిస్తున్న టెక్నిషియన్లు

● సిటీ స్కాన్ లేనపుడు పేదలపై పెనుభారం

ప్రభుత్వాసుపత్రిలో అత్యంత ఖరీదైన వైద్య పరీక్షలు అందుబాటులోకి రాకముందు ప్రతిరోగీ రూ.2500 నుంచి 5000 వరకు కార్పొరేటు ఆసుపత్రిలో చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిలో సిటిస్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో ప్రతిరోగి ఖర్చులేకుండా ఈ సేవలను పొందుతున్నారు. సిటీ స్కాన్ ఆసుపత్రిలో ఉండటంతో వైద్యులకు కూడా తమ పని సులువైయింది.

తక్షణ వైద్యానికి ప్రయోజనం



డాక్టర్ రామకృష్ణ, ప్రభుత్వాసుపత్రి న్యూరోసర్జన్

సిటీ స్కాన్ ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేయడం అభినందనీయం. ఆసుపత్రికి వచ్చే రోగికి వేగంగా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.

ఆర్థిక స్థోమత లేని వారికి ప్రయోజనం



నాని, చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా

నా అన్న రవికుమార్ (28) నాలుగు నెలలుగా కిడ్నీ వ్యాధి, ఆయాసం, దగ్గు, తలనొప్పి వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. కూలి పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వైద్యం చేయించుకునే స్థోమతలేక మా ఊరులోనే ఆర్ఎంపి వైద్యునితో వైద్యం చేయించాం. వ్యాధులు తగ్గుముఖం పట్టలేదు. తప్పనిసరి స్థితిలో పెద్దాసుపత్రికి తీసుకువచ్చాం. వైద్య సహాయం బాగా ఉంది. ప్రస్తుతం నా అన్న కోలుకుంటున్నాడు.

నయా పైసా ఖర్చు కాకుండా వైద్యం



ఇస్మాయిల్, రెడ్డిగూడెం

మా అమ్మ కవళమ్మ (70)కు గుండె ఎక్కువ సార్లు కొట్టుకుంటోంది. గొంతు వద్ద గడ్డలు ఉన్నాయి. లివర్ సంబంధ సమస్య ఉంది. నూజివీడు ఆసుపత్రిలో వైద్యం చేయించాం. ఫలితం కనిపించలేదు. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చాం. నయాపైసా ఖర్చు లేకుండా వైద్యం జరుగుతోంది.


విజయ్ డిజిటల్
వినాయకచవితి స్పెషల్ ఆఫర్స్
32 HD LED ₹16,500/-*
40 HD LED ₹25,500/-*
40 4K LED ₹38,990/-*
55 4K LED ₹69,900/-*
65 4K LED ₹99,990/-*
6.0 Kg Front Load ₹21,000/-*
6.5 Kg Front Load ₹26,500/-*
7.0 Kg Front Load ₹32,500/-*
170 Lts Single Door ₹9,990/-*
190 Lts Single Door ₹11,600/-*
210 Lts Single Door ₹14,550/-*
240 Lts Single Door ₹16,500/-*
250Lts Frost Free ₹20,000/-*
1.0 Ton Split AC ₹22,990/-*
1.5 Ton Split AC ₹26,990/-*
1.5 Ton Inverter AC ₹35,990/-*
కేవలం రూ. 1/- చెల్లించి
మీకు నచ్చిన వస్తువు తీసుకెళ్ళండి
సెలెక్టెడ్ మోడల్స్ పై మాత్రమే
iPhone
Available in 32 / 128 / 256 GB
iPhone 7
EMI Per Month
₹5000/-*
Galaxy S8 | S8+
S8 EMI Per Month ₹4825/-*
S8+ EMI Per Month ₹5491/-*
SAMSUNG
Galaxy J7 Max
EMI Per Month ₹1790/-*
SAMSUNG
Galaxy J7 PRO
EMI Per Month ₹2090/-*
CAPITAL FIRST
HDB FINANCIAL SERVICES
From the trusted family of HDFC Bank
Paytm
BAJAJ FINSERV
0% Finance
ప్రతి కొనుగోలు పై ఒక ఆకర్షణీయమైన బహుమతి పొందండి
ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
వినాయకచవితి శుభాకాంక్షలు
LG SAMSUNG SONY Panasonic Haier Godrej GENERAL DAIKIN LLOYD IFB VIDEOCON BOSCH Butterfly ONIDA
Our Stores
VIJAYAWADA : Opp. Chennupati Petrol Bunk, Moghalrajpuram, ✆ 0866-2499008, 2499009
VIJAYAWADA : Bhavanipuram, Swathi Theatre Road, Sivalayam Center, ✆ 0866-2414193, 2414194
MANGALAGIRI : RR Towers, Near Old Bus Stand, ✆ 08645-233664
GUNTUR : Arundelpet, Main Road, ✆ 0863-2217717, 27
GUNTUR : Chandana Brothers Complex, Jinna Tower, ✆ 0863-2226464
GUNTUR : Haier Exclusive Showroom, Revenue Complex ✆ 0863-2345559
GUNTUR : Opp. L.V.R. Club, Kontepadu Main Road, ✆ 0863-2211559
GUNTUR : L.G. Best Shopee, ✆ 0863-2336464
GUNTUR : Mahatma Gandhi Inner Ring Road, ✆ 9246655559
TENALI : Gandhi Chowk, ✆ 08644-238827,47
NARASARAOPET : Bank Street, Arundelpet, ✆ 08647-222559, 229559
ONGOLE : Prasanna Nilayam, Kurnool Road, ✆ 08592-282620, 282621
CHILAKALURIPET : Sai Karthik Citi Centre, G.T. Road, ✆ 9640755559, 9640855559
KALYANI ADS

అభయాంజనేయస్వామి హుండీ ఆదాయం 18 వేలు

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో లక్ష్మీనృసింహ స్వామి గుట్టపై వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కించారు. ఆరు మాసాలుగా భక్తుల నుంచి రూ.18,465 కానుకగా వచ్చాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లంకోతు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మండాది కోటేశ్వరరావు, పంటాపంచల నరసింహారావు, సాదు వెంకటేశ్వర రెడ్డి, అంకెం మాధవరరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: జయ జానకీ నాయక
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

ముమ్మరంగా పారిశుధ్య పనులు


డ్రెయిన్లలో పూడిక మట్టిని తరలిస్తున్న సిబ్బంది

కట్టుబడిపాలెం(జి.కొండూరు): మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో నెల రోజులుగా పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధాన డ్రెయినేజీల్లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్నారు. దోమల, గడ్డి మందును పిచికారీ చేయించారు. ప్రధాన డ్రెయినేజీల్లో పూడిక తీయగా వచ్చిన మట్టిని ట్రాక్టర్లలో బయటకు తరలించారు. పనులను సర్పంచ్ దాసరి కమల, మాజీ సర్పంచ్ బసవబోయిన నాగేశ్వరరావు, దాసరి ఆదాం, కార్యదర్శి విజయ్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

రెడ్డిగూడెం: దివ్యాంగులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయడం వల్ల వారి వికలాంగతత్వం నుంచి కొంతమేర విముక్తి పొందుతారని ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో బుధవారం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్‌లో 15 మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు రవీంద్ర, ఉషారాణి పాల్గొన్నారు.

మైక్రో ఫాబ్రికేషన్ టెక్నిక్స్‌పై విద్యార్థులకు అవగాహన

మైలవరం: స్థానిక లకిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల్లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మైక్రో ఫాబ్రికేషన్(ఎంఈఎంఎస్) టెక్నిక్స్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఐఐటీ హైదరాబాద్ నుంచి విచ్చేసిన డా.వి. శివరామకృష్ణ మైక్రో ఫాబ్రికేషన్ ప్రొసెస్‌కు సంబంధించిన సబ్‌ట్రాక్ట్స్, డిపోసిషన్, పాటిరింగ్, ఎట్చింగ్, మైక్రోఫార్మింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు మైక్రో లెవెల్ సెన్సార్స్ అండ్ ఎక్యుటర్స్‌కి డిజైన్ చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ డా.బి.పూర్ణయ్య, విభాగాధిపతి ఆర్.ఆంజనేయులు, నాయక్, ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదలకు వరం

రెడ్డిగూడెం: చంద్రన్న బీమా నిరుపేదల పాలిట వరమని రంగాపురం సర్పంచ్ అద్దేపల్లి జమలమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని రంగాపురం శివారు బూరుగగూడెం గ్రామానికి చెందిన పిల్లి ధనమ్మ ఇటీవల మృతి చెందడంతో చంద్రన్న బీమా కింద మట్టిఖర్చుల నిమిత్తం వచ్చిన రూ.5 వేల నగదును సర్పంచ్ జమలమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. బీమా కింద రావాల్సిన మిగతా రూ.25 వేలను త్వరితగతిన అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిట్టల నాగేశ్వరరావు, ఉయ్యూరు కృష్ణారెడ్డి, బుక్ కీపర్ వెంకటేశ్వరమ్మ, బీమా మిత్ర మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలే జీవితం.. జీవనం దుర్భరం

- వినాయక విగ్రహాల తయారీలో గుజరాతీయులు
- అక్కడి నుంచే ముడి సరుకు
- ఏటేటా పెరిగిపోతున్న ఖర్చులు
- తగ్గుతున్న ఆదాయం


విగ్రహానికి రంగులు వేస్తున్న కళాకారుడు

గొల్లపూడి: తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు వేలాది వినాయక విగ్రహాలు అవసరం. రకరకాలు రూపాల్లో, అవతారాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించడం ఆనవాయితీ. ఉత్సవాలకు అవసరమయ్యే వేలది విగ్రహాలను గుజరాతీ కళాకారులు తమ కళను నైపుణ్యాన్ని జోడించి నెలల తరబడి శ్రమించి రూపొందిస్తున్నారు. విగ్రహాలను ఎంత అందంగా తీర్చిదిద్దితే అంత డిమాండ్ ఉంటుంది. వ్యయప్రయాసల కోర్చి విగ్రహాలను తయారు చేస్తున్న వారికి మాత్రం ఆశించినంత ప్రతిఫలం దొరకడం లేదు. గుజరాత్ రాష్ట్రం నుంచి కుటుంబాలతో వలసలు వచ్చి ప్రధానరోడ్ల వెంబడి ఖాళీస్థలాల్లో జీవనం సాగిస్తూ విగ్రహాలను ముస్తాబు చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం దేశంలో మహా నగరాల్లో మాత్రమే వినాయక విగ్రహాలు తయారు చేస్తుండేవారు. అది రానురాను అన్ని ప్రధాన నగరాలు, పల్లెటూళ్లకు సైతం విస్తరించింది. వినాయక బొమ్మల అచ్చులు అక్కడ నుంచి తీసుకువచ్చి ఇక్కడ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారు చేయడం మొదలుపెట్టారు. గొల్లపూడి ఆంధ్రా హాస్పటల్ పక్కన కొన్నేళ్లుగా ఏర్పాటు చేస్తున్న స్థావరంలో 200 వరకు విగ్రహాలు తయారు చేస్తున్నారు. చవితి తర్వాత వచ్చే దేవి నవ రాత్రుల కోసం కనకదుర్గ విగ్రహాలను కూడా తయారు చేసి విక్రయిస్తున్నారు. సరిగ్గా విక్రయాలు జరగపోవడంతో జీవతం దుర్భరంగా మారుతోందని తయారీదారులు వాపోతున్నారు.

రూ.10 లక్షలు పెట్టుబడి పెట్టాం



ఎప్పటి నుంచో గొల్లపూడిలో విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తున్నాం. కళాకారులను గుజరాత్ రాష్ట్రం నుంచి తీసుకువచ్చాం. ఏడాది అంతా తయారు చేస్తున్నాం. కానీ అన్ని విగ్రహాలు అమ్ముడు పోవడం లేదు. విగ్రహాల ముడి సరుకుల ధర పెరుగుతుంది కానీ విగ్రహాల ధర మాత్రం పెరగడం లేదు. రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెట్టి విగ్రహాలు తయారుచేశాం.

- నాతాభ, విగ్రహాల తయారీ మేస్త్రీ

గుజరాత్ నుంచే ముడి పదార్థాలు

బొమ్మల తయారీకి అవసరమైన అచ్చులు, కొబ్బరి పీచు, ఇతరత్రా సామాగ్రిని గుజరాత్ నుంచే కార్మికులు తెచ్చుకుంటారు. అక్కడ తక్కువ ధరకు లభిస్తుండటంతో ట్రాన్స్‌పోర్టు ద్వారా ఇక్కడకు తెస్తారు. గొల్లపూడితో పాటు బైపాస్ రోడ్డులోని సితార సెంటర్ తదితర ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

దమ్ములో నత్రజని ఎరువులు వాడాలి

- మండల వ్యవసాయ అధికారి శైలజ

ఇబ్రహీంపట్నం: వరినాట్లకు ముందు చేసే దమ్ములో నత్రజని శాతం ఎక్కువగా ఉన్న ఎరువులు వాడితే అధిగ దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి డి.శైలజ పేర్కొన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో వేస్తున్న వరినాట్లను ఆమె పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందించారు. వరి నాట్లు వేసేటప్పుడు సిఫార్సు కంటే నత్రజని ఎరువులు 25 శాతం పెంచి వేయాలన్నారు. మూడు దఫాలుగా అంటే 70 శాతం దమ్ములో, మిగతా 30 శాతం అంకురం దశలో ఉన్నప్పుడు వేయాలన్నారు. అధిక వర్షాల కారణంగా పత్తిపంట పసుపు రంగులో వస్తున్నందున లీటరు నీటికి రెండు గ్రాముల టార్ప్, పది గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, పది గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచకారి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.విజయ్‌కుమార్, ఎం.చంద్రశేఖర్, ఎం.కల్యాణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో 59 అర్జీలు స్వీకరణ


రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

జి.కొండూరు: మండలంలోని కోడూరు గ్రామంలో బుధవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభలో 59 మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. గ్రామ సభల ద్వారా అధికారుల్ని రైతుల వద్దకే రప్పించి వారి భూమి సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ధనేకుల సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యుడు మన్నె కోటిబాబు, సర్పంచ్ గుడిపూడి సాంబశివరావు, తహసీల్దార్ కె.సుధారాణి, ఆర్ఐ షీమా, వీఆర్వో విజయుడు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

మైలవరం: రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన ఉత్తర్వులను నిరసిస్తూ జిల్లా న్యాయవాదుల సంఘం పిలుపు మేరకు మైలవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎంబీఏ అధ్యక్షుడు బుద్దారపు వెంకట్రావు మాట్లాడుతూ 2012కు ముందున్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, ఆలస్యం చేయకుండా వచ్చే మార్చి నాటికి కేసుల్ని పరిష్కరించాలంటూ దిగువ కోర్టుల్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల వల్ల న్యాయమూర్తుల, న్యాయవాదుల ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఉత్తర్వులను హైకోర్టు తక్షణం రద్దు చేసుకోవాలని కోరారు. న్యాయవాద వృత్తికి వన్నె తెచ్చిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బార్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

టంగుటూరికి ఘన నివాళి

మైలవరం టౌన్: టంగుటూరి ప్రకాశం జయంతిని స్థానిక గ్రంథాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారిణి బి.రమణి మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రకాశం పంతులన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లింగాల రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాక్సీ స్టాండ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం


కమిటీని అభినందిస్తున్న మంత్రి ఉమా

మైలవరం: జై దుర్గాభవానీ ట్యాక్సీ స్టాండ్ డ్రైవర్, ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చనమోలు ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గాల్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా తమ్మిశెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా ప్రత్తిపాటి శ్రీధర్, మల్లవరపు గోపి, సభ్యులుగా ఖాసిమ్, పాండు రంగారావులు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారుగా గొల్లపూడి వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు టీడీపీ కార్యాలయంలో మంత్రి ఉమాను కలవగా, ఆయన అభినందనలు తెలిపారు.

అండర్ గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు

మైలవరం: పట్టణ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు సర్పంచ్ నందేటి కృష్ణవేణి తెలిపారు. ఈ నిధుల్లో రూ.2.80 కోట్లు మహాత్మాగాంధీ ఉపాధి హామీ నిధులు, రూ.40 లక్షలు 14వ ఆర్థికసంఘం నిధులు, మిగతా రూ.80 లక్షలు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో పట్టణ పరిధిలో సుమారు 15 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రెయినేజీల నిర్మాణం చేపడతామన్నారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి దేవినేని ఉమాకు కృతజ్ఞతలు తెలిపారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ చీదిరాల ప్రసూన
- ఇబ్రహీంపట్నంలో ఇంటర్వ్యూలకు 862 మంది హాజరు
- జి.కొండూరులో 488 మంది హాజరు

ఇబ్రహీంపట్నం: పేదలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చీదిరాల ప్రసూన పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కాపు, బీసీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలకు బ్యాంకర్లు, మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు 227 మంది, కాపు కార్పొరేషన్‌కు 341 మంది, ఎస్సీ కార్పొరేషన్‌కు 86 మంది, క్రిస్టియన్ కార్పొరేషన్‌కు ఆరుగురు, వడ్డెర కార్పొరేషన్‌కు 202 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం పలు దఫాలుగా సబ్సిడీ రుణాలు అందించి ప్రోత్సహించిందన్నారు. కొత్తగా నమోదైన వారిలో అర్హులైన వారికి బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేస్తారన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ మాట్లాడుతూ అన్ని కులాల వారు ఆర్థిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జి.కొండూరులో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. బీసీ రుణాలకు 241 మంది, కాపు రుణాలకు 211 మంది, మైనార్టీ రుణాలకు ఆరుగురు, కుమ్మరి-శాలివాహన రుణాలకు 28 మంది, కల్లుగీత కార్మికుల రుణాల కోసం ఇద్దరు హాజరయ్యారు. ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, సామాజిక కార్యకర్తలు చల్లా ప్రభాకరరావు, మంగలంపాటి వెంకటేశ్వరరావు, పలు బ్యాంకుల ప్రతినిధులు అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు.



రుణమేళాలో పాల్గొన్న ఎంపీపీ ప్రసూన, జడ్పీటీసీ సభ్యురాలు రాధ



జి.కొండూరులో ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న అధికారులు, సామాజిక కార్యకర్తలు

ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు కేటాయిస్తాం



సమావేశంలో పాల్గొన్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు

గొల్లపూడి: పంచాయతీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం వచ్చిన అర్జీలను పరిశీలించి వాటికి స్థలం కేటాయించడానికి పాలకవర్గం తీర్మానం చేసింది. గొల్లపూడి పంచాయతీ పాలకవర్గం సాధారణ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ పాలకవర్గం ఏసీసీ రాష్ట్ర కార్యాలయం నిర్మాణంకు వచ్చిన వినతిని పరిశీలించి, పంచాయతీ కామన్ సైట్ నుంచి 1600 గజాల స్థలాన్ని ఇవ్వనున్నామన్నారు. ముందుగా పది అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించేందుకు ఒకొక్క దానికి 5 సెంట్ల చొప్పున ఇవ్వడానికి తీర్మానించారు. పంచాయితీరాజ్ కార్యాలయం, బీసీ కల్యాణ మండపం నిర్మాణాలకు స్థలాలను కేటాయించేందుకు పాలకవర్గం తీర్మానించింది. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లమూడి జగన్మోహన్‌రావు, ఉపసర్పంచ్ చిగురుపాటి నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు బొర్రా తిరపతిరావు, వార్డు సభ్యులు నూతులపాటి జగన్‌మోహన్‌రావు, తూమలపాటి వెంకటేశ్వరరావు, కోగంటి సూరిబాబు, ముమ్మనేని వెంకటేశ్వరరావు, ధనేకుల లక్ష్మయ్య, వేమూరి సుధీర్, షేక్ ఖరిముల్లా, ఎం.వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త సిటి-100 బజాజ్ బైక్ ఆవిష్కరణ

మైలవరం: స్థానిక బజాజ్ షోరూమ్‌లో ఎలక్ట్రిక్ స్టార్ట్ కలిగిన సరికొత్త సిటీ-100 మోటారు సైకిల్‌ను ఎస్సై జి. రామకృష్ణ బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బజాజ్ కంపెనీ ఈడీ సత్యనారాయణ మాట్లాడుతూ సిటీ 100 బజాజ్ అత్యంత ప్రజాదరణ పొందిన నమ్మకమైన బైక్‌గా పేర్కొన్నారు. బ్రాంచ్ మేనేజర్ వి.రమణారావు మాట్లాడుతూ అధిక ఇంధన సామర్థ్యం కలిగిన బైక్‌గా వినియోగదార్లకు వివరించారు. కార్యక్రమానికి స్థానికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బాణోతు లక్ష్మి

మైలవరం టౌన్: గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వై.హరిహరనాథ్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సాధారణ వ్యాధులు ప్రబలుతున్నందున గ్రామాల్లోని డ్రెయినేజీల్లో నీరు నిల్వ ఉండకుండా పనులు నిర్వహించాలన్నారు. దోమల ఉధృతిని నివారించేందుకు పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించాలన్నారు. వైద్యసిబ్బంది జ్వరాలపై గ్రామాల్లో విస్తృతంగా సర్వే నిర్వహించి అవసరమైన గ్రామాల్లో మెడికల్ క్యాంప్‌లు నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఎంపీపీ బాణోతు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వాధికారులు, నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పథకాల పనితీరును వివరించారు. సమావేశంలో తహసీల్దార్ శివయ్య, జడ్పీటీసీ సభ్యుడు రాము, వైస్ ఎంపీపీ శోభన్‌బాబు, ఎంఈవో రత్నశ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

108 మందికి వైద్య పరీక్షలు

రెడ్డిగూడెం: మండలంలోని మద్దులపర్వ గ్రామంలో బుధవారం పాలంకి పుల్లారెడ్డి, జానకమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడి ఆర్థిక సాయంతో అభ్యుదయ యువశక్తి సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 30 మందికి మెరుగైన వైద్య చికిత్స కోసం నూజివీడు అమెరికన్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి, యువశక్తి సంఘం అధ్యక్షుడే సీహెచ్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ కోమటి కృష్ణ, డాక్టర్ ఎండీ ఆసియా, ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, చాట్ల రాబర్టు, తదితరులు పాల్గొన్నారు.



మద్దులపర్వ గ్రామంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ కెవీ శివయ్య బుధవారం ఆవిష్కరించారు. ఏపీసీపీఎస్ సభ్యులు దేవప్రియుడు, పి.నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, నరేంద్ర, లక్ష్మణరావు పాల్గొన్నారు. - మైలవరం

ఎట్టకేలకు ఆత్కూరు రోడ్డుకు మరమ్మతులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరు నుంచి ఆత్కూరు రోడ్డులోకి ప్రవేశించే చోట రోడ్డుపై సుమారు 30 మీటర్ల మేరా పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. దీంతో వాహనచోదకులు, ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతిలో పలు మార్లు ప్రచురించడంతో ఎట్టకేలకు అధికారులు మొద్దు నిద్ర వీడారు. బుధవారం రోడ్డుకు మరమ్మతులు నిర్వహించారు. దీంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేశారు.



ఆత్కూరు రోడ్డుకు తారు వేయిస్తున్న అధికారులు

పేజీల కొద్దీ.. అవసరమా?



- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ విధానానికి చెల్లు పలుకుదామని ఆ శాఖ సమాలోచన
- సింగిల్ సర్టిఫికెట్ ఇవ్వాలన్న భావన
- జిల్లా, రాష్ట్ర అధికారుల అభిప్రాయమూ అదే!
- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటంలో మీమాంస

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): పేజీల కొద్దీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అవసరమా? చట్టాల ఉపోద్ఘాతాలను ఉదహరిస్తూ పుంఖాను పుంఖాలుగా పేజీలతో కూడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌కు చెక్ పెడదామన్న ఆలోచనను రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ల నుంచి జిల్లా రిజిస్ట్రార్ల వరకు ఇదే ఆలోచనలో ఉన్నారు. విజయవాడలోని రాష్ట్రస్థాయి అధికారుల ఆలోచన కూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సింగిల్ పేజీలో ఓ ధ్రువపత్రం మాదిరిగా సరళీకృతం చేసి ఇవ్వటం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భావిస్తున్నారు. తమ ఆలోచనలను మాత్రం గడప దాటనీయటం లేదు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే సాహసం చేయలేకపోతున్నారు. దస్తావేజులు అంటే స్టాంపు పేపర్లతో కూడుకుని ఒక సెట్ మాదిరిగా ఉంటేనే ప్రజలు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారని, వీటిని కాదని సింగిల్ పేజీ సర్టిఫికెట్ ఇవ్వాలన్న ప్రతిపాదనకు ప్రజల నుంచి ఎలాంటి వ్యతిరేకత వస్తుందో అన్న భావనలో ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తమ ఆలోచనను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే సాహసం చేయలేకపోతున్నారు. గత ఆరు నెలలుగా రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల సమావేశాల్లో ఈ అంశం దాదాపుగా ఉన్నతాధికారులు, అధికారుల మధ్య ప్రస్తావనకు వస్తూనే ఉంది. ఆచరణలోకి తీసుకు రావడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల ఆలోచన చూస్తే ఒకరకంగా ప్రయోజనకరంగానే కనిపిస్తోంది. స్టాంపుపేపర్లతో కూడిన డాక్యుమెంట్లను సింగిల్ సర్టిఫికెట్‌గా మార్చటానికి చట్టబద్ధంగా అవకాశాలు ఎలా ఉంటాయన్నదే ప్రశ్నగా ఉంది. రిజిస్ట్రేషన్ అధికారులు మాత్రం ఇదేమంత పెద్ద సమస్యేమీ కాదని చట్టబద్ధంగానే చేయవచ్చని చెబుతున్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా సింహభాగం ఆస్తుల క్రయవిక్రయాల(సేల్‌డీడ్ల)కు సంబంధించి ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ప్రతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను చూసినా కనీసం డజనుకు పైగా... పాతిక పేపర్ల వరకూ ఉంటుంది. ఆస్తుల విక్రయదారుల అనువంశికతమూలాలను బట్టి పేజీల సంఖ్య పెరుగుతూ, తగ్గుతూ వస్తుంటుంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను ఎవరైనా చేసుకోవచ్చు. కానీ, వీటిని ఏవిధంగా రాయాలో తెలియక దస్తావేజు లేఖరుల మీదనే ప్రజలు ఆధారపడుతున్నారు. దస్తావేజు లేఖరులు డబ్బులు ఎక్కువగా సంపాదించటానికి అవసరం ఉన్నా లేకపోయినా.. పుంఖాల కొద్దీ డాక్యుమెంట్లను ఉపయోగిస్తారు. వీటిని తీసుకువెళ్ళి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవటం వల్ల యథాతథంగా డాక్యుమెంట్లను తయారు చేయాల్సివస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖలో అన్ని పేజీలను కంప్యూటర్‌లోకి అప్‌లోడ్ చేయటం కష్టంగా ఉంటోంది. సర్వర్‌పై మోయలేని భారం పడుతోంది. ఇటీవల కాలంలో తరచూ సర్వర్‌లు మొరాయించటం వల్ల రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు కూడా ఇబ్బందిగా ఉంటోంది. పైగా ఇవే డాక్యుమెంట్లను ప్రింట్‌చేసి ఇవ్వటం కూడా రిజిస్ట్రేషన్ శాఖకు పనిభారంగా మారుతోంది. ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఎవరి డాక్యుమెంట్‌ను వారే చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇది చాలా తేలిగ్గా ఉంటుంది. ఎవరైనా దీనిని తేలిగ్గా చేసుకునే అవకాశం ఉంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌కు లాగిన్ అయితే 'ప్రిపేర్ యువర్ ఓన్ డాక్యుమెంట్' అన్న ఆప్షన్ ఉంది. దీనిని క్లిక్‌చేసి మీ ఆధార్ నెంబర్‌ను ఎంటర్‌చేసి, అందులో ఉన్న ఆప్షన్స్‌ను పూర్తిచేస్తే డాక్యుమెంట్ రెడీ అవుతుంది. అమ్మేవారు, కొనేవారు ఇదే పద్ధతిని అవలంబిస్తే పట్టుమని పది నిమిషాల్లో డాక్యుమెంట్ పూర్తిచేయవచ్చు. దీనికి రాసేదేమీ ఉండదు. కంప్యూటర్‌లో ఏమి వివరాలు అడిగితే వాటిని ఎంటర్ చేస్తే సరిపోతుంది. ఈ విధానాన్ని ఇప్పటి వరకు ఎవరూ పెద్దగా ఉపయోగించుకున్నది లేదు. ఇప్పటికీ డాక్యుమెంట్ రైటర్లే కీలకపాత్ర పోషిస్తున్నారు.

సేల్ డీడ్ల తర్వాత గిఫ్ట్‌డీడ్స్, పార్టిషన్ డీడ్స్, అగ్రిమెంట్- లీజ్ డీడ్స్ వంటివి జరుగుతుంటాయి. వీటి విషయంలో మరీ ఎక్కువగా దస్తావేజులు ఉంటున్నాయి. ఉదాహరణకు 'అగ్రిమెంట్ - లీజ్ డీడ్స్' విషయానికి వద్దాం. ఒక కంపెనీ లీజుకు ఇవ్వటం, అద్దెకు ఇవ్వటానికి సంబంధించి 50 పేజీలకు పైగా దస్తావేజులు తయారుచేయిస్తున్నారు. కంపెనీ చట్టాలు, లీజు చట్టాలు వగైరావన్నీ ఉపోద్ఘాతాలతో సహా వివరిస్తూ ... పేజీల కొద్దీ డాక్యుమెంట్లను తయారుచేయిస్తున్నారు. అగ్రిమెంట్ పటిష్టంగా ఉండాలంటే చట్టాల ఉదాహరణలతో కూడిన పేజీలు ఎక్కువగా ఉండాలన్నది డీడ్స్ చేయించుకునే వారి ఆలోచనగా ఉంటుంది. వాస్తవానికి ఇలాంటి డీడ్లకు ఫలానా చట్టానికి సంబంధించిన నిబంధనల ప్రకారం అంటే సరిపోతుంది. ఆ ఉపోద్ఘాతాన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో పొందుపరచటం వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండదు.



సన్మాన కార్యక్రమ సమన్వయకర్తగా ఆనందబాబు

- మంత్రి కామినేనితో కలిసి ఏర్పాట్లు పరిశీలన

తుళ్లూరు: ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుని రాష్ట్రప్రభుత్వం వెలగపూడి సచివాలయం వద్ద ఈ నెల 26 సన్మానించనున్న విషయం విదితమే. కార్యక్రమ సమన్వయకర్తగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబును ప్రభుత్వం నియమించింది. ఆ రోజు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సన్మాన కార్యక్రమానికి ఐదు వేల మంది ప్రజలు హాజరవుతారని ఏర్పాట్లు చేస్తున్నారు. సన్మానం అనంతరం ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. బుధవారం మంత్రులు నక్కా ఆనందబాబు, కామినేని శ్రీనివాస్, గుంటూరు జిల్లా కలెక్టర్ శశిధర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హెలీప్యాడ్ ప్రాంతంలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

తెనాలి రూరల్: ఎం.వెంకయ్యనాయుడు తెనాలి రానున్న సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డులో హెలీప్యాడ్ ఏర్పాటుచేస్తున్న ప్రాంతంలో బుధవారం బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు. మార్కెట్ యార్డులో పనులను తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల, ఎంహెచ్‌వో డాక్టర్ రమణ, పలువురు అధికారులు పరిశీలించారు.

విజయవాడలో కృష్ణా కలెక్టర్ సమీక్ష

విజయవాడ: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పర్యటన ఏర్పాట్లపై విజయవాడ క్యాంపు కార్యాలయంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం బుధవారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్యనాయుడు ఈ నెల 26వ తేది ఉదయం ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనను ఘనంగా స్వాగతించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా చేయాలన్నారు. విమానశ్రయం నుంచి బ్యారేజీ వరకు స్వాగత కార్యక్రమానికి ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీసీపీ కాంతిరాణా, జేసీ గంధం చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.


తెనాలిలో హెలిప్యాడ్ ఏర్పాటుచేసే ప్రాంతాన్ని తనిఖీచేస్తున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది

డీఎంఆర్‌సీతో తెగతెంపులు!

లైట్ రైల్.. సెట్ !!



- డీపీఆర్ రూపకల్పనకు నూతన సంస్థ కోసం టెండర్లు
- నాలుగు నెలలే గడువు
- ప్రస్తుత కారిడార్లతోపాటు పొడిగింపునకు నిర్దేశం
- ఎయిర్ పోర్టు, జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు..
- ఇండియా, జర్మనీలలో పేపర్ నోటిఫికేషన్
- జర్మనీ ఆర్థిక సంస్థ సహకారంతో ముందుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో మీడియం మెట్రో ప్రాజెక్టు స్థానంలో లైట్ మెట్రో రైల్‌ప్రాజెక్టు వైపు ప్రభుత్వం ఆసక్తి చూపిస్తుండటంతో ఇప్పటివరకు మెట్రో ప్రాజెక్టుకు సలహాదారుగా ఉన్న డిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ)తో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) తెగతెంపులు చేసుకుంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఇతర కన్సల్‌టెంట్‌ను నియమించుకోవటానికి బుధవారం టెండర్లను పిలిచింది. లైట్ రైల్ ప్రాజెక్టును చేపట్టడానికి తక్షణం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉండటంతో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) రంగంలోకి దిగింది. లైట్‌రైల్ ప్రాజెక్టుకు డీపీఆర్ రూపకల్పన చేయటానికి కన్సల్టెన్సీ సంస్థను ఎంపికచేసేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. టెండర్ నోటిఫికేషన్‌ను ఏఎంఆర్‌సీ వెబ్‌పోర్టల్‌లో పొందుపరిచారు. నాలుగురోజుల్లో అధికారికంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. విజయవాడ నగరానికి లైట్ రైల్ ప్రాజెక్టును ఎంపిక చేయటంతో మీడియం మెట్రో బాధ్యతల నుంచి వైదొలగటం జరిగింది. మీడియం మెట్రోకు డీపీఆర్‌ను డిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్(డీఎంఆర్‌సీ)రూపొందించింది. లైట్ రైల్‌కు డీపీఆర్‌ను డీఎంఆర్‌సీ కాకుండా మరో సంస్థతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించటంతోనే మళ్లీ కొత్తగా టెండర్లు పిలవాల్సి వచ్చింది.

లైట్ రైల్ ప్రాజెక్టు డీపీఆర్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న కన్సల్‌టెంట్లతో పాటు జర్మనీ దేశంలో కూడా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. లైట్ రైల్ ప్రాజెక్టును జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ సహకారంతో చేపడుతున్న నేపథ్యంలో, ఆ సంస్థ సూచించిన మార్గదర్శకాల ప్రకారమే టెండర్ల ప్రక్రియను రూపొందించింది. ఒకరకంగా ఏఎంఆర్‌సీ గ్లోబల్ టెండర్లను పిలిచింది. ఇంతకుముందు మీడియం మెట్రో ప్రాజెక్టు బందరు, ఏలూరు రోడ్లలో 27 కిలోమీటర్ల పరిధిలో పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు సెంటర్, రైల్వే స్టేషన్ నుంచి నిడమానూరు సెంటర్ వరకు నిర్దేశించిన సంగతి తెలిసిందే. తాజాగా లైట్ రైల్ కారిడార్‌లో ఈ కారిడార్ నిడివి మరింత పెరగబోతోంది. ప్రస్తుత కారిడార్లతోపాటు అంతర్గతంగా ఫీజుబిలిటీ ఉన్న రూట్లకు సంబంధించి కూడా ఏఎంఆర్‌సీ నివేదిక కోరింది. లైట్ రైల్ ప్రాజెక్టును విజయవాడ నుంచి ఎయిర్‌పోర్టు వరకు, అలాగే జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు లైట్ రైల్ కారిడార్లకు అవకాశం ఉన్న మార్గాలను అధ్యయనంచేసి నివేదిక ఇవ్వాల్సిందిగా కోరింది. మీడియం మెట్రో ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా చేపడుతున్న లైట్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత 27 కిలోమీటర్లే కాకుండా వీటికి క్రాస్ అయ్యేలా కూడా ఫీజిబిలిటీ ఉంటే తగిన ప్రతిపాదనలను అందించాల్సిందిగా సూచించింది. ఎయిర్‌పోర్టు వరకు పొడిగిస్తూ డీపీఆర్ కోరటంతో నిడమానూరు రైతులకు పెద్ద ఊరట లభించినట్టు అవుతుంది. నగర వాయువ్య దిశన ఉన్న జక్కంపూడికి కూడా లైట్‌రైల్ ప్రాజెక్టు కారిడార్‌ను ప్రతిపాదించటంతో ర్యాపిడ్ గ్రోత్ ప్రాంతానికి కనెక్టివిటీ ఇస్తున్నట్టుగా భావించాల్సివస్తోంది. జక్కంపూడిని ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాంతానికి మార్గం కల్పించటం విశేషం! తాడేపల్లి సమీపంలోని కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు కారిడార్‌ను పొడిగిస్తూ నివేదిక కోరటం వెనుక చూస్తే.. రానున్న రోజుల్లో అమరావతి రాజధానికి కూడా అనుసంధానం చేసేలా ముందుగానే డీపీఆర్ కోరటం జరిగింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికలో భాగంగా ఫీజుబిలిటీ ఉన్న రోడ్లు, రూట్ అలైన్‌మెంట్స్ , భూ ప్రతిపాదనలు, లైట్ రైల్ స్టేషన్స్, ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్స్, మెయింటినెన్స్ డిపోలు, ప్రభుత్వం ద్వారా సేకరించాల్సిన భూములు, రోలింగ్ స్టాక్‌కు అంచనాలు రూపొందించడం, పర్యావరణ అనుమతులు, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్, ఫైనాన్షియల్ ఎకనమిక్ వయబిలిటీ (ఎఫ్ఐఆర్ఆర్, ఈఐఆర్ఆర్) వంటివన్నీ కన్సల్‌టెంట్ సంస్థ రూపొందించి అందచేయాల్సి ఉంటుంది.

నాలుగు నెలలే గడువు

డీ పీఆర్ రూపకల్పనకు కన్సల్‌టెంట్ సంస్థకు నాలుగు నెలల స్వల్ప గడువును మాత్రమే ఏఎంఆర్‌సీ నిర్దేశించింది. ఇంకా ఎక్కువ కాలం నిర్దేశిస్తే కాలహరణం జరుగుతుందన్న ఉద్దేశంతో డీ పీఆర్‌కు తక్కువ సమయాన్ని నిర్దేశించింది. డీపీఆర్ చేతికి అందగానే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి .. దానికి ఆమోదముద్ర వేసి వెంటనే ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో టెండర్లను పిలవనుంది.

ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్వహణ

ఇటీవల కేంద్రప్రభుత్వం నూతన మెట్రోపాలసీని రూపొందించింది. ఈ పాలసీలో భాగంగా విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టును కచ్చితంగా పీపీపీ విధానంలో చేపట్టాల్సివుంటుంది. మెట్రో స్థానంలో లైట్‌రైల్ ప్రాజెక్టు వైపు ప్రభుత్వం దృష్టిసారించిన నేపథ్యంలో, ఇది కూడా తక్షణం లాభదాయకత ప్రాజెక్టు కాదు కాబట్టి పీపీపీ విధానంలో ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి ఉండదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇన్నోవేటివ్ పీపీపీకి పచ్చజెండా ఊపింది. ఈ విధానంలో సివిల్ నిర్మాణాలను రాష్ట్రప్రభుత్వం చేపట్టి... ఆపరేషన్స్ నిర్వహణను మాత్రం ప్రైవేటు సంస్థలు చేపట్టే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.



కల్తీ నెయ్యి నిర్వాహకుల అరెస్టు

అజిత్‌సింగ్‌నగర్: స్వచ్ఛమైన నెయ్యిలో పామోలిన్ కలిపి కల్తీ నెయ్యి తయారు చేసి విక్రయిస్తున్న ఇద్దరు నిర్వాహకులను అజిత్ సింగ్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్టు చేశా రు. వారి నుంచి 200 లీటర్ల కల్తీ నెయ్యితో పాటు నెయ్యి తయారు చేస్తున్న యంత్రాలు, ప్యాకింగ్ బండిల్స్‌ను సీజ్ చేసినట్లు నార్త్ ఇన్‌చార్జి ఏసీపీ వి.వి.నాయుడు తెలిపారు. అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఏసీపీ వెల్లడించారు. న్యూ రాజరాజేశ్వరిపేటలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసినట్లు తెలిపారు. నిర్వాహకులు గొరిపర్తి శ్రీనివాస్, కొలుసు సుబ్రమణ్యంలను అదు పులోకి తీసుకుని, 200 లీటర్ల కల్తీ నెయ్యితో పాటు ప్యాకింగ్ మిషన్, కవర్లను సీజ్ చేసి నట్లు చెప్పారు. అజిత్ సింగ్‌నగర్ ఎస్సై నరేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



కేసు వివరాలు తెలుపుతున్న ఇన్‌చార్జి ఏసీపీ వి.వి.నాయుడు

పోలీసుల అదుపులో ఏటీఎం దొంగలు?

విద్యాధరపురం: భవానీపురం కాంబ్వే రోడ్డులోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో దొంగతనానికి పాల్పడిన ముఠాను భవానీపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. జూలై 13వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంలోకి ప్రవేశించి, మెషిన్ సైడ్ డోరు తెరచి ఏటీఎం కార్డు ద్వారా రూ.72 వేలు డ్రా చేసుకుని పరారయ్యారు. విషయం తెలుసుకున్న బ్యాంకు ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఏటీఎం లోపల సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా ఐదుగురు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. కాగా దొంగలు విశాఖపట్నంలో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసు అధికారులు అక్కడకు వెళ్లి నలుగురిని అదుపులోకి తీసుకోగా, మరో నేరస్థుడు పరారైనట్లు తెలిసింది. నిందితులను నగరానికి తీసుకుని వచ్చి విచారిస్తున్నట్లు సమాచారం.

దొంగతనానికి పాల్పడిన ముఠా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వారని తెలిసింది. నిందితులను గురువారం మీడియా ఎదుట హాజరు పరిచే అవకాశం ఉంది.

పోలీసుల అదుపులో 11 మంది దోపిడీ ముఠా సభ్యులు

లారీ డ్రైవర్లపై దాడి కేసుల్లో..

విద్యాధరపురం: లారీ డ్రైవర్లపై దాడికి పాల్పడి నగదు, ఏటీఎం, పాన్ కార్డులతో పాటు లైసెన్సులు లాక్కొని పరారైన దోపిడీ ముఠా సభ్యులను భవానీపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ ముఠా సభ్యులందరూ భవానీపురం, విద్యాధరపురం, చిట్టినగర్, జక్కంపూడి కాలనీకి చెందిన వారని సమాచారం. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా అరవపల్లి మండలం రామన్నగూడేనికి చెందిన లారీ డ్రైవర్ బాణోత్ అనిల్ (29) ఈ నెల 20వ తేదీన కోదాడ నుంచి సిమెంట్ బస్తాల లోడుతో ఏలూరు బయలుదేరాడు. అదే రోజు రాత్రి 12 గంటలకు భవానీపురం బైపాస్ రోడ్డు పక్కన లారీ ఆపి నిద్రపోయాడు. గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిళ్లపై వెళ్లి, అనిల్‌పై దాడి చేసి చాకుతో పొడిచి, అతని వద్ద రూ.10 వేలు, ఏటీఎం, పాన్‌కార్డులు, లైసెన్లు లాక్కొని పరారయ్యారు. అదేరోజు లింగాల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పిల్లలమర్రి శంకరరావు (29) జగ్గయ్యపేట నుంచి సిమెంట్ బస్తాల లోడుతో భీమవరానికి బయలుదేరాడు. రాత్రి 11.30 గంటలకు భవానీపురం బైపాస్ రోడ్డు పక్కన లారీ ఆపి నిద్రపోయాడు. ముగ్గురు వ్యక్తులు రెండు మోటర్ సైకిళ్లపై వెళ్లి శంకరరావును కత్తులతో బెదిరించి, అతని వద్ద రూ.4,500లను లాక్కొని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల్లో భవానీపురం, చిట్టినగర్, విద్యాధరపురం, జక్కంపూడి కాలనీలకు చెందిన 11 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. 11 మందితో పాటు మరికొందరు ముఠాలు ఏర్పడి దారి దోపిడీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు విచారణలో బయట పడినట్లు తెలిసింది. వీరు ఏయే ప్రాంతాల్లో దోపిడీలకు పాల్పడ్డారో, ఇంకా ఎంతమంది సభ్యులు ఉన్నారో అని పూర్తి వివరాలను పోలీసులు తెలుసుకుంటున్నట్లు సమాచారం.



బహిరంగ రహితంగా...

- జిల్లాలో 789 గ్రామాల్లో సంపూర్ణ మరుగుదొడ్లు
- 181లో ముమ్మరంగా నిర్మాణం
- 15 మండలాల్లో 254 గ్రామాల్లో 80 నుంచి 90 శాతం
- బ్యాలెన్స్‌కు నిధులు శాంక్షన్‌తో పరుగులు



ఆంధ్రజ్యోతి, విజయవాడ

చైతన్యానికి జిల్లా మారుపేరుగా నిలుస్తోంది. అతి సామాన్యంగా చూసే మరుగుదొడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటా ఉండాలనే కల సాకారం కాబోతోంది. ఇన్నాళ్లూ బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం ఉండేది. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే స్థోమత లేకో, ఆరోగ్యం పట్ల, మరుగుదొడ్డి పట్ల అవగాహన లేకో ప్రజలు కాలకృత్యాల (బహిర్భూమి)ను బహిరంగ ప్రదేశాల్లో తీర్చుకునే వారు. పట్టణాల కంటే గ్రామాల్లో సామాజిక చైతన్యం తక్కువగా ఉండడం వల్ల ఆ ప్రాంతాల్లో లక్షల సంఖ్యలో బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన జరుపుతున్నారు. వ్యక్తిగత శుభ్రత లేకపోవడం వల్ల సంభవించే వ్యాధులకు వేల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయడం జిల్లా ప్రజల ప్రగతికి అడ్డుగోడలుగా మారాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్'కు శ్రీకారం చుట్టింది. తర్వాత క్రమంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలన్న ఉద్దేశంతో వ్యక్తిగత మరుగుదొడ్ల పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో 970 పంచాయతీలుండగా, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి కల్పించాలన్న లక్ష్యంతో జిల్లా యంత్రాంగం అడుగులు వేసింది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 789 పంచాయతీల్లో యుద్ధ ప్రాతిపదికన ప్రతి ఇంటికీ మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. మిగిలిన 181 పంచాయతీలకు కలెక్టర్ లక్ష్మీకాంతం శాంక్షన్ ఆర్డర్ ఇచ్చారు. వాటి పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. జిల్లాను అక్టోబరు రెండో తేదీ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించాల్సి ఉండగా, సెప్టెంబరులోనే ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సకాలంలో నిధులు సమకూర్చడమే మలుపు

వ్యక్తిగత మరుగుదొడ్లకు బాలారిష్టాలు కూడా ఎదురయ్యాయి. మొదట్లో యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించినా. బిల్లు చెల్లింపుల్లో జరిగిన జాప్యం వల్ల సకాలంలో పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఆ దృష్ట్యా కలెక్టర్ లక్ష్మీకాంతం పరిస్థితిని ఆరాతీశారు. ముందుగా అన్నింటికీ ఒక్కసారిగా శాంక్షన్ ఆర్డరిచ్చారు. శాంక్షన్ కాగానే నిర్మించుకోవడానికి వీలుగా సగం భాగం నిధులు కేటాయించారు. పను లు ఏవిధంగా సాగుతున్నాయన్న దాని పై ఎప్పటికప్పుడు ఆయన స్వీయ పర్యవేక్షణ జరిపారు. పనులు పూర్తికాగానే మిగిలిన వాటికి వెంటనే నిధులు సర్దుబాటు చేశారు. దీంతో 191 గ్రామాల్లో ముమ్మరంగా పనులు గ్రౌండింగ్ అయ్యా యి. ఈ వారం నాటికి దాదాపు తుది దశకు చేరుకోగా, వచ్చేనెల మొదటి వారానికి పురోగతి సాధించినట్టవు తుంది.

వినియోగంలోకి తేవడమే లక్ష్యం

గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి కల్పించాలన్న లక్ష్యంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జిల్లా యంత్రాంగం వాటిని అలంకార ప్రాయంగా కాకుండా ప్రజలు వినియోగించుకునేలా చేయాలన్న దిశగా అడుగులు వేస్తోంది. గ్రామాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించగానే అధికారులు పరిశీలిస్తారు. వ్యక్తిగత మరుగుదొడ్డిని తప్పనిసరిగా వినియోగించాలని వాటిని నిర్మించుకున్న వారి వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. వినియోగంలోకి రానివి ఉంటే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అవి వినియోగంలోకి వచ్చిన తరువాతే ఆ గ్రామాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటిస్తున్నారు.

ఏడు మండలాల్లో నూటికి నూరు శాతం

జిల్లాలోని ఆగిరిపల్లి, గుడివాడ, జగ్గయ్యపేట, కలిదిండి, కంకిపాడు, పెనమలూరు, విజయవాడ రూరల్ మొత్తం ఏడు మండలాలు వ్యక్తిగత మరుగుదొడ్ల కల్పనలో నూటికి నూరు శాతం లక్ష్యాన్ని అధిగమించి అగ్రస్థానంలో నిలిచాయి. ఈ మండలాల్లో మొత్తం 130 గ్రామాలున్నాయి. ప్రతీ గ్రామం బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించారు. ఆగిరిపల్లిలో 25, గుడివాడలో 21, జగ్గయ్యపేటలో 17, కంకిపాడులో 20, పెనమలూరులో 10, విజయవాడ రూరల్ మండలంలో 14 గ్రామాల్లో సంపూర్ణ వ్యక్తిగత మరుగుదొడ్ల కార్యక్రమం అమలైంది. మొత్తం 130 గ్రామాల ప్రజలు నూటికి నూరు శాతం బయటకు వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగిస్తున్నారు.

సెప్టెంబరులోనే ఓడీఎఫ్‌గా ప్రకటిస్తాం
కలెక్టర్ లక్ష్మీకాంతం

వ్యక్తిగత మరుగుదొడ్లను జిల్లాలో సంపూర్ణంగా సాకారం చేయడానికి కొద్ది దూరంలోనే ఉన్నాం. ఇది ఆనందించదగ్గ విషయం. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు రెండో తేదీ నాటికి జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించాలని నిర్దేశించింది. మన కంటే ముందుగా పశ్చిమ గోదావరి జిల్లాను సెప్టెంబరులోనే ప్రకటించాలని ప్రభుత్వం నిర్దేశించింది. మనం కూడా సెప్టెంబరు నెలాఖరు కు జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. త్వరలోనే జిల్లాను సంపూర్ణ ఓడీఎఫ్‌గా ప్రకటించబోతున్నాం.

మనకు ఎంసీఐ ఉంది...

- పీఎంపీ, ఆర్‌ఎంపీలకు ఏముంది
- కమ్యూనిటీ వైద్యులుగా నియమించడం తగదు
- ధ్వజమెత్తిన ఐఎంఏ వైద్యులు



ఐఎంఏ హాలులో సమావేశమైన వైద్యులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : పీఎంపీ, ఆర్‌ఎంపీలకు చట్టబద్ధం కల్పిస్తూ, కమ్యూనిటీ వైద్యులుగా నియమించడానికి ప్రభుత్వం చేస్తున్న యత్నాలను తిప్పికొట్టేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైద్యులు సమాయత్తమయ్యారు. వాటిపై కోర్టులో సవాల్ చేయడంతోపాటు, అవసరమైతే అందోళనకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. ఐఎంఏ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అత్యవసరంగా అందుబాటులో ఉన్న వైద్యులతో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్యులు అందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ చర్యను వ్యతిరేకించారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) అనేది వైద్య విద్యలో ప్రామాణికాలను పాటిస్తుందని, ఎంబీబీఎస్ చదివిన తరువాత అన్ని అర్హతలు ఉన్నట్లయితే వైద్యుడిగా ప్రాక్టీస్ చేయదలచిన వారు ఎంసీఐలో రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ఏవిధమైన వైద్యార్హతలున్నాయని రిజిస్టర్ చేయించుకుంటారని ప్రశ్నించారు. వారికి చట్టబద్ధత లేదని, పైగా గుర్తింపు కూడా లేదని పేర్కొన్నారు. అటువంటి వారిని ప్రభుత్వం ఎలా పరిగణలోకి తీసుకుంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, ఇపుడు ఉదాసీనత చూపిస్తే రానున్నరోజుల్లో వైద్యవృత్తికి తీవ్ర విఘాతం కలుగుతుందని హెచ్చరించారు. సమావేశానికి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు గంగాధర్ అధ్యక్షత వహించారు. ప్రెసిడెంట్ ఎలక్ట్ విజయశేఖర్, డాక్టర్లు సమరం, కేశవరావు బాబు, కరుణామూర్తి, అనిల్, ప్రసన్న, రవీంద్రనాథ్, రామ్‌ప్రసాద్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం హామీపై ఆర్‌ఎంపీ, పీఎంపీల హర్షం

వన్‌టౌన్ : రాష్ట్రంలోని ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఫెడరేషన్ ఆఫ్ యక్స్‌పీరియన్స్‌డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.ఎస్.పట్నాయక్ సీఎం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఇతర ముఖ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాతబస్తీ భవన్నారాయణ వీధిలోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని 65వేల ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు పని చేస్తున్నారన్నారని,వారు నలభై ఏళ్ల నుంచి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వారి సమస్యలకు సీఎం స్పందించి చట్ట బద్ధత కల్పించడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో అసోసియేషన్ నేతలు ఎం.శ్రీనివాసరావు, సిహెచ్.శివరామ్‌కుమార్, సిహెచ్.మల్లేశ్వరరావు, ఎం.రాజారెడ్డి పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ప్రణాళిక ప్రకారం గృహ నిర్మాణాలు వేగవంతం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శికి వివరించిన కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణాలు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్‌కు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వివరించారు. జిల్లా గృహ నిర్మాణాల పగ్రతిపై బుధవారం క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణంలో నిర్దేశించిన లక్ష్యాలను ఆగస్టు 31 నాటికి పూర్తి చేసేవిధం గా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాటితోపాటు అంగన్‌వాడీ భవన నిర్మాణాలపై జిల్లాలో అనుసరిస్తున్న అంశాలను కూడా వివరించారు. వీడియో కాన్ఫెరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల పంపిణీ

విజయవాడ : వినాయక చవితి వేడుకల్లో భాగంగా పర్యావరణ పరిక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు పర్యావరణ మానవ సమాజ భద్రత బాధ్యత ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం నుంచి స్వరాజ్ మైదాన్ పక్కన రైతుబజార్ సమీపంలో పంపిణీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలిపారు. విగ్రహాల పంపిణీకి నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, రాష్ట్ర ఎన్జీవోల అధ్యక్షుడు అశోక్‌బాబు, పశ్చిమ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, అభయ హ్యూమన్ సర్వీస్ సొసైటీ, విజన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.



టంగుటూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆదర్శప్రాయుడు టంగుటూరి : కలెక్టర్

విజయవాడ : టంగుటూరి ప్రకాశం ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. ఆయన జయంతిని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని మాంటిస్సోరీ, బిషప్ హజరయ్య పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దేశం కోసం బ్రిటీష్ వారిని ఎదిరించి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి అని, ఆయన ఆశయసాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు.

ఆంధ్రరత్న భవన్‌లో...

టంగుటూరి ఆశయసాధనలో నేటితరం యువత భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ నరగ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అన్నారు.

ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రిగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా టంగుటూరి అందించిన సేవలు యువతకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా నేటి తరం యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల రాజేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.

ఆంధ్రుల సత్తాచాటిన ధీశాలి ప్రకాశం



ప్రసంగిస్తున్న డాక్టర్ శ్రీధర్, వేదికపై రామమనోహరరావు

- సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్
- ప్రధాన కార్యాలయంలో 'ఆంధ్రకేసరి'కి నివాళులు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

దేశం కోసం, ప్రజల కోసం సర్వం త్యాగంచేసిన మహనీయుడు 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు అని సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ కొనియాడారు. ఉమ్మడి మద్రాసుకు, అనంతరం ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని విజయవాడలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో బుధవారం టంగుటూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం అధికారులు, ఉద్యోగులనుద్దేశించి శ్రీధర్ ప్రసంగిస్తూ ఆంధ్రుల ఉనికిని ప్రపంచానికి తొలిసారి చాటిన ధీశాలి ప్రకాశం పంతులు అని అన్నారు. పూర్వపు గుంటూరు జిల్లా, ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని వినోదరాయునిపాలెంలో ఒక పేద కుటుంబంలో జన్మించిన టంగుటూరి అనేక కష్టనష్టాలకోర్చి విద్యాభ్యాసం చేసి, లండన్‌లో బారిస్టర్ కోర్సు అభ్యసించారని, అనంతరం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించి, ప్రముఖ న్యాయవాదిగా ఎదిగారని పేర్కొన్నారు. బిపిన్‌చంద్రపాల్ స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరంలోకి దూకిన ఆయన ప్లీడర్‌గా సంపాదించిన లక్షలాది రూపాయలను దేశం కోసం అర్పించారని కొనియాడారు. సైమన్ కమిషన్ గోబ్యాక్ అంటూ జరిగిన ఉద్యమ సందర్భంగా తెల్లవారి తుపాకులకు ఎదురొడ్డి, తన ఛాతీని చూపడం ద్వారా 'ఆంధ్రకేసరి'గా పేరొందిన ఆయన నిజమైన నాయకత్వ లక్షణాలు కలిగిన, ప్రజలను తనవెంట నడిపించగలిగిన మహానేతగా రాణించారన్నారు. ఉన్నత విలువలతో కూడిన ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం నాయకత్వం, ప్రజల కోసం రాజకీయం అనే సిద్ధాంతాన్ని తూ.చ. తప్పకుండా ఆచరించి చూపిన ప్రకాశం పంతులు ఆశయాలను సదా స్మరించుకుంటూ అందరం ముందుకు సాగాలని శ్రీధర్ ఆకాంక్షించారు.

ఆంధ్రకేసరి జయంత్యుత్సవాలను ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 72 సంవత్సరాల తర్వాత నేడు రాష్ట్ర పండుగగా జరుపుకోవడం ఆనందదాయకమని సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావు అన్నారు. ప్రకాశం పంతులు పేరిట ప్రకాశం జిల్లాను ఏర్పాటుచేయడం ఆ మహామనిషికి మనమిచ్చిన సముచిత నివాళిగా అభివర్ణించారు. అప్పట్లోనే ప్లీడర్‌గా సంపాదించిన సుమారు రూ.13 లక్షలను దేశం కోసం సమర్పించడం ఆయన నిస్వార్థ బుద్ధికి, దేశభక్తికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ ఉద్యోగులు గాయత్రి, సంతోషి, జల్లి రాంబాబు ఆంధ్రకేసరి సేవలను ప్రస్తుతిస్తూ చేసిన ఉత్తేజపూరిత ప్రసంగం ఆకట్టుకుంది.

వేర్వేరు చోరీ కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు



వేర్వేరు కేసుల్లో సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

అజిత్‌సింగ్‌నగర్: నగరంలోని వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు నేరస్థులను సీసీఎస్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి చోరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. సూర్యారావుపేట స్టేషన్‌లో ఈ కేసులకు సంబంధించిన వివరాలను సీసీఎస్ పోలీసులు తెలిపారు. కొత్తపేట ప్రాంతానికి చెందిన వర్రే గురు శికుమార్ అలియాస్ పినాయిల్ (38) గవర్నర్‌పేట, సత్యనారాయణపురం, వన్‌టౌన్, కొత్తపేట, సూర్యారావుపేట, మా చవరం, పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాల కేసుల్లో నింది తుడు. ఇటీవలే జైలు నుంచి విడుదలై గత నెల 31న సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని విష్ణువర్ధనరావు వీధి ఓంకార్ పురుషుల హాస్టల్‌లో రెండు సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. నిందితుడి నుంచి రూ.20 వేల విలువైన రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దుర్గాపురం ప్రాంతానికి చెందిన కుక్కపల్లి భార్గవ్ అలియాస్ బాబి (28)ని ప్రసాదంపాడు ప్రాంతానికి చెందిన పరిచ యస్తురాలైన మహిళ ఇంట్లో చోరీ చేసిన కేసులో అరెస్టు చేశారు. గత నెల 15, ఈ నెల 17న చోరీ చేసిన 95 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతానికి చెందిన దేవరపల్లి శ్రీరామ్ (21) సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీధర్ సీసీ సెంటర్‌కు బ్యాంక్ కోచింగ్ నిమిత్తం వచ్చి కోక సంజీవరావు వీధిలోని పురుషుల హాస్టల్‌లో ఉంటూ తన తోటి విద్యార్థుల సెల్‌ఫోన్లు అపహరించిన కేసులో అరె‌స్టు చేశారు. అతని నుంచి రూ.30 వేలు విలువైన రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు.

సిక్ లిస్ట్ రికార్డుల మాయంపై విజిలెన్స్ విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రైల్వేస్టేషన్: రైల్వే హాస్పటల్‌లో విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. హాస్పటల్‌లో సిక్ లిస్ట్ రికార్డులు మాయమైన విషయాన్ని ఆంధ్రజ్యోతి సోమవారం వెలుగులోకి తెచ్చింది. దీంతో విజిలెన్స్ అధికారులు సిక్ లిస్ట్, డిస్పెన్సరీ విభాగంలో రికార్డులు పరిశీలించారు. తనిఖీల్లో రికార్డులు మాయమైన విషయాన్ని తెలుసుకుని విచారణ చేపట్టారు. రికార్డుల మాయం వెనుక ఎవరెవరు ఉన్నారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై డీఆర్ఎం ధనుంజయులు కూడా రైల్వే హాస్పటల్ అధికారిని పిలిపించి వివరణ అడిగినట్లు తెలుస్తోంది.

డీఎఫ్ఎం కార్యాలయంలో తనిఖీలు...

విజయవాడ రైల్వే హాస్పటల్‌తో పాటు డీఆర్ఎం కార్యాలయంలోని ఫైనాన్స్ మేనేజర్ కార్యాలయంలో కూడా విజిలెన్స్ అధికారులు రికార్డులు తనిఖీలు చేశారు. కాంట్రాక్టు బిల్లుల వ్యవహారంలో కొందరు ఉద్యోగులు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందడంతో అధికారులు ఈ తనిఖీలు చేపట్టి విచారణ చేస్తున్నారు.

హెల్త్ వర్సిటీ వీసీగా డాక్టర్ భాస్కర్ నాయుడు..?

(ఆంధ్రజ్యోతి, అమరావతి): ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ పోస్టుపై వైద్యుల్లో ఎప్పటికప్పుడు అంచనాలు మారుతున్నారు. మొన్నటి వరకూ కొంతమంది సీనియర్ వైద్యుల పేర్లు వినిపించినప్పటికీ... ఇప్పుడు మరో కొత్త పేరు తెరపైకి వచ్చింది. ఉస్మానియాలో కార్డియాలజీ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించి రిటైర్ అయిన డాక్టర్ భాస్కర్ నాయుడు పేరు గట్టిగా వినిపిస్తోంది. సెర్చ్ కమిటీ ఎంపిక చేసిన ముగ్గురు వైద్యుల్లో ప్రథమంగా భాస్కర్ నాయుడు పేరు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మంగళవారం వెలగపూడిలో చివరి సమావేశం నిర్వహించిన సెర్చ్ కమిటీ ముగ్గురు పేర్లతో కూడా లిస్టును సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో డాక్టర్ భాస్కర్ నాయుడనే సెర్చ్ కమిటీ ప్రతిపాదించినట్లు సమాచారం. మరోవైపు వైస్ చాన్సలర్ ఎంపికను సెర్చ్ కమిటీ పకడ్బందీగా నిర్వహించిందనే చెప్పవచ్చు. ఎప్పుడూ లేని విధంగా రెండు సార్లు దరఖాస్తులు ఆహ్వానించారు. మొదట సారి సుమారు 20 మంది సీనియర్ వైద్యులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వారికి అవకాశం కల్పించకుండా రెండోసారి కూడా దరఖాస్తులు ఆహ్వానించింది. రెండోసారి దరఖాస్తులు ఆహ్వానించినప్పుడే భాస్కర్ నాయుడు దరఖాస్తు చేసుకున్నారు.

అర్హులకు రుణాలు అందించండి

మేయర్ శ్రీధర్, కమిషనర్ జె.నివాస్

కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలను, అర్హులైన లబ్ధిదారులందరికి అందించేలా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో బుధవారం టౌన్‌లెవల్ బ్యాంకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాల వివరాలను లబ్ధిదారులకు వివరించి వారికి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. నగర కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకం కింద రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటి పరిశీలించి గురువారం నుంచి లబ్ధిదారుల ఎంపికను ప్రారంభిస్తుందని చెప్పారు. నెలఖారు నాటికి ఎంపికైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, సెప్టెంబర్ 15నాటికి వారందరికి రుణ సౌకర్యం కల్పించేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రమణారావు, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు కొరిగాని అనురాధ, గుండారపు హరిబాబు, ప్రాజెక్ట్ అధికారి ఎం.వి.వి సత్యనారాయణ, యూసీడీ సిబ్బంది, బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఆరుగురు కార్పొరేటర్లు

కార్పొరేషన్ : స్టాండింగ్ కమిటీ సభ్యులుగా సర్కిల్ వారీగా ఇద్దరు చొప్పున ఆరుగురు కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నగరపాలకసంస్థ కమిషనర్ జె.నివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ఈ నెల 16న నామినేషన్ ప్రక్రియ ముగిసిందని, ఆ రోజున ఆరుగురు కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్లు అందించారని తెలిపారు. అదనపు నామినేషన్లు రాకపోవడంతో వీరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం నుంచి 2వ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ, 12వ డివిజన్ కార్పొరేటర్ కె.మాధవి, పశ్చిమ నుంచి యేదుపాటి రామయ్య, కొనపర్తి వెంకటేశ్వరరావు, మధ్య నియోజకవర్గం నుంచి ఆత్కూరి రవికుమార్, బుగత ఉమామహేశ్వరిలు ఎన్నికయినట్టు ఆయన తెలిపారు. వీరంతా ఏడాది పాటు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు.

అక్టోబర్ 2న ఆర్‌ఎంపీల రాష్ట్ర సదస్సు

- గుంటూరు లేదా విజయవాడలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరు

గుంటూరు (మెడికల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య 22వ వార్షికసదస్సు అక్టోబర్ 2న గుంటూరు లేదా విజయవాడలో భారీ స్థాయిలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాఖ్య గౌరవాధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు టి.రాజా సిద్దార్థ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 65వేల మంది ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు కమ్యూనిటీ పారామెడిక్‌గా శిక్షణ ఇచ్చి అధికారిక గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. తమకు గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు 50 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేస్తుంటే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌లు చొరవ తీసుకొని ఈ నెల 22న జీవో నెంబరు 465 విడుదల చేశారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ రెండున జరిగే తమ సంఘం రాష్ట్ర స్థాయి వార్షిక సదస్సుకు సీఎం చంద్రబాబును ఆహ్వానించి ఆయనను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞత చాటుకుంటామని తెలిపారు. ఆర్‌ఎంపీ, పీఎంపీ లకు గుర్తింపు లభించే జీవో విడుదల కావడంలో శాసన మండలి సభ్యుడు టీడీ జనార్ధన్ కృషిచేశారని, ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తింపు

రాష్ట్ర ప్రభుత్వం వైద్యసేవలు అందించలేని మారుమూల గ్రామాల్లో సైతం ఆర్‌ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యులు సేవలు అందిస్తున్నారని డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాజా సిద్ధార్థ పేర్కొన్నారు. వారి ప్రథమ చికిత్సల ద్వారా ప్రజల విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా కాపాడుతున్నారని వివరించారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ఆరునెలల పాటు మెడికల్ కళాశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, మూడు నెలల పాటు శిక్షణ ప్రభుత్వాస్పత్రుల్లో ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం వారికి రాత పరీక్షలు నిర్వహించి పారా మెడికల్ బోర్డు ద్వారా కమ్యూనిటీ పారామెడిక్స్ (సీపీ)గా ధ్రువపత్రాలు జారీ చేస్తారని వారు తెలిపారు.

గోడౌనులో అగ్నిప్రమాదం

- విద్యుత్ తీగలపై అట్టపెట్టెలు పడడంతో చెల రేగిన మంటలు
- మిక్సీలు, కుక్కర్లు దగ్ధం
- రూ.35లక్షల ఆస్తినష్టం

ఆంధ్రజ్యోతి, విజయవాడ/వన్‌టౌన్ : విద్యుత్ తీగలపై అట్టపెట్టెలు పడడంతో రేగిన మంటలు ఎలక్ట్రికల్ పరికరాల గోడౌన్ను దగ్ధం చేశాయి. ఈ ఘటన బుధవారం రాత్రి వన్‌టౌన్‌లోని ఇమామ్ పంజా వీధిలో జరిగింది. మహావీర్ దుగ్రష... లక్ష్మీ మార్కెటింగ్ పేరుతో మిక్సీలు, కుక్కర్లు హోల్‌సేల్ అండ్ రిటైర్ వ్యాపారంతోపాటు సర్వీసింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. దివ్య కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో ఈ వ్యాపారం చేస్తున్నారు. షాపు ముందు భాగంలో ఉన్న విద్యుత్ తీగలపై ఖాళీ అట్టపెట్టెలు పడడంతో మంటలు రేగి, గోడౌనులోకి వ్యాపించాయని స్థానికులు చెబుతున్నారు. లోపల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిందని మరికొందరు చెప్పారు. గోడౌనులో ప్లాస్టిక్ సరుకు ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.35లక్షల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. మంటలను అదుపు చేయడానికి నాలుగు అగ్నిమాపక వాహనాలను రంగంలోకి దింపారు అధికారులు. మంటలు చుట్టుపక్కల ఇళ్లకు, దుకాణాలకు వ్యాపించకుండా విద్యుత్ శాఖ అధికారులు సరఫరాను నిలుపుదల చేశారు.

కల్చరల్ సెంటర్‌ను సందర్శించిన వాస్తు సలహాదారు రాఘవయ్య

విజయవాడ కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వ వాస్తు, సాంస్కృతిక సలహాదారు రాఘవయ్య మొగల్రాజపురంలోని విజయవాడ కల్చరల్ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ప్రాచీన రాతప్రతులు, గ్రంథాల గురించి ఆయనకు సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి వివరించారు. ఆయన వెంట దుర్గామల్లేశ్వర దేవస్థానం కమిటీ సభ్యులు బడేటి ధర్మారావు, గూడపాటి పద్మశేఖర్ ఉన్నారు.



ప్లకార్డులతో ప్రచారం

● భావితరాల ఆరోగ్యమే లక్ష్యం
● విస్తృత ప్రచారం చేస్తున్న 'ప్రయోజ్' యువ బృందం
● పర్యావరణ పరిరక్షణ అందరి కర్తవ్యమంటూ ఉద్బోధ
● నేడు బెంజ్‌సర్కిల్ కూడలిలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ

మట్టి గణపతికే పూజ

సొంత లాభం కొంత మానుకుని పొరుగువారికి తోడుపడవోయ్.. అన్న మహాకవి వాక్కులే స్ఫూర్తిగా భావితరాలకు ఆరోగ్యవంతమైన ప్రకృతి వనరులను అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పురోగమిస్తున్నారీ యువ సేవా సైనికులు. ఒకరికి మరొకరు తెలియకపోయినా ఫేస్‌బుక్ మాధ్యమం ద్వారా ఒకటై సమాజ హితానికి పాటుపడుతూ పదుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఎకో ఫ్రెండ్లీ దీపావళి కాన్సెప్ట్‌ను వెలుగులోకి తెచ్చినా, వేసవిలో పక్షులకు నీళ్లు పట్టడానికి మట్టి కుండలు పంచినా, ప్లాస్టిక్ కవర్ల వాడకం వలన కలిగే నష్టాలపై సమరభేరి మోగించినా అంతర్లీనంగా వారు కోరుకునేది సమాజ ప్రయోజనమే. వారే ఫర్ బెటర్ టుమారో లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ప్రయోజ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

పర్యావరణ హిత పండుగపై జనజాగృతం

నగరంలోని భవానీపురానికి చెందిన మణి పోలవరపు ఆధ్వర్యంలో కేవలం నలుగురితో పురుడు పోసుకున్న ఈ స్వచ్ఛంద సంస్థలో ప్రస్తుతం 76 మందికిపైగా వలంటీర్లు పనిచేస్తున్నారు. మట్టి గణపతినే వాడాలంటూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్న ఈ సంస్థ సభ్యులు తాజాగా వినాయకచవితిని పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారు. నెల రోజులుగా మట్టి గణపతినే వాడాలంటూ నగరంలో వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి బెంజ్‌సర్కిల్ వద్ద సుమారు రెండు వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. మట్టి గణపతిని పూజించాలని, పత్రి వాడకంలోనూ పొదుపు పాటించాలని ప్రచారం చేపట్టారు. పత్రి కోసం చెట్లకు హాని తలపెట్టవద్దని. భావితరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణాన్ని కాపాడేదిశగా ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని కోరుతోంది ప్రయోజ్ యువ సేవా వాహిని. నగరంలోని పలు కూడళ్లు, షాపింగ్‌మాల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్ల ఎదుట పర్యావరణ హిత పండుగ ఆవశ్యకతను చాటుతూ నెల రోజులుగా అవగాహన ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. కాలనీలు, ప్రధాన కూడళ్లలో నిర్వహించే భారీ వినాయక చవితి ఉత్సవాలను సైతం మట్టి విగ్రహాలతోనే చేయాలంటూ ఆయా ప్రాంతాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. 35 ప్రాంతాల్లో మట్టి వినాయకుడితోనే ఉత్సవాలను నిర్వహించేలా ఒప్పించామని సంస్థ వ్యవస్థాపకుడు మణి పోలవరపు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

పర్యావరణ సంక్షోభాలు, ప్రకృతి విపత్తులకు మానవతప్పిదాలే కారణమంటూ విద్యార్థులు, యువతను జాగృతం చేస్తున్నారు. ప్రయోజ్ వలంటీర్లు తపస్విని తాతినేని, సూర్యతేజ కొట్టె, శిరీష, శ్యామ్ మారేపల్లి, సిద్ధార్థ్ గరికపాటి, కస్తూరి అనుమోలు, డి.ఎస్.వినోద్‌కుమార్, చందు కొండపల్లి, అంజలి బుద్ధ తదితరులు నగరం వ్యాప్తంగా బృందాలుగా విడిపోయి ఇంటింటికీ తిరిగి మట్టి వినాయకుడి ప్రాశస్త్యాన్ని వివరిస్తున్నారు.

మొక్క కుదుటిలోనే నిమజ్జనం చేయాలి

నివాసగృహాల్లో నిర్వహించే గణపతి పూజకు నూరుశాతం మట్టి విగ్రహాలనే వాడాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. మొక్కలోనే మట్టి వినాయకుడిని నిమజ్జనం చేయవచ్చని చైతన్యం చేస్తున్నారు. మొక్కలకు పోషకాలు పెరిగి వేడుక ప్రయోజనవంతం అవుతుందని అంటున్నారు. పూజ పూర్తయిన తర్వాత పూజా సామగ్రిని చెరువులు, కాలువలు, నదుల్లో కలపకుండా, మొక్క కుదురులోనే మట్టిలో పూడ్చి పెట్టాలని కోరుతున్నారు. ఇది కొద్ది రోజుల్లోనే ఎరువుగా మారిపోతుందని వివరిస్తున్నారు.

పరిరక్షించుకోకుంటే మనుగడకే ముప్పు



ప్రకృతిని పరిరక్షించుకోకుంటే మన తర్వాతి తరాలకు మనుగడే ఉండదు. మన వేడుక ఇతర జీవరాశులకు ప్రాణసంకటం కాకూడదు. ఇది అందరూ గుర్తించాలి. అందరిలో అవగాహన కల్పించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తున్నాం.

మణి పోలవరపు, వ్యవస్థాపకుడు, ప్రయోజ్



మట్టి గణపతిని పూజించాలని ప్రచారం చేస్తున్న ప్రయోజ్ వలంటీర్లు

మట్టి వినాయకుడికి ఫేస్‌బుక్‌లో ప్రత్యేక పేజి

మట్టి వినాయకుడికి మద్దతు ఇచ్చేవారిని కూడగట్టేందుకు ఫేస్‌బుక్‌లో దీని కోసం ప్రత్యేక స్థలం కేటాయించారు ప్రయోజ్ సభ్యులు. మద్దతు ఇచ్చేవారి సెల్ఫీ తీసి ఫేస్‌బుక్‌లో ఉంచి ప్రోత్సహించడం వీరిని ప్రత్యేకంగా నిలుపుతోంది. నగరంలోని రహదారుల వెంట మట్టిగణపతులతో కౌంటర్లు ఏర్పాటుచేసి సెల్ఫీలు తీసి సామాజిక మాధ్యమాల్లో ఉంచుతున్నారు.

ఇది మనందరి బాధ్యత



పండుగల పేరిట ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తిస్తే దుష్ఫలితాలు ఎదురవుతాయి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత.

వల్లభనేని ప్రత్యూష, ఉపాధ్యక్షురాలు, ప్రయోజ్

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్




అందం ఆరోగ్యం

పట్టణాలు, నగరాల్లో కాలుష్య భూతం కోరలు చాస్తోంది. గాలిలో ధూళి కణాలు ధారాళంగా పేరుకుపోతున్నాయి. విషపూరితమైన గాలిని పీల్చడంతో చుట్టుముట్టే వ్యాధులూ నానాటికీ పెరిగిపోతున్నాయి. కుండీల్లో అందమైన మొక్కలు పెంచడం మీకు ఇష్టమైతే ఇంటిలోని గదులను రకరకాల మొక్కలతో అలంకరించుకోవాలని సూచిస్తోంది నాసా (నేషనల్ ఏరోస్పేస్ ఏజెన్సీ, అమెరికా). సహజంగా నగరంలో చాలా ఇళ్లల్లో అలంకరణకు వినియోగించే మొక్కల్లోనే గాలిలోని విషపూరిత పదార్థాలను శుద్ధి చేసే గుణాలున్నాయనేది వారు ఇటీవల నిర్వహించిన క్లీన్ ఎయిర్ సర్వే నివేదిక సారాంశం. సహజ సిద్ధంగా గాలిని శుద్ధి చేసే మొక్కలతోనే కాలుష్యాన్ని దరి చేరకుండా చూసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఆ మొక్కల గురించి మీరూ తెలుసుకోవాలని ఉందా... అయితే ఇది చదవండి.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

● గాలిని శుద్ధి చేసే మొక్కలతో కాలుష్యం బలాదూర్
● విష పూరితాలను పరిహరించే మొక్కలివే
● శ్వాసకోశ వ్యాధులను దూరం చేసే కుండీ మొక్కలు
● నాసా అధ్యయనంలో వెల్లడి


కలబంద మొక్క

● సుగుణాల సమాహారం కలబంద

ప్రస్తుత తరుణంలో పట్టణాల నుంచి మహానగరాల వరకూ గాలి కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. ధారాళంగా గాలి, వెలుతురు వచ్చే ఇళ్ల సంఖ్య నానాటికీ తగ్గుతోంది. గాలిలో ఆక్సిజన్ తగ్గడం, విషపూరిత రసాయనాల చేరిక పెరిగిపోతోంది. ఇలాంటి ఇళ్లలో గాలిని శుద్ధి చేసే మొక్కలు పెంచుకోవడంతో గృహాల్లో ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఇనుమడింప చేసుకోవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. అసోసియేట్ ల్యాండ్ స్కేప్ కాంట్రాక్టర్ ఆఫ్ అమెరికాతో కలసి నాసా అధ్యయనం చేసి గాలిని శుద్ధి చేసే మొక్కల జాబితా ప్రకటించింది. ప్రతి వంద చదరపు గజాల నిడివికి ఈ తరహా మొక్క ఒకటి ఉంటే చాలంటోంది. గాలిని శుద్ధి చేసే మొక్కల్లో మనం అలంకరణ కోసం పెంచుకునే క్రోటన్ మొక్కలకూ స్థానం దక్కడం విశేషం. అందమైన పుష్పాలు విరిసే మొక్కలు సైతం గాలిని వడకట్టే గుణాన్ని కలిగి ఉంటాయట. ఒక్కో మొక్క ఒక్కో రసాయనాన్ని హరించే సామర్థ్యం సంతరించుకున్నాయి. అలోవెరాగా మనం ముద్దుగా పిల్చుకునే మనదైన కలబంద మొక్క గాలిలోని హానికారక ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి పదార్థాలను శుద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. కొత్తగా రంగులు వేసిన ఇంటిలోని పర్యావరణాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలోనూ ఈ మొక్కే కీలకపాత్ర పోషిస్తుంది. సాధారణ మొక్కలకు భిన్నంగా ఇది రాత్రి పూట కార్బన్ డై ఆక్సైడ్‌ను తీసుకుని అధిక మొత్తంలో ఆక్సిజన్ విడుదల చేస్తుంది. అందువల్ల ఈ మొక్కను పడకగదిలో ఉంచుకోవాలనేది నిపుణుల మాట.


గెర్బెరా


పీస్‌లిల్లీ

● పూల మొక్కలతోనూ ప్రయోజనమే

చిట్టి కుండీల్లో పెరుగుతూ తెల్లటి పువ్వులతో ఫ్యాషనబుల్‌గా కనపించే పీస్ లిల్లీ కూడా ఈ తరహా మొక్కల్లో ముందంజలో ఉంది. శ్వాస ఇబ్బందులను కలిగించే ట్రైక్లోరో ఇథిలీన్, అమ్మోనియాలను గాలి నుంచి తొలగించేందుకు ఇవి తోడ్పడతాయి. ఎరుపు, తెలుపు, నీలం, ఇలా రకరకాల రంగుల్లో చెట్టు నిండా పూలతో మనకు కనిపించే క్రిస్మస్ కాక్టస్ చెట్టు గాలిలోని విషపూరితాలను తొలగిస్తుంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో అలంకరణాల్లో ఆకట్టుకునే గెర్బెరా, డైసీ మొక్కలు గాలిలోని బెంజీన్‌ను తొలగించి స్వచ్ఛమైన గాలి ఇస్తాయి. ఈ రెండు రకాల మొక్కలు రాత్రిపూట అధిక మొత్తంలో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసేవే. ఆఫ్రికన్ వయొలెట్‌గా పిలుచుకునే నీలి రంగు పువ్వుల చిన్ని మొక్కలు, ఎర్రటి హృదయాకారంలో ఉండే ఆకులతో ఆకట్టుకునే అంథూరియంలూ ఇంటి లోపలి గాలిని శుద్ధి చేయడంలో ప్రభావశీలంగా పనిచేస్తాయి.

ఆరోగ్యానికి అలంకరణ

ఇంగ్లీష్ ఐవీగా పిలవబడే ఓ రకం క్రోటన్ కేవలం ఆరు గంటల్లో గాలిలోని బెంజీన్ వంటి హానికార వ్యర్థాలను సుమారు 60 శాతం శుద్ధి చేస్తాయట. ఇక మనకు సాధారణంగా కనిపించే అరేకా పామ్, బాంబూ పామ్ చెట్లను ఇంటిలోని గదుల్లో అలంకరించుకుంటే మంచిదనేది నిపుణుల సూచన. సన్నటి రెబ్బలతో పచ్చగా కళకళలాడుతూ మన వాతావరణంలో హాయిగా పెరిగే ఈ మొక్కలు గాలిలోని తేమ నిల్వ ఉండేలా చేస్తూ వాతావరణాన్ని చల్లబరచడమే కాక వాతావరణంలోని జైలీన్ వంటి విషాలను దూరం చేస్తాయి. ఇవే కాకుండా మొక్కల ప్రేమికుల ఇళ్లలో సహజంగా కనిపించే బోస్టన్ ఫెర్న్, చైనీస్ ఎవర్ గ్రీన్, స్నేక్ ట్రీ ప్లాంట్ వంటి మొక్కలు గాలిని శుద్ధి చేయడంలో ఎయిర్‌ప్యూరిఫైయర్‌కు ధీటుగా పనిచేస్తాయని తేల్చారు. ఒక్క ఎయిర్ ప్యూరిఫైయర్‌కు పెట్టే ఖర్చుతో మనం వీటిలో చాలా మొక్కలను సొంతం చేసుకోవచ్చు. మరి మనమూ సహజ సిద్ధంగా గాలిని శుద్ధి చేసే మొక్కలను పెంచుకుందామా...!

● అందరికీ అందుబాటు ధరల్లోనే..



గాలిని శుద్ధి చేసే ఆక్సిజన్ ప్లాంట్‌లు ఎప్పటి నుంచో అందుబాటులో ఉంటున్నాయి. ఆన్‌లైన్‌లోనే విదేశాలకు చెందిన చాలా మంది కొనుక్కుంటారు. మన రాష్ట్రంలో కూడా సంపన్నులే కాకుండా మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, రైతు కుటుంబాలకు చెందిన వారికి చాలా మందికి గాలిని శద్ధి చేసే ఈ మొక్కలన్నీ సుపరిచితమే. అందరికీ అందుబాటు ధరలో ఉంటాయి. రూ.100 నుంచి రూ.500లోపుగానే ఈ తరహా మొక్కలు కొనుగోలు చేయవచ్చు.

పల్ల వెంకటేష్, నర్సరీ నిర్వాహకుడు, కడియపులంక


చైనీస్ ఎవర్ గ్రీన్ ప్లాంట్


క్రిస్మస్ కాక్టస్


బోస్టన్ ఫెర్న్


అంథూరియం


డైసీప్లాంట్

డెంగ్యూ లక్షణాలతో వ్యక్తి మృతి



అడపాక సాంబమూర్తి (ఫైల్‌ఫొటో)

మృతుడు పాతరాజరాజేశ్వరి పేట వాసి

పాతరాజరాజేశ్వరి పేట: పాతరాజరాజేశ్వరి పేటలో డెంగ్యూ లక్షణాలతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పాత ఆర్‌ఆర్‌పేటలోని జ్యుడీషియల్ కాలనీ మొదటిలైన్‌లో ఉండే అడపాక సాంబమూర్తి(46) రైల్వే గ్యాంగ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు ఆడ, ఒక మగ సంతానం. సాంబమూర్తికి పదేహేను రోజుల క్రితం జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రైల్వే హాస్పటల్‌కు తీసుకువెళ్ళారు. డెంగ్యూ లక్షణాలు ఉండటంతో ఓ ప్రైవేటు హాస్పటల్‌కు సాంబమూర్తిని తరలించారు. ప్లేట్‌లెట్స్ తగ్గడంతో బుధవారం ఉదయం మృతి చెందాడు. ఇంటి పెద్దదిక్కు పోవడంతో కుటుంబసభ్యుల బాధ వర్ణనాతీతం.





మృతుడు ఇంటి ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్త, సైడు డ్రెయిన్‌లో పేరుకుపోయిన మురుగు

పాత ఆర్‌ఆర్ పేటలో డెంగ్యూ

●జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు ●భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు

నగర ప్రజల ప్రాణాలను హరించడానికి డెంగ్యూ రూపంలో మహమ్మారి కాచుకొని ఉంది. ఈ డెంగ్యూ లక్షణాలతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాతరాజరాజేశ్వరి పేటలో బుధవారం జరిగింది. నగర ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా అధికారులు, నాయకులు రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారు.

పాతరాజరాజేశ్వరి పేట

పాతరాజరాజేశ్వరి పేటలోని జ్యుడీషియల్ కాలనీ మొదటిలైన్‌లో ఉంటున్న అడపాక సాంబమూర్తి(46) డెంగ్యూ లక్షణాలతో బుధవారం ఉదయం మృతి చెందాడు. సాంబమూర్తి ఉంటున్న ఇంటి పరిసర ప్రాంతాలు చూస్తే డెంగ్యూ కాకపోతే ఎటువంటి విషజ్వరాలైన సోకుతాయన్నట్టుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే మరో నలుగురు చిన్నారులు డెంగ్యూ లక్షణాలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

సైడు డ్రెయిన్లో పేరుకుపోయిన మురుగు

మృతుడు ఇంటికి ఆనుకొని ఉన్న సైడు డ్రెయిన్‌లో మురుగు పేరుకుపోయి ఉంది. సకాలంలో సిబ్బంది మురుగును తొలగించకపోవడంతో భయంకరమైన దుర్వాసన కూడా వస్తుంది. మురుగు నిండా దోమలు అధికంగా ఉంటూ, భయందోళనకు గురి చేస్తున్నాయి.

ఖాళీ స్థలాలతో సమస్య...

సాంబమూర్తి ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో నిండుగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయి. పిచ్చి మొక్కలు ఎత్తుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. వీటి వలన కూడా దోమలు అధికంగా పెరిగి స్థానికులను రోగాలపాలు చేస్తున్నాయి.

కానరాని అధికారులు, నాయకులు

ఏదైనా సంఘటన జరిగితేనే తప్ప అధికారులు, నాయకులు అటువైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి కనబడుతుంది. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు, నాయకులు ఆ పనిని సక్రమంగా చేస్తే, ఈ రోజున ఒకరు మృతి చెందేవారు కాదు. మనిషి చనిపోయిన తరువాత కార్పొరేషన్ అధికారులు అంతా దిగి హడావుడి చేయడం, నాయకులు మృతుడి కుటుంబీకులను పరామర్శించడం ఇదంతా మామూలు అయిపోయింది. ఇంకా డివిజన్‌లో డెంగ్యూ లక్షణాలు ఉన్న చిన్నారులు ఉన్నారని స్థానికులు చెబుతున్నారు.

డెంగ్యూతోనే చనిపోయాడు



గత పదిహేను రోజుల క్రితం బాబాయ్ సాంబమూర్తికి జ్వరం రావడంతో రైల్వే హస్పటల్‌కు తీసుకువెళ్లాం. డెంగ్యూ ఉందంటూ ఓ ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు. మూడురోజులకొకసారి ప్లేట్‌లెట్స్ పరీక్షలు చేసేవారు. వాటి సంఖ్య రోజు రోజుకు క్షీణించడంతో మృతి చెందాడు.

మృతుడు అన్న కొడుకు కుమారస్వామి

సకాలంలో కాలువలు తీసేవారే కనబడరు



సైడు డ్రెయిన్‌లోని మురుగు తీయడానికి పారిశుధ్య సిబ్బంది రావడమే అరుదుగా జరుగుతుంది. నిల్వలు పెరిగి దుర్వాసన వస్తుండటంతో స్థానికులే పారలతో చెత్తను తీస్తారు. సకాలంలో సిబ్బంది వచ్చి మురుగును తొలగిస్తే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవు.

స్థానికుడు అనంతరావు

దోమలతో అల్లాడుతున్నాం



ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త, చెదారం, పిచ్చిమొక్కలతో విపరీతంగా దోమలు పెరుగుతున్నాయి. మురుగునిల్వలతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల ద్వారా ఎంత మంది అనారోగ్యం బారిన పడతారోనని భయంగా ఉంది.

స్థానికురాలు లక్ష్మీ



క్రీడాకారులను అభినందిస్తున్న డీఆర్‌ఎం ధనంజయ్

క్రీడాకారులకు డీఆర్‌ఎం అభినందనలు

లబ్బీపేట స్పోర్ట్స్ : తిరుచ్చిలో జరిగిన ఆల్ ఇండియా రైల్వే అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.ధనుంజయ్ అభినందించారు. బుధవారం ఆయన కార్యాలయంలో కలిసిన క్రీడాకారులను అభినందించిన ఆయన పోటీలు జరిగిన తీరును అడిగి తెలుసుకుని రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి విజయాలు సాధించాలని సూచించారు. క్రీడాకారులు మణికంఠ రాజ్, కార్తీక్, అఖిల, సౌమ్యలు ఈ చాంపియన్ షిప్ ముగించుకొని నగరానికి రాగా వీరికి రైల్వే అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికి అభినందించారు. ఈ నెల 25 నుంచి చెన్నైలో జరగనున్న అథ్లెటిక్ కోచింగ్ క్యాంపులో క్రీడాకారులు పాల్గొననున్నారు.

నేటి నుంచి నేత్రదాన పక్షోత్సవాలు

పటమట: జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం, ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు నేత్రదానం ప్రచార పక్షోత్సవాలను నిర్వహించనున్నట్లు స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సమరం తెలిపారు. బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలి మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమరం మాట్లాడుతూ గురువారం వాసవ్య మహిళా మండలిలో పక్షోత్సవాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ గౌతమ్ సవాంగ్ హాజరుకానున్నారన్నారు.

పక్షోత్సవాలలో భాగంగా నగరంలోని ఆయా పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఈ నెల 28న నేత్రదానంపై ప్రదర్శన, 30న వ్యాసరచన, 29న అంధ విద్యార్థులకు ఆటల పోటీలు, 31న పెయింటింగ్ పోటీలు, సెప్టెంబరు 1న అంధత్వంపై పాటల పోటీలు, మిగిలిన రోజుల్లో ఆయా ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు సమరం పేర్కొన్నారు. సమావేశంలో చెన్నుపాటి విద్య, డాక్టర్ మారు, దీక్ష, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?
బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!
టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడా చేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ....
2. HAET ....
3. THBA ....
4. RSHU ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జాలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పును

మనసారా స్వాగతిస్తున్నాం

నగర వ్యాప్తంగా మహిళల హర్షం

అజిత్‌సింగ్‌నగర్: తల్లి పాదాల కిందే స్వర్గం ఉంది, తండ్రి స్వర్గానికి మార్గం అంటూ మాతృమూర్తులకు అపార విలువలనిచ్చిన ఇస్లాం ధర్మం జీవిత భాగస్వామికి అంతగానే విలువనిచ్చింది. అయితే అనాదిగా విడాకుల విషయంలో కొనసాగుతున్న ట్రిపుల్ తలాక్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నా మత ధర్మం అంటూ కొందరు పెద్దల దాష్టికానికి మహిళలు గుట్టుచప్పుడు కాకుండానే భర్తకు దూరమవుతున్నారు. ఇస్లాం ధర్మాంలో నిఖా (పెళ్లి) జరిగే సంప్రదాయాన్ని ఒక సారి పరిశీలిస్తే దుల్హాన్ (పెళ్లికూతురు) తరపున, దులా (పెళ్లి కొడుకు)తరపున గవా, వకీల్ అంటూ ఇద్దరిని పెళ్లి పెద్దలుగా పెట్టి మతపెద్ద వివాహం జరిపించడంతో పాటు అందరికి వినిపించే విధంగా ఖుబుల్‌కియా (ఇష్టమేనా) అని అడుగుతారు. పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు తరపున ఉన్న ఇద్దరి పెద్దల



సమక్షంలో నిఖా చేస్తారు. ఇంత పగడ్బందిగా జరిగే వివాహఘట్టాన్ని భర్త తనకు ఇష్టం లేకపోతే మూడు సార్లు తలాక్ అంటే విడాకులు అయిపోయినట్లే అంటూ ఎన్నో ఏళ్లుగా ముస్లిం సముదాయంలో కొనసాగుతున్న ఈ బాగోతం పురుషులకు వరంగానే ఉన్నప్పటికి మహిళల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయి. ట్రిపుల్ తలాక్ తతంగం చెల్లదంటూ దేశ అత్యునత న్యాయస్థానం మెజార్టీ తీర్పునిచ్చిన నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ముస్లిం మహిళల అభిప్రాయాలను స్వీకరించింది. నగరంలో ముస్లింలు అధికంగా నివసించే అజిత్‌సింగ్‌నగర్, భవానీపురం, అరండల్‌పేట, పంజా సెంటర్ ప్రాంతాల్లో స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అభిప్రాయాలను సేకరించగా, సుప్రీం తీర్పును మనసారా స్వాగతిస్తున్నం భయ్యా అంటూ హర్షం వ్యక్తం చేశారు. మతచాందసవాదులు మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

పరదాచాటున విడాకులు దుర్మార్గం



సంప్రదాయబద్ధంగా పెద్దల సమక్షంలో జరిగిన పెళ్లిళ్ల కేవలం భర్తకు ఇష్టం లేకపోతే పరదా చాటున విడాకులు ఇవ్వడం దుర్మార్గం. ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం ఇచ్చిన తీర్పు ఆనందదాయకం

షేక్ ఫాతిమా, వాంబేకాలనీ

పెద్దలు సృష్టించిందే..మతధర్మంలో లేదు



ఇస్లాం ధర్మంలో, పవిత్ర ఖురాన్ గ్రంథంలో ఎక్కడా ట్రిపుల్ తలాక్ అంశం లేదు. నాడు మత పెద్దలు చేసిన శాసనాలే నేటికి కొనసాగుతున్నాయి. వివాహ బంధానికి ఎంతగానో విలువనిచ్చిన ఇస్లాం ధర్మం జీవితాంతం కలసి ఉండాలని ప్రబోధించిందే మినహా భర్తకు ఇష్టం లేకపోతే విడాకులు గుట్టుచప్పుడు కాకుండా ఇచ్చేయాలని ఎక్కడా పొందుపరచలేదు. సుప్రీం తీర్పును మనసారా స్వాగతిస్తున్నాం.

సయ్యద్ ఫాతిమా, అరండల్‌పేట

ఇద్దరి అభిప్రాయాలూ తీసుకోవాల్సిందే..



పెళ్లి సమయాన ఇద్దరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిఖా జరిపిస్తున్న మత పెద్దలు కేవలం భర్త ఇష్టం లేదంటే మూడు మాటలతో విడాకులు ఇవ్వడం సమంజసం కాదు. తప్పనిసరి పరిస్థితి వస్తే భార్య, భర్త ఇద్దరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి తప్ప, కేవలం భర్త చెపితే చాలు అంటూ మహిళల జీవితాలు ఏమయిపోతాయి. ఈ ప్రభావం పిల్లలపై కూడా పడుతుంది.

షేక్ షకిరాబాను, భవానీపురం



సత్యనారాయణకు అవార్డు అందజేస్తున్న బ్రాంచెస్ ఇన్‌స్పెక్టర్ విష్ణు

సప్తగిరి సింగ్‌నగర్ బ్రాంచ్‌కు జాతీయ అవార్డు

అజిత్‌సింగ్‌నగర్: అటల్ పింఛన్ యోచన పథకాన్ని తక్కువ కాలంలోనే ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లినందుకు ఇండియన్ బ్యాంక్ అనుబంధ సంస్థ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్‌కు జాతీయ అవార్డు లభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్‌కు పీఎఫ్‌ఆర్‌డీఏ బహూకరించిన అవార్డును బుధవారం అజిత్ సింగ్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణరెడ్డికి బ్రాంచెస్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.విష్ణు అందజేశారు. నవంబరు 2016 నుంచి 2017 మార్చి వరకు 109 మంది వినియోగదారులను అటల్ పింఛన్ యోచనలో భాగస్వాములు చేసినందుకు తమకు ఈ అవార్డు లభించిందని మేనేజర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ లక్ష్మీదేవి, మాలతి పాల్గొన్నారు.



సన్మాన గ్రహీతలు

విద్యార్థులకు సన్మానం

జి.కొండూరు: మౌంట్ ఎవరెస్ట్‌ను మేలో అధిరోహించిన సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖకు చెందిన 12 విద్యార్థులను మండల పరిధిలోని కుంటముక్కల గురుకుల కళాశాలలో మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఆ విద్యార్థులు సాధించిన విజయాలను చలనచిత్రంలో షూటింగ్ చేసినందుకు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ యానదీ, ఫిల్మ్ కో-ఆర్డినేటర్ రాజరావ్, ప్రిన్సిపాల్ టి.లలితకుమారి తదితరులున్నారు.



ఏటీపీ అధ్యక్షుడు రాజనాలకు వినతి పత్రం అందజేస్తున్న దివాకర్

ఏటీపీకు అనుబంధ సంఘంగా గుర్తింపు ఇవ్వాలి

అమరావతి కార్ మెకానిక్స్ సంఘం విజ్ఞప్తి

ఆటోనగర్: ఆటోమొబైల్ టెక్నిషియన్స్ అసోసియేషన్ (ఏటీపీ)లో అమరావతి కార్ మెకానిక్స్ అసోసియేషన్ గుర్తింపు ఇవ్వాలని పాలకవర్గం విజ్ఞప్తి చేసింది. బుధవారం ఆటోనగర్‌లోని ఏటీపీ కార్యాలయంలో అమరావతి కార్ మెకానిక్స్ సంఘం ఏటీపీ పాలకవర్గానికి విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కార్ మెకానిక్స్ సంఘం అధ్యక్షులు టి.ఎస్.దివాకర్ మాట్లాడుతూ ఏటీపీకు అనుబంధ సంఘంగా వుండాలనేది తమ సభ్యుల ఆకాంక్ష అని తెలిపారు. తమ పాలక కమిటీలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఏటీపీ అధ్యక్షుడు రాజనాల వెంకట రమణరావు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్ మెకానిక్స్ సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.కె.వలి,అధ్యక్షులుదివాకర్ తదితరులు ఉన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

● తీర్పులు వాయిదా ● కక్షిదారులకు ఇబ్బందులు ● నేడూ ఇదే పరిస్థితి

ఆంధ్రజ్యోతి, విజయవాడ

కేసుల విచారణలకు సంబంధించి హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు న్యాయవాదులను రోడ్డెక్కించాయి. హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం విధులు బహిష్కరించారు. గురువారమూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. 2012కు పూర్వపు కేసులను ప్రతి రోజూ విచారించి 2018 మార్చి 31 నాటికి పెండింగ్ లేకుండా చేయాలని హైకోర్టు కొద్దిరోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. లేనిపక్షంలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దీన్ని న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, జిల్లా బార్ ఫెడరేషన్ల సమావేశమై దీనిపై నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లాలోని న్యాయవాదులంతా కోర్టులను బహిష్కరించి, బార్ కార్యాలయాలకు పరిమితమయ్యారు. కేసుల్లో సాక్ష్యులను ప్రవేశపెట్టడానికి కొంత సమయం అవసరమని, అది లేకపోవడంతో తాము వారిని కోర్టుల్లో ప్రవేశపెట్టలేకపోతున్నామని బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి



విధులను బహిష్కరించి బార్ అసోసియేషన్‌లో కూర్చున్న న్యాయవాదులు

చెప్పారు. జిల్లాలో 13 బార్ అసోసియేషన్లు ఉండగా, వందకు పైగా న్యాయస్థానాలు ఉన్నాయి. విజయవాడలో 30 న్యాయస్థానాలు నాలుగు వేలకు పైగా న్యాయవాదులు ఉన్నారు. రోజుకు ఈ న్యాయస్థానాలు మూడు తీర్పులను వెలువరిస్తాయి. 150కి పైగా కేసులను విచారిస్తాయి. న్యాయవాదుల నిరసనతో కక్షిదారులు ఇబ్బందులు పడ్డారు. గురువారమూ ఇదే పరిస్థితి కనిపించనుంది.

మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన ముస్లిం విద్యార్థినులు

యూత్ ఫర్ సేవా, జీఈవీ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా విగ్రహాల పంపిణి

విజయవాడ: భారత దేశ ప్రజలు మత సామరస్యంతో మెలగాలని కాంక్షిస్తూ యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు వినూత్న కార్యానికి శ్రీకారం చుట్టారు. కుల మతాల కన్నా సమాజసేవ మిన్న అనే నినాదంతో ముస్లిం విద్యార్థినిలు మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేస్తూ అందరిని ఆకర్షించారు. పిన్నమనేని రోడ్డులోని జీఈవి ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ముస్లిం విద్యార్థినిలు విగ్రహాలు పంపిణీ చేస్తుండటంతో పలువురు ప్రముఖులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ఇలాంటి



మట్టి విగ్రహాల పంపిణీ ప్రారంభించిన జీఈవీ ప్రాజెక్ట్స్ ఎండీ రంగప్రసాద్, యూత్ ఫర్ సేవా విద్యార్థినులు

సేవా కార్యక్రమానికి జీఈవి ప్రాజెక్ట్స్ సంస్థ ముందుకు రావడం శుభపరిణామన్నారు. అనంతరం జీఈవి ప్రాజెక్ట్స్‌ఎండీ వీరమాచినేని రంగప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినిలు చేస్తున్న మట్టి విగ్రహాల పంపణీకి పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు.

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	24	25	26	27
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	36	44	46	44
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	36	40	44	40
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	37	45	43	46
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	39	40	43	43
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	40	45	41	32
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఏ-గరుడ)	23	38	20	31
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	35	39	39	27
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	13	40	45	16
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	11	33	35	20
3583	మ.14.30	(మియాపూర్,గ+)	14	43	42	14
3886	మ.15.00	(ఆర్‌జీఐఏపి,గ)	05	18	28	13
3573	మ.15.30	(మియాపూర్,గ+)	08	43	46	16
3585	సా.4.30	(మియాపూర్,గ)	11	47	36	12
35133	సా.5.00	(మియాపూర్,గ)	12	46	46	20
35135	సా.05.30	(మియాపూర్,గ)	14	44	44	16
35085	సా.06.30	(మియాపూర్,గ)	09	46	47	08
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	36	20	19	03
35155	రా.10.00	(మియాపూర్,గ)	22	21	22	02
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏసీ,వె)	16	07	10	01
3938	రా.10.00	(మధురవాడ,గ)	03	36	39	28
9377	రా.11.15	(మియాపూర్,గ)	37	38	31	02
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	35	42	39	02
3599	రా.10.45	(మియాపూర్,గ)	42	46	46	03
3633	రా.10.30	(మియాపూర్,గ+)	34	47	45	05
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	25	36	37	03
3838	రా.11.00	(మియాపూర్,గ+)	43	41	45	03
3569	రా.11.15	(మియాపూర్,గ)	23	35	29	04
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	27	39	42	02
3872	సా.5.00	(బెంగళూర్, గ)	14	36	03	02
3874	సా.6.00	(బెంగళూర్, గ)	12	36	10	01
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	16	37	27	02
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	00	35	22	02
3876	రా.8.00	(కుప్పం, గ)	04	32	21	09
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	23	43	39	38
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	19	40	42	21
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	23	37	37	32
6058	రా.9.45	(కడప ఇంద్ర)	02	00	35	00
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	00	31	37	27

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?

1. 2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహార్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. ‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లొపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారీ వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ జంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవీపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితీష్ కుమార్(బిహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జౌ(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20న ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. ‘నికోలాయ్ కుద్‌షెవ్’ ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహైల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్ ప్లేట్ క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. ‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేధోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెలి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. ‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరీకోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరీకోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్

38. 2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను ‘ధ్యాన్‌చంద్’ అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను ‘ద్రోణాచార్య’ అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను ‘అర్జున’ అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం/ బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లాభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

పాత బియ్యం అన్నమే కావాలి...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న అమృత హస్తం అమలులో జిల్లా టాప్‌లో నిలిచింది. అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇటీవల ఈ పథకం అమలుపై సర్వే చేసింది. దీనిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం చేస్తున్న చాలా మంది బాలింతలు, గర్భిణులు పాత బియ్యం అన్నమే తమకు కావాలని అభిప్రాయపడ్డారు. ఆ సర్వే వివరాలు ఏమిటో తెలుసుకుందాం ...

- ప్రభుత్వ సర్వేలో వెల్లడి
- అన్న అమృతహస్తంలో జిల్లా టాప్
- వసతుల కల్పనకు చర్యలు



అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న బాలింతలు, గర్భిణులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

జిల్లాలో ప్రతిరోజూ 54,680 మంది బాలింతలు అంగన్‌వాడీ కేందాల్లో భోజనం చేస్తున్నారు. వీరిలో 2158 మందిని కొత్తబియ్యం అన్నం కావాలా? పాతబియ్యం అన్నం కావాలా అని ప్రశ్నిస్తే 77 శాతం మంది పాత బియ్యమే కావాలని,. 23 శాతం మంది కొత్త బియ్యం అన్నం కావాలని కోరారు. 4,616 మందిని సదుపాయాలపై ప్రశ్నిస్తే 88 శాతం మంది బాగున్నాయని, 12 శాతం మంది బాగాలేవని సమాధానమిచ్చారు.

భోజనం నాణ్యతపై

భోజనం నాణ్యతపై 10,179 మందిని ప్రశ్నిస్తే బాగా ఉందని 74 శాతం , ఫరవాలేదని 19 శాతం , సరిగా లేదని 7 శాతం మంది సమాధానమిచ్చారు. అంగన్‌వాడీలకు వచ్చి భోజనాలు చేయలేమని, సరుకులు ఇంటికి పంపించాలని చాలా మంది కోరారు. ఇందుకు సంబంధించి 3,733 మందిని ప్రశ్నిస్తే 59 శాతం మంది ఇంటికి సరుకులు పంపాలని, 41 శాతం అవసరం లేదని సమాధాన మిచ్చారు. ప్రస్తుతం అంగన్‌వాడీల్లో పాతబియ్యంతో అన్నం పెడుతున్నారా? కొత్త బియ్యంతో అన్నం పెడుతున్నారా అని 1,861 మందిని ప్రశ్నిస్తే వారిలో 59 శాతం మంది పాతబియ్యంతోనే వండి పెడుతున్నారని, 41 శాతం మంది కొత్త బియ్యంతో పెడుతున్నారని చెప్పారు. అన్నం, పప్పు, పాలు, గుడ్లు బదులుగా ఇంకా ఏమైనా కావాలని కోరుకుంటున్నారా అని 2,870 మందిని ప్రశ్నించారు. వారిలో 60 శాతం ఇప్పుడు ఇస్తున్న ఆహారమే బాగుందని చెప్పారు. 38 శాతం మంది రాగులు, పళ్ళు, ఆకుకూరలు కావాలని కోరారు. మరో మూడు శాతం మంది ఇతరత్రా ఫలాలు కావాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం పెట్టడం సౌకర్యంగా ఉందా అని 4,038 మందిని ప్రశ్నించారు. వీరిలో 87 శాతం అంగన్‌వాడీల్లోనే సౌకర్యంగా ఉందన్నారు. 13 శాతం మంది లేదని బదులిచ్చారు. ఎందుకు సౌకర్యంగా లేదని 634 మందిని ప్రశ్నిస్తే వారిలో 61 శాతం అంగన్‌వాడీ కేంద్రం దూరంగా ఉందని, 12 శాతం వసతులు సరిగా లేవని, 27 శాతం మంది భోజనం బాగా లేదని బదులిచ్చారు. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా కూడా అన్న అమృతహస్తం పథకం బాగానే ఉందన్న సమాధానం వచ్చింది. మిగతా జిల్లాల్లో కంటే ఇక్కడే వసతులు బాగున్నాయని చెప్పుకొచ్చారు.

సర్వే బాగుందని రావడం ఆనందంగా ఉంది

ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో జిల్లాలో ఈ పథకం బాగా అమలవుతుందని సమాధానాలు రావడం సంతృప్తిగా వుంది.. ఇంకా మెరుగైన చర్యలు తీసుకుంటాం అంగన్‌వాడీల్లో బాలింతలు, గర్భిణులు కూర్చుని భోజనం చేయడానికి కుర్చీలు , బల్లలు, పళ్లేలు వంటివి కొనుగోలు చేయడానికి జిల్లా పంచాయతీ అధికారి ప్రతి అంగన్‌వాడీకి రూ 5000 కేటాయిస్తున్నారు. ప్రతి పంచాయతీలో పది సెంట్లలో న్యూట్రిగార్డెన్ పేరిట కూరగాయల పెంపకాన్ని ప్రోత్సహిస్తాం. దీనికి ఉద్యాశాఖ విత్తనాలను సబ్సిడీతో ఇస్తుంది. మిగతా ఖరీదును కలెక్టర్ భరిస్తానన్నారు. అన్న అమృత హస్తం పథకం మరింతగా అన్ని వసతులతో అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం

కృష్ణకుమారి (ఐసీడీఎస్ పీడీ)

కేర్ సెంటర్లు

- జాతీయ రహదారులపై ఏర్పాటు
- మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి



డ్రైవర్లకు సర్టిఫికెట్లను అందజేస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

బెంజ్‌సర్కిల్ : జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా త్వరలో కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం అంపాపురంలో నిర్వహిస్తున్న మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో భారీ వాహనాల డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన డ్రైవర్లకు లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు.

ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఉన్న అన్ని ఆసుపత్రులను ట్రామాకేర్ సెంటర్లగా అభివృద్ధి చేసి ఆర్థోపెడిక్ చికిత్స చేసే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. రెప్పపాటులో జరిగే ప్రమాదాల వల్ల మనిషి జీవితానికి తీరని నష్టం వాటిల్లడంతోపాటు ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. లారీ యజమానుల సంఘం సీనియర్ నాయకులు పి.వి.ఎస్, ప్రసాదరావు, అడుసుమిల్లి జితేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్రాలో ఉద్యోగ మేళా

- అనూహ్య స్పందన
- దరఖాస్తు చేసుకున్నవారు 3888
- నియామక పత్రాలు అందుకున్న వారు 1300 మంది



దరఖాస్తులు పూర్తి చేస్తున్న యువతీయువకులు

జూపూడి (ఇబ్రహీంపట్నం): నిమ్రా విద్యా సంస్థల ప్రాంగణంలో జరిగిన ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన లభించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిమ్రా విద్యా సంస్థల ప్రాంగణంలో బుధవారం భారీ ఉద్యోగ మేళా నిర్వహించింది. మొత్తం 3888 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో 3000 వేల మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయాయరు. వారిలో 1300 మందికి నియమాక పత్రాలు జారీ చేశారు. అభ్యర్థులు తమ విద్యార్హతకు తగ్గ కంపెనీలను ఎంచుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొత్తం 35 కంపెనీలకు సంబంధించిన హెచ్‌వోడీలు నాలుగు బ్లాక్‌ల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్కిల్ డెవలప్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగరథం ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని టీఎంఐ (టాలెంట్ మేనేజ్‌మెంట్)కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. టీఎంఐలో రిజస్ట్రేషన్ జరిగిన తరువాత విద్యార్హతలు బట్టీ తగిన కంపెనీలకు ఉద్యోగ అవకాశాలకు కోసం కంపెనీలు నియమాక పత్రాలను పంపే విధంగా చూస్తున్నారు. ఇంటర్వ్యూల్లో తగినంత నైపుణ్యం సాధించలేక పోతే మూడునెలల పాటు నిరుద్యోగులకు నైపుణ్యా శిక్షణతరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ, ఎంపీపీ చీదిరాల ప్రసూన, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు చావ అనసూయ, వెలుగు జిల్లా అధికారి శ్రీనివాసరావులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎపీఎం చంద్రశేఖర్, నిమ్రా కళాశాల డైరెక్టర్ ఎస్డీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ సీఈవోగా శ్రీదేవి

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లా పరిషత్ సీఈవోగా కె. శ్రీదేవిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు జిల్లాల్లో జడ్పీ సీఈవోల నియామకాలు జరిగాయి. దానిలో భాగంగా కృష్ణా జడ్పీ సీఈవోగా బాపట్లలో పంచాయతీరాజ్ ఉద్యోగుల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీదేవిని నియమించారు. 2007 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన ఈమె గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో డీపీవోగా పనిచేశారు. శ్రీకాళహస్తిలో పంచాయతీ ఉద్యోగుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు. ఈ ఏడాది మే నుంచి బాపట్లలో పనిచేస్తున్న ఆమె బదిలీపై జిల్లాకు రానున్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కృష్ణలంక : కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా వున్న ఎకనామిక్స్, బోటనీ గౌరవ అధ్యాపక పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 50 శాతం పైగా మార్కులు పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేసి రిటైరైన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను స్వయంగా కాని, పోస్టు ద్వారా గాని అందచేయాలని ఆయన కోరారు. 29వ తేదీ ఉదయం 11 గంటలకు పై పోస్టుల కోసం ఇంటర్వ్యూ జరుగుతుందని, 28వ తేదీ తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించరని రవికుమార్ తెలిపారు.

అవకాశాలను వినియోగించుకోండి

- సిద్ధార్థ మహిళా కళాశాలలో ఆడపిల్ల అంశంపై అవగాహన సదస్సు
- కవి, జానపద గాయకుడు గోరటి వెంకన్న ఉద్బోధ



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జానపద గాయకుడు గోరటి వెంకన్న



లబ్బీపేట : మహిళలు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలని కవి, జానపద కళాకారుడు గోరటి వెంకన్న అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల, ఉమెన్స్ సెల్, మాస్టర్ మైండ్ పవర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కళాశాలలో బుధవారం ఆడపిల్ల (నిర్భయంగా జీవించాలని కోరుతూ) అంశం పై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, వారు ఎంతో త్యాగశీలురని. ఝాన్సీ రుద్రమదేవిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినులు ధైర్యంగా ముందుకు వెళ్ళాలన్నారు. సిద్ధార్థ కళాశాల విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినులు ఎంతో స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. అనంతరం ఆడపిల్ల నిర్భయంగా జీవించాలంటే ఏం చెయ్యాలి అనే అంశంపై గజల్ గాయకుడు కె.సి. రాజ్‌కృష్ణ, గాయకులు గోరటి వెంకన్న తమ కవితలు, పాటలు ద్వారా విద్యార్థులకు వివరించారు.

సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు కోటా ప్రసాదరావు, స్వదేశీ జాగరణ మంచ్ ఆంధ్ర ప్రదేశ్ నాయకుడు కోటా కృష్ణ భగవాన్, మాస్టర్ మైండ్ అధ్యక్షుడు కోడూరు నరేంద్రకుమార్, డాక్టర్ ఎస్. కల్పన, శైలజ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	వివేకం
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	తమ్ముడు
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	ఖైదీ నెం.150
కపర్ధి	ఫిదా
నవరంగ్	ఆనబెల్
నీలిమ	జయ జానకి నాయక
రాజ్	వివేకం/ అర్జునరెడ్డి
రామ్‌గోపాల్	ఆనందోబ్రహ్మ
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	వివేకం
స్వర్ణప్యాలెస్	వివేకం
శకుంతల	ప్రేమ పనిలో ఉన్నా
శైలజ	లై
శ్రీనివాసమహల్	వివేకం
స్వాతి	వివేకం
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	దర్శకుడు
యువరాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక

పాయకాపురం

రవీంద్ర సినిమాస్ - వివేకం/ఆనందోబ్రహ్మ/ నేనే రాజు నేనే మంత్రి/ జయ జానకి నాయక

స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ప్రతిక్షణం

పటమట

దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	లై
వినాయక్	వివేకం
విజయలక్ష్మి (కానూరు)	వివేకం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	వివేకం
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	వివేకం
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	వివేకం

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజునేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	వివేకం

ఊర్వశి ఐనాక్స్: వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆనబెల్, అర్జునరెడ్డి
మీరజ్ సినిమాస్: వివేకం, నేనేరాజు నేనేమంత్రి, ఆనందోబ్రహ్మ, అర్జునరెడ్డి
వైస్క్రీన్స్:వివేకం, జయ జానకి నాయక, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి
పీవీఆర్ సినిమాస్:వివేకం,నేనేరాజు నేనేమంత్రి, ఆనందోబ్రహ్మ,ఆనబెల్, లై, అర్జునరెడ్డి
క్యాపిటల్ సినిమాస్: వివేకం, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, ఆనందోబ్రహ్మ, ఆనబెల్, ఫిదా, టాయ్‌లెట్, అర్జునరెడ్డి
ఎల్ఈపీఎల్ఐనాక్స్:వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆనబెల్, లై, అర్జునరెడ్డి

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,00,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

సిటీ డైరీ

శంకుస్థాపన
విషయం: రోడ్లకు శంకుస్థాపన
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక : 2వ డివిజన్ సిటిజన్స్ పబ్లిక్ స్కూల్ రోడ్డు, గురునానక్ నగర్

సమావేశం
విషయం:బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక : ప్రెస్‌క్లబ్

పునః ప్రారంభం
విషయం: కళాదర్శిని సాంస్కృతిక వేదిక పునఃప్రారంభం
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక : కళాదర్శిని, లయోల కాలేజి

శిక్షణ
విషయం:మట్టి గణపతి విగ్రహాల తయారీపై శిక్షణ
సమయం: సాయంత్రం3 గంటల
వేదిక : జమ్మి చెట్టుకూడలి, మొగల్రాజపురం

దర్శనం



కనకదుర్గమ్మను టీడీపీ ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, గాలి ముద్దుకృష్ణమ నాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గగుడికమిటి చైర్మన్ యలమంచిలి గౌరంగ బాబు, సభ్యులు వెలగపూడి శంకర బాబు, బి.పద్మశేఖర్, ఉద్యోగులు వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఆలయ ఉద్యోగి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం బహూకరించారు.

వన్‌టౌన్

అండర్ - 19 స్కూల్‌గేమ్స్ సెలక్షన్స్

లబ్బీపేట స్పోర్ట్స్ : సిద్ధార్థ మహిళా కళాశాలలో బుధవారం అండర్ - 19 స్కూల్‌గేమ్స్ సెలక్షన్స్ జరిగాయి. బాస్కెట్‌బాల్, చెస్, టేబుల్‌టెన్నిస్‌లో ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు ముఖ్య అతిథిగా ఇంటర్మీడియేట్ బోర్డ్ ఎడ్యుకేషన్ ఆర్ఐవో ఐ.ఆనంద్‌కుమార్ పాల్గొని పర్యవేక్షించారు. టేబుల్‌టెన్నిస్ బాలికల విభాగంలో ఎస్.మహితాచౌదరి, కె.జాగృతి, వై.కళామృత, జి.రాణి, వి.కైత్రశ్రీలు, బాలుర విభాగంలో జె.ఆకాష్‌వర్ధన్, కె.ప్రదీప్, జె.ఎ.వర్ధన్, బి.ఆదిత్యరెడ్డి, ఎస్.కె.అభినవ్‌లు ఎంపిక అయ్యారు. బాస్కెట్ బాల్ బాలుర విభాగంలో 16 మంది, బాలికల విభాగంలో 16 మంది ఎంపిక అయ్యారు. చెస్ బాలిక విభాగంలో ఏడుగురు, బాలికల విభాగంలో ఏడుగురు ఎంపిక అయ్యారు. టేబుల్‌టెన్నిస్ రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్‌లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 26 వ తేదీ ఉదయం 10 గంటలకు సిద్ధార్థ మహిళా కళాశాలలో మహిళాజట్టు, 27వ తేదీ ఉదయం 10 గంటలకు పటమట సిహెచ్‌ఆర్‌కె స్టేడియంలో జూనియర్ బాలుర, పురుషుల జట్టు ఎంపికలు జరుగుతాయని జిల్లా టేబుల్‌టెన్నిస్ సెక్రటరీ కె.బలరాం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు సెప్టెంబర్ 21 నుంచి 24 వరకు అనంతపురంలో జరుగుతాయని తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఎంపిక కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి, వి.రవికాంత తదితరులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్‌లో: మొగల్రాజపురం సిద్ధార్థ పబ్లిక్‌స్కూల్‌లో అండర్ - 14, 17 బాలుర, బాలికల విభాగంలో జిమ్నాస్టిక్స్‌లో ఎంపికలు జరిగాయి. స్కూల్‌గేమ్స్ సెక్రటరీ కె.శకుంతలదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలను కోచ్, టెక్నికల్ అఫిషియల్ పి.అంజలీదేవి పర్యవేక్షించారు. కార్యక్రమానికి జిల్లా పీఈటీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, అధ్యక్షులు సి.హెచ్.సుధాకర్ పాల్గొన్నారు. బాలికల విభాగంలో ఐశ్వర్య, ప్రగ్న, సూర్యకళ, నాగలక్ష్మి లలితాదేవి, కీర్తనలు, బాలుర విభాగంలో ఎం.వేణుగోపాల్, ధీరజ్, రుష్యేంద్రరెడ్డిలు ఎంపికయ్యారు.

అన్నమయ్య పదనృత్య యజ్ఞం 26న



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీమువ్వ గోపాల కల్చరల్ అకాడమి ప్రతినిధులు

కంకిపాడు: మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ నెల 26వ తేదీన అన్నమయ్య పదనృత్య యజ్ఞం నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు శ్రీమువ్వ గోపాల కల్చరల్ అర్ట్ అకాడమి అధ్యక్షుడు ఎన్. అరుణ కళ్యాణి చెప్పారు. స్థానిక అకాడమీలో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ ఆర్ట్ అకాడమి, ఏపీ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం7 నుంచి రాత్రి 9 వరకు నిరంతరాయంగా ఈ నృత్య యజ్ఞం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది కళాకారులు, 45 మంది నృత్యు గురువులు పాల్గొంటారని చెప్పారు. ప్రముఖనాట్యాచార్యుడు వేదాంతం పాండురంగ శర్మకు విశిష్ట పురస్కారం, తిరుపతికి చెందిన తాళ్లపాక శేసాధర రవికుమారాచార్యులకు అన్నమయ్య ప్రత్యేక పురస్కారం,మరో ఆరుగురు కళాకారులకు కళా ప్రతిభా పురస్కారాలను అందచేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాదరావు, ఆర్గనైజర్ ఎన్ఎస్ఎం కృష్ణ, ఎన్.రాజ్యలక్ష్మి, భవాని పాల్గొన్నారు.

ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు మృతి



విజయవాడ: విజయవాడ కేర్ హాస్పటల్ (డా.ఎన్.సుబ్బారావు హాస్పిటల్) అధినేత ప్రముఖ ఫిజీషియన్ అండ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు సుబ్బారావు (84) బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. గుంటూరు మెడికల్ కాలేజిలో ప్రొఫెసర్‌గా పని చేసిన సుబ్బారావు గత 50 సంవత్సరాలుగా నగరంలోని సూర్యారావుపేటలో ఎన్.సుబ్బారావు హాస్పిటల్స్ నుంచి వైద్య సేవలను అందిస్తున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. విజయవాడ రమేష్ హాస్పిటల్స్‌లో కార్డియాలజిస్ట్‌గా వైద్య సేవలందిస్తున్న డాక్టర్ ఎన్.మురళీ కృష్ణ వీరి పెద్ద కుమారుడు. గురువారం ఉదయం 8.00 గంటలకు డాక్టర్ సుబ్బారావు అంత్యక్రియలు జరుగుతాయి.

కల్తీ ఆహారం తయారీపై దాడులు కొనసాగించాలి

పటమట: కల్తీ ఆహారాల తయారీపై నిరంతరం దాడులను కొనసాగించాలని ఏఐసీపీవో (అఖిల భారత వినియోగదారుల రక్షణ సంస్థ) రాష్ట్ర అధ్యక్షుడు కె. సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం పటమటలోని విజయనగర్ కాలనీలో ఉన్న సంస్థ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19, 20 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని హరి ద్వార్ పట్టణంలో ఏఐసీపీవో ఆధ్వర్యంలో కల్తీ ఆహారాల తయారీపై జాతీయ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. పెట్రోలు, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీపీవో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

● ఉషఃకాంతులు..


తాడిగడపలో...

తెలి మంచు దుప్పటిలో నుంచి నులి వెచ్చని కిరణాలు ప్రసరిస్తూ మేఘాల మాటునే ఉదయభానుడు..

సంధ్య వర్ణాలు




బ్యారేజ్ వద్ద...

ఫొటోలు : రఘు, ఆనంద్

సంధ్య వేళ మేఘ మాలికలకు వర్ణాలద్దుతూ పడమటి కనుమల్లోకి అరుణభానుడు...

స్ఫూర్తి ప్రదాత టంగుటూరి

● జయంతి సభలో ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్

విజయవాడ కల్చరల్ : జాతి జనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు నేటి నవ్యాంధ్రకు స్ఫూర్తి అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సభ ప్రభుత్వ సంగీత కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాట్లాడుతూ తన యావదాస్తితో పాటు చివరి సంపాదనను సైతం రాష్ట్ర ప్రజల కోసమే వెచ్చించిన మానవతా మూర్తి టంగుటూరి అని కొనియాడారు. ఆంధ్రకేసరి ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు ముఖ్యమంత్రి అని, ఇరువురూ రాష్ట్ర సంక్షేమం కోసం జలవనరులు తీసుకువచ్చి లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చారన్నారు. సభలో ఇంకా జలవనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆంధ్రకేసరి ముని మనుమడు టంగుటూరి ప్రకాశం, మనుమడు టంగుటూరి గోపాలకృష్ణ, సీనియర్ పాత్రికేయులు తుర్లపాటి కుటుంబరావు, జడ్పీటీసీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, మేయర్ కోనేరు శ్రీధర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ సభలో ప్రసంగించారు.


ఆంధ్రకేసరి ముని మనుమడు టంగుటూరి ప్రకాశంను సత్కరిస్తున్న పరకాల, మంత్రి ఉమా తదితరులు


మాతుజేసలాం అంటూ నృత్యం చేస్తున్న పవన్‌కుమార్ శిష్య బృందం

స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం....

స్వాతంత్ర్య సమరయోధులు ఉప్పులూరి మల్లిఖార్జునశర్మ, రాంపిళ్ల నరసాయమ్మ, యర్నేని నాగేశ్వరరావు, చెలుకూరి నరసింహారావు, నంబూరు నరసింహారావు, జి.సావిత్రమ్మ, కోతుమర్తి బేబి కమల, బూదే కమలమ్మ, గూడూరు మల్లిఖార్జునరావు, ఆరాజ్యుల బలరామ్ మూర్తి, సిహెచ్.రంగయ్య, పార్వతి, సిహెచ్.సాంబయ్య, నూర్జహాన్ భేగంలను అతిథులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఘంటసాల పవన్‌కుమార్, పద్మశ్రీ హేమంత్ బృందాలు ప్రదర్శించిన మాతుజేసలాం నృత్యాలు ప్రేక్షకుల్లో దేశభక్తిని నింపాయి.

మార్కెట్లోకి 'వెర్నా' నయా మోడల్


మార్కెట్ విడుదల చేసిన న్యూజెన్ వెర్నా కారు

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్ : కార్లలో దిగ్గజం న్యూజెన్ వెర్నా కొత్త మోడల్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. సన్‌రూఫ్, స్మార్ట్ ట్రంక్, ఎయిర్ వెంటిలేటెడ్ సీట్లు దీని ప్రత్యేకతలు. స్వర్ణ గ్రూప్ చైర్మన్ డి.స్టాలిన్‌బాబు సాయి స్వర్ణ హుండై షో రూంలో బుధవారం ఈ కారును మార్కెట్లోకి విడుదల చేశారు.

ఢిల్లీ వెళ్లిన దుర్గగుడి ఈవో

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో ఎ.సూర్యకుమారి ఢిల్లీ వెళ్లారు. అక్కడి పురావస్తు శాఖ ఉన్నతాధికారులను కలిసి, అర్జున్‌వీధిలోని అక్కన్న, మాదన్న గుహల ఎదురుగా దుర్గగుడి అధికారులు చేపట్టిన నిర్మాణాలపై చర్చించినట్లు తెలిసింది. పురావస్తు శాఖ అధికారుల అనుమతి తీసుకోకుండా ఇక్కడ శిలా తోరణాన్ని నిర్మాణం చేపట్టడంపై ఉన్నతాధికారులు ఆలయ అధికారులకు నోటీసులు జారీ చేశారు. తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేయాలని సూచించారు. అనంతరం శిలా తోరణాన్ని ఆలయ అధికారులే కూల్చివేశారు. ఈ విషయంపై పురావస్తు శాఖ ఉన్నతాధికారులతో చర్చించటానికి ఈవో ఎ.సూర్యకుమారి, కనకదుర్గ ధర్మ ప్రచార పరిషత్ డైరెక్టర్ రాజగోపాల చక్రవర్తితో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఈవో ఢిల్లీ వెళ్లుతున్నట్లు చెప్పకపోవడాన్ని ఆలయ కమిటీ తప్పుపట్టింది.

పెన్సిల్ కొనపై
విఘ్నాధిపతి

● 45నిమిషాల్లో అతి చిన్న గణనాథుడి చిత్రాన్ని రూపొందించిన విజయవాడ వాసి రవికుమార్

● సూక్ష్మాతిసూక్ష్మ చిత్రంగా గుర్తింపు

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : పెన్సిల్ కొనపై రెండు సెంమీ ఎత్తు, 0.5 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న అతి చిన్న గణపతి బొమ్మను 45 నిమిషాల్లో చెక్కి, నగరానికి చెందిన అంతర్జాతీయ సూక్ష్మచిత్రకారుడు, మాంటిస్సోరి విద్యాసంస్థల ఫైన్‌ఆర్ట్స్ విభాగం అధిపతి డాక్టర్ నడిపల్లి రవికుమార్ సంచలనం సృష్టించారు. గతంలో తొమ్మిది ప్రపంచ రికార్డులు సృష్టించిన ఆయన తాజా ఘనతను ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపుతానని ఆంధ్రజ్యోతికి తెలిపారు.


డాక్టర్ ఎన్.రవికుమార్



హెల్మెట్ వినియోగంపై
అవగాహన అవసరం

● బజాజ్ నూతన సీటీ 100 ద్విచక్రవాహనాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ ఏసీపీ డి.శ్రావణ్‌కుమార్

విజయవాడ : ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన పెరగాలని ట్రాఫిక్ ఏసీపీ డి.శ్రావణకుమార్ అన్నారు. బజాజ్ కంపెనీ నూతన సీటి 100 ఎలక్ట్రిక్ స్టార్ట్ సిస్టమ్ ద్విచక్రవాహనాన్ని బుధవారం బెంజ్‌సర్కిల్ సమీపంలోని వరుణ్ బజాజ్ షోరూంలో ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన కొనుగోలుదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం షోరూం ప్రతినిధులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. వరుణ్ బజాజ్ ఈడీ పి.వి సత్యనారాయణ మాట్లాడుతూ, అత్యుత్తమ మైలేజ్, ఎలక్ట్రిక్ స్టార్ట్ సిస్టంతో, 99.27సీసీ సింగిల్ సిలెండర్ ఇంజన్, 8.2 బీహెచ్‌పీ పవర్ సామర్థ్యతో సీటీ 100ను రుపొందించినట్లు చెప్పారు.


ద్విచక్రవాహనాన్ని ప్రారంభించిన ఏసీపీ డి.శ్రావణ్‌కుమార్



ఆరుగొలనులో కళకళలాడుతున్న వరి

మండలంలో 80 శాతం నాట్లుపూర్తి

హనుమాన్‌జంక్షన్ రూరల్ : బాపులపాడు మండలంలో 80 శాతం నాట్లు పూర్తయ్యాయి. మండలంలో 6,800 హెక్టార్లలో వరిసాగవుతుండగా కానుమోలు పరిసర ప్రాంతాల్లో సుమారు 300 హెక్టార్లు మినహా మిగిలిన గ్రామాల్లో దాదాపు పూర్తయ్యాయి. డెల్టా గ్రామాల్లోని చివరి భూములకు సైతం సాగునీరు అందడంతో రైతులు నాట్లు పూర్తి చేయగలిగారు.

పామాయిల్‌కు మద్దతు ధర ప్రకటించాలి

● కనీసం రూ.10వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలి

హనుమాన్‌జంక్షన్ రూరల్ : ధరల్లో స్థిరత్వం లేకపోవడం, సాగువ్యయం పెరగడంతో పామాయిల్ తోటలను తొలగించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కనీస మద్దతు ధర ప్రకటించాలని, టన్ను పామాయిల్ కు రూ.10 వేలు ఉండేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. బాపులపాడు మండలంలో 13వేల హెక్టార్లకు పైగా పామాయిల్ సాగవుతోంది. మెట్ట ప్రాంతంలో వాణిజ్యపంటల్లో భాగంగా ఉద్యాన శాఖ సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్క దశ నుంచి సాగువరకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోంది. అయితే ఆ రాయితీ కన్నా సాగువ్యయం భారమవుతోందని అందుకు తగ్గ ధర పలకడం లేదంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి, బిళ్లనపల్లి, మడిచర్ల, వేలేరు, రేమల్లె, రంగన్నగూడెం, మల్లవల్లి, అంపాపురం, కొయ్యూరు, బొమ్ములూరు గ్రామాల్లో అధికంగా ఈ పంట సాగవుతోంది. ఫిబ్రవరిలో టన్ను గెల ధర రూ.8,891 ఉండగా, జూలైలో రూ. 6,781కు తగ్గిందని వివరించారు. టన్నుకు రూ.10వేలకు పైగా వ్యయమవుతోందనీ రైతులంటున్నారు. ఎరువులు, పురుగు మందులు, దుక్కి, కూలీలు, తదితర వాటికి గణనీయంగా ధరలుపెరగడంతో ఉత్పత్తి కన్నా, సాగుఖర్చు అధికం అయి నష్టాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇటీవల సుమారు 500 ఎకరాలకు పైగా తోటలుతొలగించి, వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు.



రోడ్డు పక్కన పారేసిన మొదళ్లు



కొత్తపల్లిలో ఏపుగా పెరిగిన పామాయిల్ తోట



బిళ్లనపల్లిలో తొలగించిన పామాయిల్ తోట



డ్రెయినేజీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీ

ప్రాధాన్య క్రమంలో కాలనీ అభివృద్ధి

● ఎమ్మెల్యే వంశీ

వీఎన్‌పురం కాలనీ (గన్నవరం) : వీఎన్‌పురం కాలనీ అభివృద్ధి ప్రాధాన్య క్రమంలో చేస్తున్నట్లు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. కాలనీలోని రోడ్లు, డ్రెయినేజీలను బుధవారం ఆయన పరిశీలించారు. డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.26 లక్షలతో 14 అడ్డ రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. మెయిన్‌రోడ్లతోపాటు డ్రెయినేజీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్థానికనేతలు పాల్గొన్నారు.



'ర్యాలీ ఫర్ రివర్'లో పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఈషా పౌండేషన్ ప్రతినిధి జోగులాంబ, శశికళ

నదులను కాపాడుకోకపోతే ముప్పు

చిన అవుటపల్లి (గన్నవరం) : అంతరిస్తున్న నదులను కాపాడుకోకపోతే పెను ప్రమాదం తప్పదని ఈషా సద్గురు పౌండేషన్ అధికార ప్రతినిధి వల్లూరుపల్లి జోగులాంబ అన్నారు. చిన అవుటపల్లి శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్ భాగస్వామ్యంతో 'ర్యాలీ ఫర్ రివర్స్'పై జరిగిన సదస్సులో 'భారతం మహాభారతం గంగానర్మద పుణ్యతీరం' అంటూ పాటతో ప్రారంభించారు. విద్యార్థులకు నీటి విలువలు తెలిసేందుకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జీవనదులు 365 రోజులు ప్రవహించేవనీ, ఇప్పుడు రెండు, మూడు నెలలు మాత్రమే ప్రవహిస్తున్నాయన్నారు. ఈషా సద్గురు ఆధ్వర్యంలో కాశ్మీర్ నుంచి కన్యకుమారి వరకూ 'ర్యాలీ ఫర్ రివర్స్' కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రైతులు పండ్ల వ్యవసాయంపై మక్కువ చూపితే కొంతవరకు మేలు జరుగుతుందన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ విజయవాడ అధ్యక్షురాలు వీరపనేని శశికళ మాట్లాడుతూ 'ర్యాలీ ఫర్ రివర్స్'కు తమ క్లబ్ మద్దతు తెలిపిందన్నారు. ప్రిన్సిపాల్స్ మమత, జబమాల మేరీ, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు చేస్తున్న ఎంపీపీ కవిత, ఇతర అధికారులు

ఉపాధి ఇంటర్వ్యూలకు విశేష స్పందన

గన్నవరం : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, కాపులకు సబ్సిడీ రుణాలపై నిర్వహించిన ఇంటర్వ్యూలకు విశేష స్పందన వచ్చింది. గన్నవరంలోని అన్ని బ్యాంకులకు సంబంధించిన వారు ఇంటర్వ్యూలు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎంపీపీ పత్రా కవిత మాట్లాడుతూ సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పరంధామయ్య, ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శిని, ఈవోపీఆర్డీ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలో విషసర్పాల సంచారం

● భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

● పట్టించుకోని అధికారులు

విజయవాడ రూరల్ : పిల్లలు చదువుకునే విద్యాలయంలో విషసర్పాల సంచారంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురౌతున్నారు. నున్న మండల పరిషత్ పశ్చిమ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో గుబురుగా పెరి గిన చెట్టు ప్రాంతం విషసర్పాలకు నిలయంగా మారింది. పాఠశాలలో పాములు తిరగడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించాలంటే జంకుతున్నారు. అదే ఆవరణలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయం (ఎంఈఓ) కూడా ఉంది. ఎప్పుడు, ఎటు వైపునుంచి పాములు వస్తాయోనని భయపడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాల వెనుకవైపు వాగు ఉండడం వల్లే పాములు పాఠశాలలోకి ప్రవేశిస్తున్నాయంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాములు సంచరించకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



నున్నలోని మండల పరిషత్ పశ్చిమ పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లు



విషసర్పాల నిలయంగా ఉన్న ప్రదేశం ఇదే

సీఎం సహాయ నిధి నగదు అందజేత

గన్నవరం : ఉంగుటూరు మండలం పెద అవుటపల్లికి చెందిన వాకా కేశవర్ధినికి మంజూరైన సీఎం సహాయనిధి రూ.2లక్షలను బుధవారం పార్టీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు బాధితునికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పత్రా కవిత, టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతం పరిశీలన

బుద్ధవరం (గన్నవరం) : వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని భక్తులు వినాయక ప్రతిమలు నిమజ్జనం చేసే ప్రాంతాన్ని బుధవారం పోలీస్, ఫైర్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పరిశీలించారు. బుద్ధవరం ఏలూరు కాలువ వద్ద ఎస్సై సత్య శ్రీనివాస్ తగు సూచనలు చేశారు. ప్రమాదాలు జరగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టారు. ఫైర్ ఆఫీసర్ మురళీ కొండబాబు, ఆర్ఐ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు కాల్వను పరిశీలిస్తున్న ఎస్సై సత్య శ్రీనివాస్

నున్నలో పొలం పిలుస్తోంది

నున్న (విజయవాడ రూరల్) : విజయవాడ రూరల్ మండలం నున్నలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం జరిగింది. మండల వ్యవసాయశాఖ ఏఈవో యు.విజయకుమార్, ఎంపీఈవో రాజ్యలక్ష్మి రైతులకు వరిని ఆశించి తెగుళ్లపై అవగాహన కల్పించారు. వరిలో ఆకు పొడ తెగులు ఉధృతంగా ఉందని, దాని నివారణ చర్యలను వివరించారు. వరిలో తెగుళ్ల ఆనమాలు కనిపించిన వెంటనే రైతులు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని అధికారులు పేర్కొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీసుల ప్రచారం

గన్నవరం : స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పోలీసులు ప్రజలను, మహిళలను అప్రమత్తం చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఇటీవల వరుస చైన్ స్నాచింగ్ సంఘటనలు జరగడంతో ఈ చర్యలు చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

మండలంలో ఎంఈవో రికార్డుల తనిఖీ

గన్నవరం : మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఎంఈవో బిజీ మార్గరెట్ పరిశీలించారు. కట్టుబడిపాలెం, వీఎన్‌పురం కాలనీలోని ఎంపీపీ పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం వివరాలను తెలుసుకున్నారు. హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



బాహుబలి ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

సేవా సంస్థ ప్రారంభం

గన్నవరం : ఎంతో మంది విద్యార్థుల జీవితాలకు పునాదులు వేసిన వీఎస్ సెయింట్ జాన్స్ పాఠశాల అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం అభినందనీయమని రోమ్‌కు చెందిన జనరల్ అసిస్టెంట్ మౌంట్‌ఫోర్ట్ సెయింట్ గాబ్రియేల్ బ్రదర్ పాల్‌రాజ్ అన్నారు. పాఠశాలలో 2019లో స్వర్ణోత్సవ సంబరాలను పురస్కరించుకుని బుధవారం 'సెయింట్ జాన్స్ జీవనరేఖ' సేవా సంస్థను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి, హైదరాబాద్ ప్రొవెన్షియల్ సుపీరియర్ జనరల్ ప్రతాప్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జేసురాజు, బ్రదర్ జిమ్మి కురియకూస్ పాల్గొన్నారు.

లయన్స్ గ్లోబల్ అధ్యక్షుడిగా తాడి

హనుమాన్‌జంక్షన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ గ్లోబల్ నూతన అధ్యక్షుడిగా తాడి రంగారావు నియమితు లయ్యారు. లయన్స్ క్లబ్ జిల్లా జీఎస్టీ కో ఆర్డినేటర్ పుట్టుగుంట సతీష్‌కుమార్ ఆయనను నియమిస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈనెల 25వ తేదీన హనుమాన్‌జంక్షన్‌లోని లయన్స్ కల్యాణ మండపంలో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరుగుతుందని తెలిపారు. గతంలో రెండుసార్లు రంగారావు అధ్యక్షుడిగా పనిచేశారు.



తాడి రంగారావు



ఉంగుటూరులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

విజయవాడ రూరల్ : 2017-18 ఆర్థిక సంవత్సరంలో పలు ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి మంజూరు చేసే సబ్సిడీ రుణాల కోసం అభ్యర్థులకు బుధవారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల నుంచి మొత్తం 1,625 దరఖాస్తులు రాగా, 1,400 మంది హాజరయ్యారు.

ఉంగుటూరులో

ఉంగుటూరు : లబ్ధిదారులు యూనిట్లను ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ గుదె ఇందిర అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలు కార్పొరేషన్‌ల సబ్సిడి రుణాలకు లబ్ధిదారుల ఎంపికలు బుధవారం రెండో రోజు నిర్వహించారు. కార్యక్రమంలో తేలప్రోలు ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంక్, చిన్న అవుటపల్లి సిండికెట్ బ్యాంక్ ప్రతినిధులు, వైస్ ఎంపీపీ సింహాచలం, జన్మభూమి, స్క్రీనింగ్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

బాపులపాడు మండలంలో..

హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలంలోని వివిధ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 688 మంది హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా మంజూరుచేసే రుణాలను అర్హత పత్రాలను వివిధ బ్యాంకుల అధికారులు పరిశీలించారు. మండల స్క్రీనింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ తుమ్మల కోమలి, ఎమ్డీవో కేశవరెడ్డి, ఏవో పి.ఆర్.డి.వెంకటరమణ, మజ్జిగనాగరాజు పాల్గొన్నారు.

మీఇంటికి-మీభూమి అర్జీలు త్వరలో పరిష్కారం

ఉంగుటూరు : 'మీఇంటికి-మీ భూమి' గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ అన్నారు. వెన్నూతల, తుట్టగుంట గ్రామాల పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజకుమారి, సర్వేయర్ సురేష్ బాబు, వితర్వోలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతగా ఆంజనేయులు



హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా చాగంటిపాటి ఆంజనేయులు ఎన్నిక అయ్యారు. బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం మండలంలోని రేమల్లె, బొమ్ములూరు గ్రామాలకు ఆయన కార్యదర్శిగా పని చేస్తున్నారు. కార్యదర్శిగా బి.కోటేశ్వరరావు (కానుమోలు), కోశాధికారిగా ఎస్.కె బాషా (తిప్పనకుంట), మరో ఇద్దరు సభ్యులను ఎన్నుకున్నారు.

ధర్నా విజయవంతం చేయండి

హనుమాన్‌జంక్షన్ : బుడమేర నిర్వాసితుల సమస్యపై ఈనెల 28న మచిలీపట్నం కలెక్టరేట్‌వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతంచేయాలని బాపులపాడు మండల సీపీఎం కార్యదర్శి అబ్దుల్ బారీ, రైతు సంఘం అధ్యక్షుడు బేతా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఓగిరాల, కురిపిరాల గ్రామాల్లోని బుడమేరు నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించే విషయంలో చేస్తున్న తాత్సారం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమస్యపరిష్కారం కోసం ఈనెల 28న జరగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతంచేయటానికి నిర్వాసితులందరూ తరలిరావాలని కోరారు.

పంచాయతీ కార్యాలయం ప్రారంభం నేడు

హనుమాన్‌జంక్షన్ రూరల్ : బాపులపాడు మండల రంగయ్య అప్పారావుపేటలో పంచాయతీ కార్యాలయం గురువారం ప్రారంభం కానున్నట్లు సర్పంచ్ సరోజ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ప్రారంభించనున్నట్లు వివరించారు.

సాగని గృహ నిర్మాణాలు

- ఆర్థిక ఇబ్బందుల్లో లబ్ధిదారులు
- ప్రభుత్వం ఇచ్చే నగదు కోసం ఎదురుచూపు
- ఇళ్ల మంజూరు కోసం ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి
- మంజూరయ్యాక ప్రారంభించని వైనం

గన్నవరం : మండలానికి ఎన్టీఆర్, పీఎంఏవై రెండు పథకాల కింద 872 గృహాలు మంజూరయ్యాయి. వాటి నిర్మాణానికి ఎన్టీఆర్ పథకం ద్వారా లక్షన్నర రూపాయలు, పీఎంఏవై ద్వారా రెండు లక్షలు లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తోంది. నిర్మాణ స్థాయిని బట్టి నగదును నేరుగా ఖాతాలో జమ చేస్తున్నారు. అయితే లబ్ధిదారుల్లో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో నిర్మాణాలు వేగంగా సాగడం లేదు. ఎక్కువగా ప్రభుత్వమిచ్చే నగదుపైనే ఆధారపడి నిర్మాణాలు చేపడుతున్నారు. జీఎస్టీ ప్రభావం కూడా వారిపై పడింది. దీంతో మెటీరియల్ ధరలు పెరిగాయి. లేబర్ కాస్ట్ కూడా పెరగడంతో ఇబ్బందులు పడుతున్నారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ రెండింటితో సామాన్యులకు గ్రామాల్లో అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడింది. ఎన్టీఆర్ పథకంలో 537 గృహాలకు 420 ప్రారంభం కాగా, 85 పూర్తయ్యాయి. పీఎంఏవైలో 335కు 150 ప్రారంభం కాగా 15 మాత్రమే పూర్తయాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. గ్రామాల్లో ప్రజలు ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి మంజూరు చేయించుకున్నా, మంజూరైన తరువాత నిర్మాణాలు చేపట్టడం లేదు. బిల్లుల్లో కూడా జాప్యం జరుగుతోందని లబ్ధిదారులు అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంతో పాటు, మరో రెండు లక్షలు లబ్ధిదారుడు జోడిస్తేగానీ గృహ నిర్మాణ పూర్తికాదు. లబ్ధిదారులు కూడా కొంత సొంత నిధులు సమకూర్చుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.



బేస్‌మెంట్ లెవల్‌లో ఉన్న గృహ నిర్మాణం



విగ్రహానికి ఫైనల్ టచ్ ఇస్తున్న శంకర్



అమ్మకానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

బాపులపాడు కేంద్రంగా విగ్రహాల తయారీ

హనుమాన్‌జంక్షన్ రూరల్ : బాపులపాడు కేంద్రంగా వినాయక విగ్రహాలు ఆకర్షణీయంగా తయారవుతున్నాయి. హనుమాన్‌జంక్షన్-విజయవాడ రోడ్డులోని హనుమాన్‌నగర్ ప్రాంతంలో జాతీయ రహదారి పక్కనే విగ్రహ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

రాజస్థాన్ నుంచి పది మంది సభ్యులతో ఉమ్మడి కుటుంబం ఈ ప్రాంతంలోనే మకాం వేసి విగ్రహ తయారీ ప్రక్రియను చేపట్టారు. మూడు నుంచి 11 అడుగుల ఎత్తువరకు విగ్రహాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విగ్రహాలు ఫైనల్ టచ్‌అప్‌లో ఉన్నాయన్నారు. బాపులపాడు పరిసర 50 గ్రామాల నుంచి విగ్రహాల కొనుగోలు కోసం వస్తున్నారు.

మట్టి ప్రతిమలే మేలు

- ఎమ్మెల్యే వంశీ మోహన్

గన్నవరం : మట్టి వినాయక విగ్రహాలు వినియోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం బుద్ధవరానికి చెందిన యువకులు గ్రామంలో 400 మట్టి ప్రతిమలను ఎమ్మెల్యే ద్వారా పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతరించిపోతున్న పర్యావరణాన్ని ఇప్పుడిప్పుడే తిరిగి బతికించుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూరంపల్లి సర్పంచ్ కోటేశ్వరరావు, నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూరంపల్లి ఎలీఫ్‌లో...

సూరంపల్లి ఎలీప్ మహిళల ఇండస్ట్రియల్‌లో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసేందుకు మహిళలు తయారు చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ మట్టి ప్రతిమలను వాడేందుకు మహిళల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.



రైతుసదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శ్రీనివాస్

రైతు గ్రూపులుంటే రుణాల మంజూరు : ఏవో

హనుమాన్‌జంక్షన్ రూరల్ : కౌలు రైతులు గ్రూపుగా ఏర్పడితే రైతు రుణాలు మంజూరవుతాయని మండల వ్యవసాయశాఖ అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. బాపులపాడు మండలంలోని వేలేరు, రేమల్లె గ్రామాల్లో బుధవారం రైతుసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు, ఐదుగురు సభ్యులు గ్రూపుగా ఏర్పడి వ్యవసాయ రుణాల కోసం అర్జీ చేసుకుంటే రైతురుణాలు మంజూరవుతాయని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.



నీటివినియోగదారుల సమావేశంలో మాట్లాడుతున్న సుగుణరావు

రేమల్లెలో నీటివినియోగదారుల సమావేశం

హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం రేమల్లెలో బుధవారం నీటి వినియోగదారుల సంఘం సమావేశం అధ్యక్షుడు చల్లగుళ్ల లోకేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎన్ఎస్‌పీ అధికారులు, అటవీ శాఖ అధికారులు, నీటి సంఘం నేతలు పాల్గొన్నారు. అరణ్య ఎన్జీవో టీమ్ లీడర్ సుగుణరావు మాట్లాడుతూ ఎన్ఎస్‌పీ కాలువల కింద చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేమల్లెలో నీటి వినియోగదారుల సంఘ కార్యాలయం నిర్మాణంపై చర్చ జరిగింది. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ సర్పంచ్ తొమ్మండ్రు శేఖర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మట్టి గణపతి విగ్రహాన్ని పంపిణీ చేస్తున్న సతీష్‌కుమార్, సీఐ జయకుమార్

పర్యావరణ హితం...

- మట్టి ప్రతిమలనే పూజించాలి
- కలుషితమవుతున్న చెరువులు, కాలువలు

హనుమాన్‌జంక్షన్ : వినాయక చవితి ఉత్సవాలకు మట్టితో తయారు చేసిన విగ్రహాన్ని తొమ్మిది రోజులపాటు వైభవంగా వేడుకలు నిర్వహించి, నిమజ్జనం చేయడం ఆచారం. ఈ మధ్య విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేయడం అలవాటుగా మారింది. దీంతో పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోంది. దీంతో మట్టి ప్రతమల వల్ల కలిగే లాభాలను హనుమాన్‌జంక్షన్‌లోని వివిధ స్వచ్ఛంద సంస్థల వారు ప్రజలకు వివరించారు. కాలుష్యాన్ని అరికట్టాలని పారిశ్రామికవేత్త పుట్టగుంటసతీష్ కుమార్ కోరారు. హనుమాన్‌జంక్షన్ సీఐ జయకుమార్ ఆధ్వర్యంలో మట్టితో తయారుచేసిన వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రజలందరూ మట్టి ప్రతిమలనే పూజించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి

పెనమలూరు

4

విజయవాడ • గురువారం 24 ఆగస్టు 2017

• పెనమలూరు • కంకిపాడు • ఉయ్యూరు

బంగారం షాపులో చోరీకి విఫలయత్నం

కంకిపాడు: స్థానిక లాకు రోడ్డులోని ఓ బంగారపు దుకాణంలో దొంగలు చోరీ విఫలయత్నం చేశారు. పోలీసుల కథనం ప్రకారం గన్నవరం రోడ్డులో డి.రంగారావు బంగారం షాపు నిర్వహిస్తున్నాడు. మంగళవారం అర్థరాత్రి దొంగలు షాపు షట్టర్ పగులగొట్టేందుకు ప్రయత్నించారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో దుకాణానికి వచ్చిన రంగారావు షట్టర్ పగులగొట్టేందుకు ప్రయత్నించినట్లు గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

స్వయం ఉపాధి కోసం..

• పలు కార్పొరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూలు • అభ్యర్థుల నుంచి విశేష స్పందన

కంకిపాడు: వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి రామకృష్ణ మాట్లాడుతూ ఈడుపుగల్లు, కంకిపాడు, మంతెన, నెప్పల్లి గ్రామాల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు. సుమారు 68 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు చెప్పారు. ఈవోఆర్డీ దివాకర్, వివిధ గ్రామాల కార్యదర్శులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

పెనమలూరులో ఇంటర్వ్యూలు నేడు

పెనమలూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్, కాపు కార్పొరేషన్ల వ్యక్తిగత రుణాలకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విమాదేవి తెలిపారు. పెనమలూరు, గంగూరు, చోడవరం, గోసాల, వణుకూరు గ్రామాల వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంక్ అకౌంట్‌లు, రెండు పాస్‌పోర్టు ఫొటోలతో హాజరు కావాలని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటలకు కానూరు, పోరంకి, యనమలకుదురు, పెదపులిపాక, తాడిగడప గ్రామాల వారు ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

ఇంటర్వ్యూలకు హాజరు కాని బ్యాంకుల అధికారులు

ఇంటర్వ్యూలు నిర్వహించే తేదీ ముందే ప్రకటించినప్పటికీ బ్యాంకుల అధికారులు, సిబ్బంది ఇంటర్వ్యూలకు హాజరు కాలేదు. బుధవారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ (కంకిపాడు, నెప్పల్లి) బ్రాంచ్‌ల మేనేజర్లు, సిబ్బంది హాజరు కాలేదు. దీంతో ఇంటర్వ్యూల కోసం వచ్చిన వారు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ అర్జీలు స్వీకరించి పంపించారు. ఇంటర్వ్యూలకు వచ్చిన వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఉయ్యూరులో 292 మంది హాజరు

ఉయ్యూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు ఉయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఇంటర్వ్యూలకు 292 మంది హాజరయ్యారు. పలు గ్రామాల వారు హాజరుకాగా పలు బ్యాంకుల ఉద్యోగులు ఇంటర్వ్యూలు చేశారు. రుణాల మంజూరు ఎంపిక కమిటీ, ఎంపీపీ టి.గంగారత్నం, జడ్పీటీసీ సభ్యుడు కె.మోహనరాజు, బాషా, ఎంపీడీవో కె.ఝాన్సీరాణి పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న మండల, బ్యాంకు అధికారులు



రుణాల కోసం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరీక్షిస్తున్న దరఖాస్తుదారులు



కుట్టుమెషిన్లు పంపిణీ చేస్తున్న మంచినేని పరమేష్

మహిళలకు 'మంచినేని' కుట్టుమెషిన్లు

పోరంకి (పెనమలూరు): పోరంకిలో పది మంది పేద మహిళలకు మంచినేని వెంకటరత్నం చారిటీస్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టు మెషిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మంచినేని పరమేష్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు, గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తమ ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. రెండో వార్డులో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చారిటీస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు వెళ్తున్న పోరంకి క్రీడాకారులకు టీ షర్టు, ఒక్కో జట్టుకు 20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ వి.స్వరూపరాణి, బి.శ్రీనివాసరావు, శుభశేఖర్, చంటి, బి.కనకదుర్గ పాల్గొన్నారు.



రక్త పరీక్షల్లో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

వీఆర్ సిద్ధార్థ విద్యార్థులకు రక్త పరీక్షలు

కానూరు (పెనమలూరు రూరల్): వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడం ప్రాణ దానంతో సమానమన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈసీఈ విభాగాధిపతి రామకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, గాయత్రి, మాలతి, రవితేజ, సాయి కుమార్ పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవినేని రాజా

ప్రతిభ చూపిన విద్యార్థులకు ట్యాబ్‌లు

కంకిపాడు: మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించేలా చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో 2015 -16 విద్యా సంవత్సరం పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ఆరుగురు విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఆరేపల్లి విజయకుమార్, ఎస్.దివిజారెడ్డి, పి.సునీత్ కుమార్‌రెడ్డి, ఎస్.చరిత లక్ష్మి, టి.సుభాష్, బి.భవానీలకు ట్యాబ్‌లతో పాటు వారి అకౌంట్‌లో రూ.20 వేలు జమ చేసినట్లు చెప్పారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ, ఎంఈవో కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

31ఏ ఆర్టీసీ సర్వీసును పునరుద్ధరించాలి

తాడిగడప (పెనమలూరు): తాడిగడప ప్రజల సౌకర్యార్థం 31 ఏ ఆర్టీసీ సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. తాడిగడపలో ఎక్కువ మంది మహిళలు, కళాశాల విద్యార్థులు, కార్మికులు నిత్యం నగరంలోకి వెళ్లాల్సి ఉంది. గ్రామం లోపల నుంచి దాదాపు కిలోమీటరు పైగా ఉందని ఆర్టీసీ సర్వీసును అధికారులు కొంతకాలంగా నిలిపివేయడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉదయం రెండు ట్రిప్పులు, మధ్యాహ్నం, సాయంత్రం రెండేసి ట్రిప్పులు బస్సు సర్వీసు నడపడం వల్ల ప్రజలు గమ్యస్థానాలకు చేరుకొనే వారని, అధికారులు అర్థాంతరంగా సర్వీసు నిలిపివేయడం వల్ల ఆటోలను ఆశ్రయించి ప్రమాదాలకు గురవుతున్నారని టీడీపీ మాజీ అధ్యక్షురాలు మేడసాని రత్నకుమారి ఆవేదన వ్యక్తం చేశారు.

బజాజ్ సీటీ 100 అల్లాయ్ ఆవిష్కరణ



ఉయ్యూరు: స్థానిక బజాజ్ షోరూంలో నూతన మోటార్ సైకిల్ సీటీ 100 అల్లాయ్‌ను పట్టణ ఎస్సై ఎల్.రాంబాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఫీచర్స్‌తో సరికొత్తగా సీటీ 100 అల్లాయ్ మోటార్ సైకిల్‌ను మార్కెట్‌లోకి తేవడం సంతోషకరమన్నారు. ఎలక్ట్రిక్ స్టార్ట్ బైక్, ఫ్యూయల్ గేజ్, ఫ్లెక్సిబుల్ సైడ్ ఇండికేటర్‌లతో కేవలం రూ.42,310 ఎక్స్ షోరూం ధరకు అందజేస్తున్నామని, మూడు ఆకర్షణీయమైన రంగుల్లో లభిస్తోందని బ్రాంచి మేనేజర్ బి.ఎం.కె.కిషోర్ తెలిపారు.

కాల్వకు గండికొట్టిన వ్యక్తిపై కేసు

గోసాల (పెనమలూరు): ఇరిగేషన్ చానల్‌కు గండికొట్టి చేపల చెరువుకు అక్రమంగా నీరు మళ్లిస్తున్న వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం ప్రకారం గోసాలకు చెందిన రెంటపల్లి ఆంజనేయులు తన చెరువు పక్కన ఇరిగేషన్ చానల్‌కు గండికొట్టించి నీటిని అక్రమంగా మళ్లిస్తున్నాడు. ఇరిగేషన్ ఇంజనీర్ (కంకిపాడు) మల్లవరపు వినోద్‌బాబు పరిశీలించి గండిని మూయించివేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేశారు.



కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులు

కరాటేలో 'అక్షర' విద్యార్థుల ప్రతిభ

కానూరు (పెనమలూరు రూరల్): మంగళగిరిలో ఈ నెల 20న జరిగిన రాష్ట్ర ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కానూరు 'అక్షర' విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు పాఠశాల వ్యవస్థాపకుడు కాకర్ల అనిల్ కుమార్ తెలిపారు. ఎస్.తేజస్వి (స్వర్ణ పతకం), ఎం.గీతిక శ్రీ, ఎం.సత్యానంద్‌లు (రజత పతకాలు), ఇ.మోహిత్ జయకిరణ్, ఎం.దీప్తి, టి.చందుషా, సిహెచ్.కేశవ్ కృష్ణ చైతన్యలు (కాంస్య పతకాలు) సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అనిల్ కుమార్, కోచ్ చరణ్ దీప్, ఉపాధ్యాయులు అభినందించారు.



అన్నసమారాధన చేస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

దివ్యాంగుల్లో మనోధైర్యం కల్పించాలి

ఉయ్యూరు: దివ్యాంగ బాలల్లో మనోధైర్యం కల్పించి వారిలో మార్పునకు దోహదపడతామని దుర్గాంబ మహిళా సేవా సంఘం మాజీ అధ్యక్షురాలు టి.భాగ్యలక్ష్మి అన్నారు. ఇన్నర్‌వీల్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శిరీష మానసిక వికలాంగ బాలల పునరావాస కేంద్రంలో బుధవారం బాలలకు స్వీట్లు పంచి అన్నసమారాధన చేశారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్, రోటరీక్లబ్‌ల సేవలను ఆమె కొనియాడారు. క్లబ్ అధ్యక్షురాలు ఎస్.రమాదేవి, ఎస్.సంపత్‌కుమార్, కార్యదర్శి అనీస్ కొండలు, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు ఎస్.మనీషా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 38, వంకాయలు 25/18, బెండకాయలు 16, మిర్చి 14, కాకరకాయలు 10, బీరకాయలు 14, క్యాబేజి 18, క్యారెట్ 47, దొండకాయలు 16, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 20, దోసకాయలు 10, సొరకాయ 7/8, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 40/28, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 4/5, కంద 25, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 21, బీన్స్ 55, క్యాప్సికమ్ 47, చిలగడ దుంప 26, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 22, నిమ్మకాయలు డజను 14/16, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

వరిలో నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి

చోడవరం (పెనమలూరు): వరి పైరులో నీటి యజమాన్య పద్ధతులు పాటించడం చాలా ముఖ్యమని వ్యవసాయ విస్తరణాధికారి వి.నాగాంజనేయులు సూచించారు. పెనమలూరు, చోడవరం గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన తిరిగిన రోజు నుంచి పైరు దుబ్బు చేయడం పూర్తయ్యే వరకు పొలంలో పలుచగా అంటే 2 సెం.మీ నీరు ఉండాలన్నారు. నీరు ఎక్కువగా ఉంటే పైరు దుబ్బు చేయదన్నారు. చిరుపొట్ట దశ నుంచి పైరు గింజ గట్టి పడే లోతు వరకు నీరు ఉంచాలన్నారు. కోతకు పది రోజుల ముందు నీటిని నెమ్మదిగా తగ్గించి ఆరబెట్టాలన్నారు. రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాగుడు తెగులు నివారించాలి

గండిగుంట (ఉయ్యూరు): వరిలో మాగుడు తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. గండిగుంటలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించి వరి పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పాలడుగు శివరామకృష్ణ పొలంలో మాగుడు తెగులు ఉన్నట్లు కనుగొని నివారణకు సుడోమానస్ కిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వరుసల పద్ధతిలో వరి నాటడం వల్ల ఎంతో మేలు కలుగుతుందన్నారు. గాలి, వెలుతురుతోపాటు మొక్క ఎదుగుదలకు ఈ పద్ధతి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి టి.మణిమాల, పీఏసీఎస్ కార్యదర్శి షబ్బీర్ పాల్గొన్నారు.


మాగుడుతెగులు నివారణకు సూచనలిస్తున్న ఉయ్యూరు ఏవో సిహెచ్.శ్రీనివాస్


టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ వల్లభనేని నాని

టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళి

ఉయ్యూరు: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, టీడీపీ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ వల్లభనేని నాని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేశారు. ఏఎంసీ మాజీ అధ్యక్షుడు బి.చిట్టిబాబు, టీడీపీ నాయకుడు గోరా, కౌన్సిలర్ ఖుద్దూస్, పొగిరి రాము, కాకాని శ్రీనివాసరావు, చిరంజీవి, చంటి, రామారావు, అల్‌రియాజ్ పాల్గొన్నారు.

పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల్లో..

నగర పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి చైర్మన్ జంపాన పూర్ణచంద్ర రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ టి.గంగారత్నం, ఎంపీడీవో కె.ఝాన్సీరాణి పూలమాల వేసి నివాళులర్పించారు. రామకృష్ణ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.


సెమినార్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

పారిశ్రామికీకరణతో నిరుద్యోగ సమస్య పరిష్కారం

ఉయ్యూరు: విభజన చట్టంలో పొందుపర్చిన హామీల అమలు, పారిశ్రామికీకరణతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. వుయ్‌ద పీపుల్ ఆధ్వర్యంలో 'పెరుగుతున్న నిరుద్యోగ సమస్య - పరిష్కార మార్గాలు' అంశంపై ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాలలో బుధవారం సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వివరించారు. పరిశ్రమలు నెలకొల్పడం, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కడపలో ఉక్కు కర్మాగారం, కోస్టల్ కారిడార్, ఆయిల్ రిఫైనరీ, ఐటీ కంపెనీలు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కళాశాల అధ్యాపకుడు వీర్రాజు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

ఉయ్యూరు: ఉయ్యూరు, కంకిపాడు మండలాల పరిధిలో వెయ్యి మట్టి వినాయక విగ్రహాలతోపాటు ఐదడుగుల వినాయక విగ్రహాలు 40 పంపిణీకి సిద్ధం చేసినట్లు యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మట్టి వినాయకుణ్ణే పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నామన్నారు. చవితి పందిళ్లలో ఐదు అడుగుల మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

పాస్ పుస్తకాల సమస్య తక్షణ పరిష్కారం

ఉప్పలూరు (కంకిపాడు): పట్టాదారు పాస్‌పుస్తకాల సమస్య తక్షణ పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం అన్నారు. ఉప్పలూరులో మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పరిమితి సమయంలో పాస్ పుస్తకాలు అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశిస్తుందన్నారు. తహసీల్దార్ ఎల్లారావు, నీటి సంఘం అధ్యక్షుడు కొల్లి గాంధీ, టీడీపీ నాయకులు చలసాని రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

కంకిపాడు: కుమార్తె అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈడుపుగల్లుకు చెందిన బాలిక (17) 9వ తరగతి వరకు చదివి కొంతకాలంగా ఇంట్లోనే ఉంటుంది. ఈ నెల 21న తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి కుమార్తె కనిపించలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు ఖాతాలో నగదు తస్కరించినట్లు ఫిర్యాదు

కోలవెన్ను (కంకిపాడు): బ్యాంక్ ఖాతాలో నగదు మాయమైనట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కోలవెన్నుకు చెందిన సగర్తి శ్రీనివాసరావు కూలి పనులు చేసుకుంటుండగా, భార్య ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తోంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండో కుమారుడు (8) నిమ్ముతో ఇబ్బందులు పడుతున్నాడు. ఏడాది క్రితం వైద్యం కోసం రూ.50 వేలు ఖర్చయ్యాయి. దీంతో కుమారుడు ఆసుపత్రి ఖర్చుల కోసం శ్రీనివాసరావు భార్య అకౌంట్ (ఎస్‌బీఐ)లో రూ.50 వేలు ఉంచుతున్నారు. మంగళవారం ఓ అజ్ఞాత వ్యక్తి శ్రీనివాసరావుకు ఫోన్‌చేసి మీ భార్య బ్యాంక్ ఖాతాలో తప్పులున్నాయని, పూర్తి వివరాలు తెలియజేయాలని కోరారు. ఏటీఎం పిన్ నంబర్, ఓటీపీ నంబర్ తెలుసుకున్నాడు. అనంతరం అకౌంట్‌లోని నగదు ఏడుసార్లు మొత్తం రూ.48,875 డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. ఖంగుతిన్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేయగా బాధితుడు పోలీసులకు చూపించాడు. పోలీసులు మాట్లాడుతున్నట్లు గమనించిన వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉయ్యూరులో వరాహాల స్వైరవిహారం

ఉయ్యూరు: పట్టణంలో పందులు యథేచ్ఛగా సంచరిస్తూ అపరిశుభ్రం చేస్తున్నాయి. పట్టణం లోని పలు వీధులు, కాలనీల్లో తిరగడం వల్ల స్థానికులకు అసౌకర్యంతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారు. పందుల స్వైరవిహారం గురించి నగర పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.




చైర్మన్ జంపానకు వినతిపత్రం అందిస్తున్న దళిత నాయకులు

అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నిర్మించాలి

ఉయ్యూరు: పట్టణంలో అంబేద్కర్ ఆధునిక కమ్యూనిటీ భవనం నిర్మించాలని దళిత అభివృద్ధి ఐక్య సంఘం సభ్యులు కొండ ప్రవీణ్, వల్లే శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావును బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. భారతరత్న అంబేద్కర్ కమ్యూనిటీ ఆధునిక భవన నిర్మాణానికి సహకరిస్తానని జంపాన హామీ ఇచ్చారు. సభ్యులు రామారావు, పుట్టి చంటి, కృష్ణబాబు, నాగకుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.


విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న టీడీపీ నేతలు

ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం

యనమలకుదురు (పెనమలూరు రూరల్): యనమలకుదురు డొంక రోడ్డులో నివసిస్తున్న ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వినయ్‌కు యనమలకుదురు టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో కళాశాల ఫీజు చెల్లింపునకు ఈ ఆర్థిక సాయం అందించినట్లు గ్రామ అధ్యక్షుడు మొక్కపాటి శ్రీనివాస్ తెలిపారు. టీడీపీ నేతలు టి.గోపి, వీరస్వామి, కోటేశ్వరరావు, కొండా, గఫూర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చవితి నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్సై హనీష్‌బాబు

అల్లర్లు, గొడవలు జరగకుండా చూడాలి

కంకిపాడు: వినాయకుడి పందిళ్ల నిర్వాహకులతో స్థానిక ఎస్సై హనీష్ బాబు పోలీస్ స్టేషన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. పందిళ్లు ఏర్పాటు చేసే వారు తమ పూర్తి వివరాలను స్టేషన్‌లో అందజేయాలన్నారు. పందిళ్ల వద్ద ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా నిర్వాహకులదే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు. నిమజ్జనానికి రెండు రోజుల ముందే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. పందిళ్లలో కేవలం ఒకరు, లేదా ఇద్దరు మినహా జనం గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ మైక్ సెట్టింగ్‌లు, తీన్‌మార్ అంటూ హడావుడి చేయటం సరికాదని సూచించారు.

బైక్ చోరీపై ఫిర్యాదు

కానూరు (పెనమలూరు): ఇంటి ముందు నిలిపిన బైక్ చోరీ అయినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కానూరు బ్యాంక్ కాలనీకి చెందిన చిరంజ రామ్మూర్తి చిల్లర కొట్టు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి షాపు మూసివేసి బైక్‌ను తన ఇంటి ముందు నిలిపాడు. మరుసటి రోజు చూడగా బైక్ కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురువారం నగరంలో జరిగే పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న గురువారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

ట్రాఫిక్ జాం

ఆ రెండుగంటలూ.. ఇబ్బందే..



ఎర్రకట్టపై నిలిచిన ట్రాఫిక్

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట) : ఎర్రకట్ట రోడ్డుపై బుధవారం ఉదయం రెండుగంటలపాటు ట్రాఫిక్ నిలిచింది. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నగరానికి సీఎం రావడంతో, మిల్క్‌ప్రాజెక్ట్ వైపు నుంచి బస్‌స్టాండ్ వైపుగా వెళ్లే బస్సులను ఎర్రకట్ట రోడ్డుకు మళ్లించారు. చిట్టినగర్ మీదుగా ఎర్రకట్టవైపుగా వాహనాలు వెళ్లడమే గానీ, రాకుండా పోలీసులు దారి మళ్లించారు. పప్పులమిల్లు, ప్రభాస్ కాలేజి నుంచి చిట్టినగర్ వైపుగా ఆటోలను, కార్లు రానీయకపోవడంతో డౌన్‌లోని మసీదు సెంటర్ వద్ద రద్దీ ఏర్పడింది. ఎర్రకట్ట డౌన్ నుంచి చిట్టినగర్‌కు చేరుకోవడానికి కొంతమంది ప్రయాణికులు నడవడం, ద్విచక్ర వాహనచోదకులను లిఫ్ట్ అడగడం కనిపించింది. ఈ సందడిలో ట్రాఫిక్ పోలీసులు కేసులు రాస్తూ, ట్రాఫిక్‌ను మరవడంతో మరింత ఇబ్బందులు ఎదురయ్యాయి.

ఖాళీ స్థలాలు..

పట్టించుకునేవారే లేరన్నా..



కె.ఎల్.రావుపార్కు రోడ్డులోని ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలు

చిట్టినగర్ : ధర తక్కువని ఎన్నడో స్థలాలను కొనేశారు.. తర్వాత వాటివైపు చూడలేదు.. ప్రాణాలు హరించేలా పచ్చదనం(పిచ్చి మొక్కలు) పెరుగుతున్నా అధికారులు కానీ, పలుచోట్ల స్థల యజమానులు కానీ పట్టించుకోవడం లేదు. సిండికేట్‌బ్యాంక్ కాలనీ, సాయిరాం థియేటర్, కె.ఎల్.రావునగర్ ప్రాంతాల్లో ఇళ్ల మధ్య ఖాళీస్థలాలతో ప్రజారోగ్యానికి భంగం కలుగుతోంది. వీటిలో పిచ్చిమొక్కలు పెరిగి దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. దీనికితోడు కొందరు స్థానికులు చెత్తా చెదారం ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. వర్షం నీరు నిలుస్తోంది. మొక్కలు, నాచు పెరిగి దుర్వాసన వెదజల్లుతోంది. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇస్తున్నామన్న అధికారుల మాటలు అమలు కావడం లేదు. వారు ఎక్కడ ఉన్నారో గుర్తించలేక అధికారులు అవస్థ పడుతున్నారు. గతంలో అజీమ్ కమిషనర్‌గా ఉన్న సమయంలో ఆయన ఆదేశాల మేరకు కొన్ని ఖాళీ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేయడంతో వాటి యజమానులు శుభ్రం చేయించారు. కొంతకాలంగా కార్పొరేషన్ పట్టించుకోకపోవడంతో ప్లాట్ల యజమానులు స్థలాల్లో పెరిగిన మొక్కలను తొలగించడం లేదు. ఆ స్థలాల్లో మలేరియా సిబ్బంది దోమల నివారణకు మందులు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యాంటీలార్వా ఆపరేషన్లు నిర్వహించాలి. వారు చేతులెత్తేయడంతో దోమలు పీక్కుతింటున్నాయి. దీంతో ప్రతి వీధిలో పదుల సంఖ్యలో జ్వరపీడితులు ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి మొక్కలు తొలగించేలా యజమానులపై చర్యలు తీసుకోవాలని, మలేరియా సిబ్బంది నీటి నిల్వలు, ఖాళీ స్థలాల్లో దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



సిండికేట్ బ్యాంక్ కాలనీ ప్రాంతంలో..

మసీదు పునర్నిర్మాణ పనులు ప్రారంభం

విద్యాధరపురం : భవానీపురం పున్నమి హోటల్ సెంటర్‌లో మసీదు పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ బుధవారం ప్రారంభించారు. అక్కడ జరిగిన సభలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆదాయం తక్కువగా ఉన్న 18 మసీదుల మరమ్మతులకు రెండు కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగా సుమారు రూ. 8 లక్షలతో మసీదు మరమ్మతులను చేపట్టామన్నారు. రోడ్డు విస్తరణ సందర్భంగా మసీదుకు రూ. 5 లక్షలతో పాటు నియోజకవర్గం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మసీదులకు త్వరలో మరమ్మతులు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కార్యదర్శి సయ్యద్‌రఫీ, ముస్లిం పెద్దలు మౌలానా అష్రఫ్‌అలీ, సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

పిల్లలకు ఎంఆర్ టీకాలు



చిట్టినగర్ : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య పిల్లలకు టీకాలు వేయించాలని రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్వీ రావు అన్నారు. కె.ఎల్.రావునగర్ స్కూల్లో బుధవారం డాక్టర్ అనురాధ పర్యవేక్షణలో తట్టు, రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిరక్షిద్దాం

మొక్కలతో మానవ మనుగడ



పాతబస్తీలో మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

వన్‌టౌన్ : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు చెప్పారు. ఎనిమిదో ఆంధ్రా ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ ఆధ్వర్యాన కొత్తపేటలోని పాఠశాల ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులతో మొక్కలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఎన్‌సీసీ అధికారి బి.బ్రహ్మేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె.శ్రీనందకుమార్, ఎస్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం



కేదారేశ్వరపేటలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట ధర్నా చేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్

కేదారేశ్వరపేట (పాతరాజరాజేశ్వరిపేట) : ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిరుపయోగంగా మారిందని 50వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఖుద్దూస్ నగర్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 41, 48, 50 డివిజన్లవాసులు ఈ ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకుంటారన్నారు. దీన్ని ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రంగా మార్చి, అపోలో వారికి ఇచ్చారని తెలిపారు. అయినా ఇక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. జ్వరం, విరోచనాలు, ఒళ్లు నొప్పులు, గ్యాస్, షుగర్ వంటి వాటికి మందులు అందుబాటులో లేక, పేద మధ్య తరగతి వారు అల్లాడుతున్నారని తెలిపారు. దీనికి తోడు కేంద్రంలో పనిచేసే సిబ్బంది పట్టించుకోకపోవడం, రోగులను చీదరించుకుంటున్నారని చెప్పారు. పేద, మధ్య తరగతి వారిని ఆదుకోవాలన్నారు. ఈ పరిస్థితే కొనసాగితే నిరసనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

'టంగుటూరిని స్ఫూర్తిగా తీసుకోండి



పాతరాజరాజేశ్వరిపేట : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కార్పొరేటర్ అల్లు జయలక్ష్మి అన్నారు. కంసాలిపేటలోని తమ్మిన పోతరాజు నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా చేశారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూలు హెచ్‌ఎం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'చిత్తరంజన్' గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు

సత్యనారాయణపురం : చిత్తరంజన్ శాఖా గ్రంథాలయంలో సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రంథపాలకురాలు కె.పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ ఇన్‌చార్జ్, రాష్ట్ర పౌరగ్రంథాలయ సంచాలకుల ఆదేశాలపై పాఠశాలలను కలుపుకొని నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. అందులో భాగంగా ఆగస్టు 24వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు ప్రభుత్వ పాఠశాలలో 4, 5 తరగతుల బాలబాలికలకు రెసిటేషన్, సింగింగ్, ఫోక్‌సాంగ్స్, స్కిట్స్ డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. 6,7 తరగతి విద్యార్థులకు మోరల్ స్టోరీస్, రైటింగ్ అండ్ టెల్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్న బాల బాలికలను పాఠశాలల ఉపాధ్యాయులు గ్రంథాలయానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి రాజీవ్


సదస్సుకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు

● జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్. రాజీవ్

వన్‌టౌన్ : సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకుంటేనే చక్కని జీవితం పొందవచ్చని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్.రాజీవ్ అన్నారు. పాతబస్తీలోని కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కన్స్యూమర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం చట్టాలపై అవగాహన సదస్సును ఆ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే ప్రతి చర్య చట్టరీత్యా నేరమేనన్నారు. అందుకే కనీసం సమాజంలో ఎలా నడుచుకోవాలనే అంశాలపై అవగాహన ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. సాంకేతికాంశాలు వేగంగా విస్తరిస్తున్నాయని చెప్పారు. వీటివల్ల వ్యక్తిగతంగా విద్యార్థుల జీవితాలు,, సమాజాన్ని ప్రభావితం చేసేవి అధికంగా ఉన్నాయన్నారు. వాటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. న్యాయం పొందాలంటే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయనే అపోహ అందరిలో ఉందని తెలిపారు. ఆర్థికంగా వెనుకపడిన మహిళలు, చిన్నారులకు న్యాయపరమైన సేవలందించేందుకు లీగల్‌సెల్ అథారిటీ పని చేస్తోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ టి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

చుక్క నీరు రాదు



మారుతీనగర్ కొండప్రాంతంపై రెండు చేతి బోరుపంపులు నిరుపయోగంగా ఉన్నాయి. ఆరు నెలలుగా ఇవి పని చేయడం లేదు. తాగునీటి సరఫరా చేయకపోతే ఈ పంపుల నీటిని వాడుకుంటామని స్థానికులు తెలుపుతున్నారు. వాషర్ పాడవడంతో ఇది అక్కరకు రావడం లేదు. అధికారులు బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **-కబేళా**

వేగంగా ఆర్చి నిర్మాణం


భవానీపురంలో నిర్మిస్తున్న ఆర్చి

విద్యాధరపురం : భవానీపురం పున్నమి హోటల్ లోపలకు వెళ్లే దారిలో పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులు చేపట్టిన ఆర్చి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. కృష్ణా పుష్కరాలు పురస్కరించుకుని అధికారులు రోడ్డు వెడల్పు చేయడానికి కొంతమేర స్థలాన్ని తొలగించారు. తర్వాత పనులు ప్రారంభించలేదు. జాతీయ రహదారి వెంట హోటల్ ఉన్నా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి తెలియని పరిస్థితి ఏర్పడింది. హోటల్ లోపల నుంచే బోటింగ్ పాయింట్‌కు భవానీ ఐలాండ్‌కి వెళ్తుంటారు. పర్యాటకులకు తెలిసేలా ఆ సంస్థ అధికారులు సుమారు రూ. ఐదు లక్షలతో ఆర్చి, దాని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తున్నారు.

మందేస్తున్నారు.. చిందేస్తున్నారు..



● పెగ్గు మీద పెగ్గు కొట్టు.. పరేషానులన్నీ పక్కనపెట్టు అంటూ మందుబాబులు చిందులేస్తున్నారు. మద్యం మత్తులో స్థానికులతో గొడవపడుతున్నారు. నిఘా లేదని చిట్టినగర్ పరిధిలోని పలువురు వాపోతున్నారు.

చిట్టినగర్ : మందుబాబులు పూటుగా మద్యం తాగి చిందులేస్తున్నారు. ఆ మత్తులో స్థానికులతో గొడవ పడుతున్నారు. చీకటి పడితేచాలు కె.ఎల్.రావు పార్కు రోడ్డు, వీరాంజనేయ మార్కెట్, రైల్వే అప్‌యార్డు, సాయిరాం థియేటర్ ఎదురు రోడ్డులో మందుబాబుల ఆగడాలు శృతిమించుతున్నాయి. పీకల వరకు మద్యం తాగి మందుబాబులు రోడ్లపై గుంపులు గుంపులుగా చేరి నానాయాగీ చేస్తున్నారు. చిరు వ్యాపారులు, అమాయక ప్రజలపై మద్యం మైకంలో దాడులకు పాల్పడుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారితో గొడవకు దిగుతున్నారు. దిగుతున్నారు. కనీసం ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ పటిష్టంగా లేక మందుబాబుల ఇష్టారాజ్యంగా మారింది. స్థానికులు ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్న దాడులు చేస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. మందుకు డబ్బు లేకపోతే చిరు వ్యాపారులను, స్థానికులను అడుగుతున్నారు. వారు నిరాకరిస్తే బలవంతంగా లాక్కుంటున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మద్యం మైకంలో చోరీలకు పాల్పడుతున్నారు.

నిదర్శనాలు ఇవే

దీనికి ఉదాహరణ మంగళవారం రాత్రి ఓ ప్రేమ జంట రైల్వే అప్‌యార్డ్ నుంచి బైక్‌పై వెళ్తుండగా నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురు యువకులు మద్యం, గంజాయి మత్తులో బైక్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆ జంట వారి బారిన పడకుండా తప్పించుకొని వెళ్లి పోయారు. సాయిరాం థియేటర్ ఎదురు ప్రాంతంలో నిత్యం కొందరు యువకులు మద్యం తాగుతూ ఆ ప్రాంతవాసులను భయపెడుతున్నారు. రైల్వే అప్‌యార్డు పరిస్థితి అయితే దారుణం. రాత్రి అయితే అటు వెళ్లడానికి భయపడుతున్నారు.

నిఘా నిల్

నిత్యం పలు సంఘటనలు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. దీనికితోడు మందుబాబులకు పోలీసుల్లో కొందరితో పరిచయం, చోటనాయకుల అనుగ్రహం ఉంది. దీంతో వారు పోలీస్ స్టేషన్ అంటే అత్తారిల్లులాగా వెళ్లి వస్తున్నారు. దీంతో వీరి ఆగడాలు మరింత పెరుగుతున్నాయి. సాయంత్రమైతే పార్కు రోడ్డులో ఆకతాయిలు చేరుతున్నారు. కుటుంబంతో కాసేపు ఆహ్లాదంగా గడుపుదామని పార్కు రావాలంటే భయపడుతున్నారు. ఆకతాయిలపై ఎవరైనా ఫిర్యాదు చేసినా పోలీసులు వచ్చే లోపే ఆకతాయిలకు సమాచారం ఇచ్చిన వారి పేర్లు తెలిసి పోతున్నాయి. దీంతో వారు దాడులకు వెనకడటంలేదు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గస్తీ పెంచుతాం

ఆయా ప్రాంతాల్లో గస్తీ పెంచుతాం. రాత్రి వేళల్లో మందుబాబుల బెడద లేకుండా చూస్తాం. ఎవరికైనా వీరితో సమస్యలు ఎదురైతే పోలీసులకు ఫోన్ చేయొచ్చు. **- దుర్గారావు, సీఐ, కొత్తపేట**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

చిట్టినగర్ : శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పండుగను నిర్వహించుకోవాలని కొత్తపేట సీఐ దుర్గారావు వినాయక చవితి పందిళ్ల నిర్వాహకులకు సూచించారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వినాయక చవితి పందిళ్ల నిర్వాహకులతో చిట్టినగర్ ఈద్గా మసీదులో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లౌడ్‌స్పీకర్లతో ఇబ్బంది పెట్టొదన్నారు. అనుమతి తీసుకునే పందిళ్లు వేయాలన్నారు. నిమజ్జనం రోజు పోలీసుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పందిళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలల పని వేళల మార్పునకు హామీ

విజయవాడ సెంట్రల్ : కస్తూర్బా గాంధీ బాలల విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలల పని వేళల మార్పునకు సర్వశిక్షా అభియాన్ హామీ ఇచ్చినట్లు కేజీబీవీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నమాలినిదేవి, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి తెలిపారు. కేజీబీవి టీచర్ల, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నేతలు బుధవారం సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.

పాఠశాలల పని వేళలు మార్పు చేస్తామని, టెర్మినేట్ అయన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవును 45 రోజులు వర్తింపజేస్తామని, వేతన సవరణ పునఃపరిశీలన చేస్తామని, పెండింగ్ జీతాల బకాయిలు విడుదల చేస్తామని, ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లిస్తామని నేతలకు డైరెక్టర్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

అలసత్వాన్ని.. సహించం

- పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు
- శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై డిప్యూటీ మేయర్ రమణారావు ఆగ్రహం
- సింగ్‌నగర్ పర్యటనలో కమిషనర్‌కు ఫిర్యాదు

అజిత్‌సింగ్‌నగర్ : 'అసలే వైరల్ జ్వరాల భయం వెంటాడుతోంది.. పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని భరించబోమంటూ' 55వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా 55వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీలో బుధవారం కార్పొరేటర్ పిరియా జగదాంబతో కలసి డిప్యూటీ మేయర్ పర్యటించారు. స్థానికులు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేశారు. కాల్వల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై డిప్యూటీ మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో సింగ్‌నగర్ పర్యటనలో ఉన్న మునిసిపల్ కమిషనర్ నివాస్ ఇటువైపు రావడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై డిప్యూటీ మేయర్ ఫిర్యాదు చేశారు. పారిశుధ్య మెరుగుదలకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చాగర్లమూడి శ్రీనివాసరావు, అమర్‌నాథ్, సోమేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ ఫిర్యాదుపై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మునిసిపల్ కమిషనర్ నివాస్

సమస్యల పరిష్కారానికి కృషి



దోబీఖానాలో పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ త్రిమూర్తిరాజు

సత్యనారాయణపురం : డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు అన్నారు. 46వ డివిజన్ ముత్యాలంపాడు జీఎస్‌రాజు రోడ్డులోని దోబీఖానాలో రూ.3.23.లక్షలతో చేపట్టిన పనులను బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దోబీఖానాలో పలు సమస్యలు ఉన్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రహరీ ఒరిగిపోయిందని, కమ్యూనిటీ హాల్లో సమస్యలు ఉన్నాయన్నారు. దీనిపై ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావుతో మాట్లాడి రూ.3.23 లక్షలు మంజూరు చేయించామన్నారు. త్వరలో మరమ్మతులు పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనగర్‌కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేవరపు మాల్యాద్రి, కార్యదర్శి కె.రామారావు, డివిజన్ అధ్యక్షుడు సి.ఆర్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవి పాఠశాలల పని వేళల మార్పునకు హామీ

విజయవాడ సెంట్రల్ : కస్తూర్బా గాంధీ బాలల విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలల పని వేళల మార్పునకు సర్వశిక్షా అభియాన్ హామీ ఇచ్చినట్లు కేజీబీవీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నమాలినిదేవి, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి తెలిపారు. కేజీబీవి టీచర్ల, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నేతలు బుధవారం సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. పాఠశాలల పని వేళలు మార్పు చేస్తామని, టెర్మినేట్ అయన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవును 45 రోజులు వర్తింపజేస్తామని, వేతన సవరణ పునఃపరిశీలన చేస్తామని, పెండింగ్ జీతాల బకాయిలు విడుదల చేస్తామని, ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లిస్తామని నేతలకు డైరెక్టర్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

యువతకు స్ఫూర్తి 'టంగుటూరి'

సత్యనారాయణపురం : యువతకు స్ఫూర్తి టంగుటూరి ప్రకాశం పంతులని పలువురు వక్తలు అన్నారు. టీడీపీ 47వ డివిజన్ ఆధ్వర్యాన బుధవారం ఏకేటీపీఎంలో టంగుటూరి జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ నాళం సుధాకర్, తెలుగుయువత జిల్లా కార్యదర్శి గండూరి శ్రీరామ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గార్లపాటి విజయకుమార్, నాళం కోటేశ్వరరావు, ఎన్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం

పాయకాపురం : తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు అండగా అంటుందని 58వ డివిజన్ కార్పొరేటర్ పైడి తులసి అన్నారు. పాయకాపురం రాజీవ్‌నగర్‌లో చంద్రన్న బీమా లబ్ధిదారులైన రెండు కుటుంబాలకు బుధవారం కార్పొరేటర్ నగదును అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ నేతలు బి.జయపాల్, కె.వెంకటేశ్వరరావు, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే అపరాధ రుసుం

కార్పొరేషన్ : చిరువ్యాపారులు రోడ్లపై చెత్తను పారవేస్తే అపరాధ రుసుం విధించాలని వీఎంసీ కమిషనర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా లోబ్రిడ్జి ప్రాంతాలు, సీకే రెడ్డి రోడ్డు, డాబా కొట్ల సెంటర్, పైపుల రోడ్డు, నందమూరినగర్, ఔటర్ రింగ్ రోడ్డు, నూజివీడు రోడ్డు, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ముందుగా లోబ్రిడ్జి ప్రాంతంలో జరిగే టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు కావడంతో చుట్టుపక్కల చెత్త చెదారం ఉండకుండా, పార్సిల్ ఆఫీసు గేటు పక్కన చెత్తను తొలగించారు. ఈ ప్రాంతంలో రైల్వే సిబ్బంది చెత్త, చెదారం వేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీకే రెడ్డి రోడ్డులోని లోటస్ ల్యాండ్‌మార్క్ వద్ద పైపులైన్ లీకవ్వడంతో నీరు వృధా కావడం గమనించారు. తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. చిన్నపాటి వర్షం కురిసినా సింగ్‌నగర్ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డుపై వాన నీరు నిలవడం గమనించారు. ఈ ప్రాంతంలో ఇంకుడు గుంత తవ్వి నీటిని మళ్లించాలన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలిచి, దోమల లార్వా వృద్ధి చెంది, పారిశుధ్య సమస్యలు వస్తున్నట్లు స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ప్రకాష్ నగర్ చేపలమార్కెట్ ప్రాంతంలో నమ్మా టాయిలెట్ నిర్మాణ పనులు పూర్తైనా, వాటిని ప్రారంభించకుండానే ప్రజలు వినియోగిస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేయడం గమనించారు. ఎవరికైనా అప్పగించేవరకు, తాళాలు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

'చవితి' చలువ పందిళ్ల ముస్తాబు



ఆంధ్రరత్న పార్కు వద్ద పందిరి



చల్లపల్లి వారి వీధిలో

సత్యనారాయణపురం : వినాయక చవితికి రెండు రోజుల ముందే సత్యనారాయణపురంలో ఉత్సవశోభ నెలకొంది. పలు కూడళ్లలో పందిళ్లు సిద్ధం చేస్తున్నారు. సత్యనారాయణపురం, బావాజీ పేట, దుర్గాపురం, ముత్యాలంపాడు, శ్రీనగర్ కాలనీల్లో చవితి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సత్యనారాయణపురం రామమందిరం వీధిలో చిలువేరు శ్రీను ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యాన, ముత్యాలంపాడు యూత్ ఆధ్వర్యాన చల్లపల్లి వారి వీధిలో, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆంధ్రరత్న పార్కు వద్ద సన్నాహాలు చేస్తున్నారు. వివిధ ప్రాంతాలనుంచి పలురకాల వినాయక విగ్రహాలను ఇక్కడకు తీసుకొస్తున్నారు.

నేడు 'చిత్తరంజన్' గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు

సత్యనారాయణపురం : చిత్తరంజన్ శాఖా గ్రంథాలయంలో సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రంథపాలకురాలు కె.పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ ఇన్‌చార్జ్, రాష్ట్ర పౌరగ్రంథాలయ సంచాలకుల ఆదేశాలపై పాఠశాలలను కలుపుకొని నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. అందులో భాగంగా ఆగస్టు 24వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు ప్రభుత్వ పాఠశాలలో 4, 5 తరగతుల బాలబాలికలకు రెసిటేషన్, సింగింగ్, ఫోక్‌సాంగ్స్, స్కిట్స్ డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. 6,7 తరగతి విద్యార్థులకు మోరల్ స్టోరీస్, రైటింగ్ అండ్ టెల్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్న బాల బాలికలను పాఠశాలల ఉపాధ్యాయులు గ్రంథాలయానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్లపై ఇబ్బంది కలిగించొద్దు

చవితి పందిళ్ల నిర్వాహకులతో పోలీసు, ఫైర్ అధికారుల సమావేశం

పాయకాపురం : అనుమతి తీసుకుని చవితి పందిళ్లు వేసుకోవాలని, రోడ్లపై ఇబ్బంది లేకుండా ఏర్పాటుచేయాలని పాయకాపురం పోలీసులు, ఫైర్ సిబ్బంది పందిళ్ల నిర్వాహకులకు సూచించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రోడ్లపై పందిళ్లు వేసే నిర్వాహకులతో బుధవారం పాయకాపురం పోలీసులు, ఫైర్ సిబ్బంది పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ప్రతిఒక్క పందిరి వద్ద రాత్రుళ్లు తప్పకుండా కాపలా ఉండాలని, లౌడ్‌స్పీకర్లతో ప్రజలను ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. నిర్వాహకులు మద్యం తాగే ఆకతాయిలను ఊరేగింపుల్లో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు


పందిళ్ల నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ సహేరా

జరగకుండా నిమజ్జనాన్ని పూర్తి చేయాలని చెప్పారు. బక్రీద్ పండుగ రానున్న నేపథ్యంలో ముస్లిం మత పెద్దలకు సూచనలు చేశారు. సమావేశంలో స్టేషన్ సీఐ సహేరాబేగం, ఫైర్ ఆఫీసర్ నజీర్‌బాషా, ఎస్సైలు నాగేశ్వరరావు, దాసు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● వన్‌టౌన్ : వినాయక చవితి ఉత్సవాలను ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా నిర్వహించుకోవాలని సౌత్‌జోన్ ఏసీపీ కె.శ్రీనివాస్ వినాయక ఉత్సవ కమిటీలకు సూచించారు. బుధవారం సౌత్‌జోన్ ఏసీపీ సూర్యారావుపేట, గవర్నరుపేట, కృష్ణలంక స్టేషన్ల పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసుల నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. శబ్ద కాలుష్యం లేకుండా చూడాలన్నారు. సీఐలు వినయ్‌మోహన్, పవన్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల క్రమబద్ధీకరణకు సర్వే

పాయకాపురం : పాయకాపురంలో ఆక్రమిత స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు కార్పొరేషన్ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. పాకిస్తాన్ కాలనీ, ఎల్‌బీఎస్‌నగర్, పటేల్‌నగర్‌లో నివసిస్తున్న పేదలు జీవో 135 ప్రకారం తమ నివాసాలను క్రమబద్ధీకరించాలని గతంలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 350 దరఖాస్తులు రాగా వాటి పరిశీలనకు సర్వేను ప్రారంభించారు. 2014నుంచి దరఖాస్తుదారుడు అక్కడే నివసిస్తున్నారా లేదా అనే విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, ఇంటిపన్ను తదితర ఆధారాలను సేకరిస్తున్నారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ గిరి, రెవిన్యూ సిబ్బంది సర్వే చేసినవారిలో ఉన్నారు.

ఆ రెండు గంటలూ ఇబ్బందే..


ఎర్రకట్టపై నిలిచిన ట్రాఫిక్

కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట) : ఎర్రకట్ట రోడ్డుపై బుధవారం ఉదయం రెండుగంటలపాటు ట్రాఫిక్ నిలిచింది. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నగరానికి సీఎం రావడంతో, మిల్క్‌ప్రాజెక్ట్ వైపు నుంచి బస్‌స్టాండ్ వైపుగా వెళ్లే బస్సులను ఎర్రకట్ట రోడ్డుకు మళ్లించారు. చిట్టినగర్ మీదుగా ఎర్రకట్టవైపుగా వాహనాలు వెళ్లడమే గానీ, రాకుండా పోలీసులు దారి మళ్లించారు. పప్పులమిల్లు, ప్రభాస్ కాలేజి నుంచి చిట్టినగర్ వైపుగా ఆటోలను, కార్లు రానీయకపోవడంతో డౌన్‌లోని మసీదు సెంటర్ వద్ద రద్దీ ఏర్పడింది. ఎర్రకట్ట డౌన్ నుంచి చిట్టినగర్‌కు చేరుకోవడానికి కొంతమంది ప్రయాణికులు నడవడం, ద్విచక్ర వాహనచోదకులను లిఫ్ట్ అడగడం కనిపించింది. ఈ సందడిలో ట్రాఫిక్ పోలీసులు కేసులు రాస్తూ, ట్రాఫిక్‌ను మరవడంతో మరింత ఇబ్బందులు ఎదురయ్యాయి.

నిరుపయోగంగా ఆరోగ్యకేంద్రం

కేదారేశ్వరపేట (పాతరాజరాజేశ్వరిపేట) : ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిరుపయోగంగా మారిందని 50వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఖుద్దూస్ నగర్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 41, 48, 50 డివిజన్లవాసులు ఈ ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకుంటారన్నారు. దీన్ని సీఎం ఆరోగ్యకేంద్రంగా మార్చి, అపోలోకు ఇచ్చారని తెలిపారు. అయినా ఇక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. జ్వరం, విరోచనాలు, ఒళ్లు నొప్పులు, గ్యాస్, షుగర్ మందులు అందుబాటులో లేక, పేద, మధ్య తరగతి వారు అల్లాడుతున్నారని తెలిపారు. దీనికి తోడు కేంద్రంలో పనిచేసే సిబ్బంది పట్టించుకోకపోవడం, రోగులను చీదరించుకుంటున్నారని చెప్పారు. పేద, మధ్య తరగతి వారిని ఆదుకోవాలన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే నిరసనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని వసతులు


మాట్లాడుతున్న హాస్టల్ ఓనర్స్ సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు

విజయవాడ సెంట్రల్ : విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి తమ సంఘం కృషి చేస్తుందని విజయవాడ హాస్టల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు తెలిపారు. కొత్తగా ఏర్పడిన అసోసియేషన్ సభ్యుల ఎన్నిక బుధవారం నక్కలరోడ్డులోని అసోసియేషన్ కార్యాలయంలో వేడుకగా జరిగింది. ఆయన మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ పొందేందుకు దూరప్రాంతాల నుంచి అభ్యర్థులు తరలివస్తున్నారని, వారికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. హాస్టల్స్ నడపడంలో అవస్థలు అధిగమిస్తూనే అభ్యర్థులకు మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ నగరంలో ఉన్న 150కి పైగా ప్రైవేట్ హాస్టల్స్ నిర్వాహకులు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని కోరారు. కార్పొరేషన్ నుంచి ఎలాంటి సహకారమైనా అందిస్తామని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ హాస్టల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా నెల్లిబండ్ల బాలస్వామి, అధ్యక్షుడిగా మన్నం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా బండి సురేంద్రబాబు, కార్యదర్శిగా చెన్నకేశవుల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ఎర్రంశెట్టి మోహన్, కోశాధికారిగా పసుపులేటి శ్రీధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బత్తుల వెంకట శ్రీనివాసరావు, మారంశెట్టి అంజనేయరెడ్డి, దండా విజయలక్ష్మీ, మన్నం వెంకటరమణారావు, సామంతపూడి జగపతిరాజు, నందమూరి సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మొక్కలతో మానవ మనుగడ


మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

వన్‌టౌన్ : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు చెప్పారు. ఎనిమిదో ఆంధ్రా ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ ఆధ్వర్యాన కొత్తపేటలోని పాఠశాల ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులతో మొక్కలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఎన్‌సీసీ అధికారి బి.బ్రహ్మేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె.శ్రీనందకుమార్, ఎస్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

● కంచర్ల శ్రీనివాసరావు

వర్షాకాలంలో.. మంచినీటి ఇక్కట్లు !

పాయకాపురం : రాజీవ్‌నగర్ వాసులు వర్షాకాలంలోనూ మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. సకాలంలో కుళాయిల్లో నీళ్లు రాక మహిళలు నానా అవస్థ పడుతున్నారు. పట్టుమని పది నిమిషాలు కూడా కుళాయిలు రావడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త, పాత రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు నివసిస్తున్నాయి. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి గతంలో ఇక్కడన నగరపాలకసంస్థ రిజర్వాయర్‌ను నిర్మించింది. చెంతనే ఇది ఉన్నా ప్రతిఇంటికీ పంపు కనెక్షన్లు ఉన్నా ఇక్కడ ప్రజల అవసరాలకు సరిపడా నీళ్లు రావడంలేదు.

పదిహేను రోజుల నుంచి పది నిమిషాలే

రోజులో ఉదయం 45 నిమిషాలు, సాయంత్రం 45 నిమిషాలు నగరపాలకసంస్థ మంచినీటిని సరఫరా చేయాల్సి ఉంది. పదిహేను రోజులుగా మంచినీటి సరఫరా వేళలు పూర్తిగా మారిపోయాయి. పట్టుమని పదినిమిషాలు కూడా రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీంతో వాడుకోవడానికి నీళ్లు లేక దూరంగా ఉన్న చేతి పంపులను ఆశ్రయిస్తు నానా అగచాట్లు పడుతున్నారు.

మోటార్లు ఉన్నవారికే

గతంతో పోలిస్తే స్థానికంగా మోటార్ల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. కుళాయిలు వచ్చే సమయంలో అనేకమంది మోటార్లు వేస్తుండటంతో సాధారణ కుటుంబాలకు మంచినీళ్ల అందని పరిస్థితి నెలకొంది. మోటార్లు లేని వారికి నీరు రావడం గగనమవుతోంది. వీటికి తోడు భవన నిర్మాణదారులు భవనాలకు కూడా మంచినీటినే వాడుతుండటంతో సమస్య తీవ్రమైంది.

పది నిమిషాలు కూడా రావడంలేదు



ఇక్కడ మంచినీటి సరఫరా వేళలు చూస్తే వేసవి గుర్తుకు వస్తోంది. పూటలో ఒక్కోసారి పది నిమిషాలు కూడా కుళాయిలు రావడం లేదు. నీళ్ల చాలక చాలా ఇబ్బంది పడుతున్నాం. -మీనా

సమస్య పరిష్కరించాలి



రిజర్వాయర్ పక్కనే ఉన్నా మంచినీటి సమస్య మా ప్రాంతంలో ఎక్కువగా ఉంది. మహిళల సమస్యలను గుర్తించి అధికారులు నీటి సరఫరాను మెరుగుపరచాలి. -కనకదుర్గ



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్ గురువారం ఉదయం నగరంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

క్లిక్.. పోస్ట్

Click... Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

చవితి వేడుకలకు పందిళ్లు సిద్ధం



వినాయకుడి విగ్రహాన్ని తీసుకువస్తున్న యువత



మెట్లబజార్‌లో ముస్తాబవుతున్న 'మెట్లబజార్ కా మహారాజ్' చవితి పందిరి

భారతీనగర్ : భారతీనగర్ : హిందువుల తొలి పండుగ వినాయక చవితి. గణనాధుడ్ని కొలిస్తే ఏ పనైనా విఘ్నాలు లేకుండా జరుగుతాయని భక్తుల నమ్మకం. పిల్లలు, పెద్దలు, ధనిక పేద తారతమ్యం లేకుండా వినాయక చవితి జరుపుకుంటారు. వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో , కాలనీపెద్దలు, ఫ్రెండ్స్ సర్కిల్ పేరుతో యువకులు కలిసి వేడుకలు నిర్వహణలో తలమునకలవుతున్నారు.

కృష్ణలంకలో

కృష్ణలంక : కృష్ణలంకలో వినాయకచవితికి పందిళ్లు సిద్ధం అవుతున్నాయి. మెట్లబజారులో' మెట్లబజార్ కా మహారాజ్ ' చవితి పందిరిని ముస్తాబు చేస్తున్నారు. ఒరిస్సా, రాజస్తాన్ నుంచి వచ్చిన పనివారితో అలంకరిస్తున్నారు.. సత్యం హోటల్ సెంటర్ వద్ద 12 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పందిళ్లను విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

విజయవాడ , ఆంధ్రజ్యోతి : మొగల్రాజపురం ప్రాంతంలో గురువారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బృందావనకాలనీ ఫీడర్ పరిధిలో బృందావన్ కాలనీ, సిరీస్‌రాజు వీధి, సింధూభవన్ రోడ్, స్వీట్ మ్యాజిక్, బందరు రోడ్డు, ఫకీర్‌గూడెం తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులు జరుగుతున్నందున పైన పేర్కొన్న సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆర్‌ఎంపీ శిక్షణ తరగతులపై హర్షం

పటమట : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు నివ్వడానికి ప్రభుత్వం జీఓ విడుదల చేయడంపై గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. బ్రహ్మానందరావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌ఎంపీ, పీఎమ్‌పీలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వ హించి, సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఆదేశాలను జారీ చేసిన సీఎంకు, సహకారం అందించినందుకు మంత్రి కామినేని శ్రీనివాసరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అమిత్‌షా కు ఘన స్వాగతం పలకాలి

పదో డివిజన్ సమావేశంలో తీర్మానం



పదో డివిజన్ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నేతలు

పటమట : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28న విజయవాడ రానున్నందున ఆయనకు ఘనస్వాగతం పలకాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నీలకంఠం పిలుపునిచ్చారు. అయ్యప్పనగర్ లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వీధిలో 10వ డివిజన్ సమావేశం బుధవారం జరిగింది. నగర ఉపాధ్యక్షుడు ధార్న చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన 10 మంది కార్యకర్తలను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్య అతిథులుగా యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నీలకంఠం, కార్యవర్గ సభ్యుడు పువ్వాడ మాల కొండయ్య, నాయకులు కర్రి ఉమాశంకర్, పాల్వంచ రంగారావు, కమతం జాన్, పి.వి. శ్రీనివాస్, నఢింపహారావు, భూమా అనిల్, సత్తిపండు, ఆకాష్ చాదవ్, డి.జి. శ్రీఫణి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలంక జాతీయ రహదారి కోత

ప్రమాదపుటంచున వాహనాల రాకపోకలు



కోతకు గురై ప్రమాదభరితంగా మారిన జాతీయ రహదారి

కృష్ణలంక / రాణిగారితోట : కృష్ణలంక జాతీయ రహదారిపై రాఘవయ్య పార్కు వంతెన సమీపంలో రోడ్డు కోతకు గురైంది. అంబేద్కర్ పార్కు నుంచి పైపులైను జాతీయ రహదారి కిందుగా వెళుతున్న పైప ్రలైనుకు కలిపేందుకు రోడ్డును తవ్వారు. దీంతో రోడ్డు కోతకు గురైంది. అసలే వర్షాకాలం...పైగా వీధిలైట్లు లేవు. రాత్రి సమయంలో వాహనాలు ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్నాయి. కోతకు గురైన ప్రాంతంలో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసినా వీధి దీపాలు లేకపోవడంతో వాహనాలు ప్రమాదానికి లోనయ్యే అవకాశం వుంది. ఇప్పటికైనా అధికారులు జాతీయ రహదారిపై పైపు లైను కలిపిన చోట రోడ్డు కోతకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

కరాటేలో 'అక్షర' విద్యార్థుల ప్రతిభ

కానూరు (పెనమలూరు రూరల్): మంగళగిరిలో ఈ నెల 20న జరిగిన రాష్ట్ర ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కానూరు 'అక్షర' విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు పాఠశాల వ్యవస్థాపకుడు కాకర్ల అనిల్ కుమార్ తెలిపారు. ఎస్.తేజస్వి (స్వర్ణ పతకం), ఎం.గీతిక శ్రీ, ఎం.సత్యానంద్‌లు (రజత పతకాలు), ఇ.మోహిత్ జయకిరణ్, ఎం.దీప్తి, టి.చందుషా, సిహెచ్.కేశవ్ కృష్ణ చైతన్యలు (కాంస్య పతకాలు) సాధించినట్లు తెలిపారు.

లారీని ఢీకొట్టిన గరుడా బస్సు

ఏడుగురికి తీవ్ర గాయాలు



నుజ్జునుజ్జయిన ఆర్టీసీ బస్సు

చౌటుప్పల్ రూరల్ విజయవాడ ఆటోనగర్ డిపోకు చెందిన ఏపీఎస్ ఆర్టీసీ గరుడ బస్సు బుధవారం హైదరాబాద్‌కు వెళ్తూ : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, 10 మంది స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో హైదరాబాద్, విజయవాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. కొట్లూరి రమాదేవి (56) కేతాని ఫణీకుమార్ (38), డీవీఎన్ రామకృష్ణ ప్రసాద్(38), పొట్ట రేణుక (24), అప్పల రాజు(47), శోభనాద్రాచార్యులు(50), సుబ్బారావు (40)లు తీవ్రంగా గాయపడ్డారు. రమాదేవి, ఫణికుమార్ పరిస్థితి విషమంగా ఉంది. మరో పది మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. రమాదేవి, ఫణి కుమార్‌లను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది ఇఎంటి వెంకటేశ్వర్లు మిగితా క్షతగాత్రులకు అంబులెన్స్‌లో చౌటుప్పల్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలు నిర్వహించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ దిగ్భంధంలో

చంద్రబాబు నాయుడు కాలనీ



కాలనీ ప్రధాన రహదారిలో నిలిచిన వాహనాలు

బెంజ్‌సర్కిల్ : బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు నాయుడు కాలనీలో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తూనే ఉంటుంది. కాలనీకి రెండు రహదారులున్నాయి. ఇదే కాలనీలో విద్యాసంస్థలు ఉండటంతో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో విపరీత మైన రద్దీ ఏర్పడుతోంది. అలాగే బందరు రోడ్డుకు అంతర్గత రహదారి కావడంతో స్క్రూబ్రిడ్జి వైపునకు, రామలింగేశ్వరనగర్‌కు వెళ్లే వెళ్లే వాహనాలు ఇటువైపుగానే వెళు తుంటాయి. ఈ రహదారికి మొదట్లో సూపర్ మార్కెట్, బ్యాంకుకు వచ్చే వారు అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపి వేస్తుంటారు. కళాశాల వదిలినప్పుడు ఇక చెప్పలేం. ఆటోలతో, విద్యార్థులను తీసుకువెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులతో ఈ రహదారి ట్రాఫిక్ దిగ్బంధంలో చిక్కుకుంటుంది. ఈ ట్రాఫిక్ వల్ల ఇక్కడ అపార్టుమెంట్ వాసులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. విద్యాసంస్థలు ప్రారంభ, వదిలే సమయాల్లో ట్రాఫిక్ పోలీసును నియమించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

'కొండ' వివాదంపై డీసీపీ విచారణ

పోలీసుల అదుపులో ఐదుగురు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : మొగల్రాజపురం చంద్ర రాజేశ్వరరావు కొండపై ఇల్లు కూల్చివేత ఘటనపై సమగ్ర విచారణకు ఉప కమిషనర్ గజారావు భూపాల్‌ను విచారణాధికారిగా పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ నియమించారు. ఆయన బుధవారం కొండపైకి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మూడు రోజుల క్రితం చంద్రమౌళి, విద్యాసాగర్‌ల మధ్య కొండపై స్థలం విషయంలో వివాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యాసాగర్ కొంతమందితో వెళ్లి ఇంటిని కూల్చివేశారు. దీనిపై విచారణ చేపట్టిన భూపాల్ అయిదుగురిని అదుపులోకి తీసుకున్నారని తెలిసింది.

అక్కడ అలా ... ఇక్కడ ఇలా

- గద్దె రామ్మోహన్ సర్వీసు రోడ్డులో
- నల్లగేటు నుంచి ఎం హోటల్ వరకు తారు వేశారు
- ఫీడర్ రోడ్డులో కంకర వేసి వదిలేశారు

కృష్ణలంక / రాణిగారితోట : స్వర్గపురి నుంచి ఎం హోటల్ వరకు గద్దె రామ్మోహన్ సర్వీసు రోడ్డు ఎంతో విశాలంగా సుందరంగా తీర్చిదిద్దారు. నల్లగేటు సెంటర్ నుంచి ఎం హోటల్ వరకు తారు వేశారు. కానీ పాత పోలీస్ స్టేషన్ వరకు (ఫీడర్ రోడ్డులో) తారు వేయకుండా కంకర వేసి వదిలేశారు. దీని వల్ల రాళ్లు గుచ్చుకుని టైర్లు పంక్చర్లు పడుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ కొంత భాగాన్ని తారు రోడ్డు వేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.


నల్లగేటు సెంటర్ నుంచి ఎం హోటల్ వరకు సుందరంగా తీర్చిదిద్దిన తారు రోడ్డు


పాత పోలీసు స్టేషన్ వరకు ఫీడర్ రోడ్డుపై తారు వేయకుండా వదిలేశారు

రెండు మూడు రోజుల్లో తారు రోడ్డు పనులు ప్రారంభం



పాత పోలీసు స్టేషన్ రోడ్డు నుంచి నల్లగేటు సెంటర్ వరకు వున్న ఫీడర్ రోడ్డుపై తారు రోడ్డు వేయడంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే. ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు జాతీయ రహదారి అధికారులకు రూ.80 లక్షలు నిధులు మంజూరయ్యాయి. రెండు, మూడు రోజుల్లో తారు రోడ్డు వేస్తారు.

- గొరిపర్తి నర్సింహారావు, 23వ డివిజన్ కార్పొరేటర్

తారు వేయలేదు



పాత పోలీసు స్టేషన్ రోడ్డు నుంచి నల్లగేటు సెంటర్ వరకు (ఫీడర్ రోడ్డులో) కంకర వేసి వదిలేయడం వల్ల వాహనాలు వచ్చినప్పుడు రాళ్లు లేచి వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. దాదాపు రెండు నెలల నుంచి ఇలాగే వుంది. రాత్రి సమయాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా వుంది.

- పాము కిషోర్‌బాబు (మెడకల్ షాపు)

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ట్రాఫిక్ ఏసీపీ శ్రవణ్

బెంజ్‌సర్కిల్ : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ శ్రవణ్ కుమార్ సూచించారు. గాయత్రి నగర్‌లోని నలంద విద్యా నికేతన్‌లో విద్యార్థి నాయకుల ఎంపిక బుధవారం జరిగింది. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఉండాలన్నారు. సమర్థుడైన నాయకుడిని ఎన్నుకునే విధానాన్ని విద్యార్థులు తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థి నాయకులుగా ఎంపికయిన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్, ఇన్‌చార్జులు, క్లాస్ మానిటర్స్‌కు బ్యాడ్జిలు ధరింపజేసి శుభాకాక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొలుత ఎన్‌సీసీ విద్యార్థులు దీక్ష, మైత్రి, సహన, తేజస్ హౌస్‌లకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు చేసిన పిరమిడ్ ఆహూతులను ఆకట్టుకుంది. హెచ్‌ఎం మాదల పద్మజ, ప్రిన్సిపాల్ నారాయణ పాటిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థి నాయకుడికి బ్యాడ్జిని ధరింపజేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రవణ్ కుమార్



పిరమిడ్ ఆకారంలో విద్యార్థుల విన్యాసం

మంచి నీరు వృథా



గుణదల గంగిరెద్దుల దిబ్బసెంటర్ బీమిశెట్టి వారి వీధిలో తాగునీటి పైపు లైను ధ్వంసమై మంచి నీరు నాలుగు రోజులుగా వృధాగా పోతోంది. కార్పొరేషన్ సిబ్బందికి తెలియజేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు తెలియజేస్తున్నారు. అధికార్లు స్పందించి ఈ పైపులైన్‌కు మరమ్మతులు చేసి నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- మాచవరం

బాబోయ్ కంపు ..


కాలువలో పేరుకు పోయిన వ్యర్థాలు

సిరీస్ లేబరేటరీ వెనుక భాగంలో వున్న రహదారిలో సైడు కాలువ మురుగు కంపు కొడుతోంది. పూడికతీత పనులు చేపట్టక పోవడంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. వీటి నుంచి భరించలేని దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు అధిక మయ్యాయని ఈ కాలువకు ఆనుకుని వున్న నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాని కోరుతున్నారు.

- పటమట

నిరుపయోగంగా జిమ్

భారతీనగర్ : గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్ వద్ద జిమ్ సెంటర్ నిరుపయోగంగా మారింది. దీనిలో పరికరాలు తుప్పు పట్టడం వల్ల ఎవరూ జిమ్‌కు రావడం లేదు. ఏడాది క్రితం స్విమ్మింగ్ పూల్ మెంబర్ల ఆర్థిక సాయంతో ఆధునిక బాడీ బిల్డింగ్ యంత్రాలతో జిమ్ ఏర్పాటు చేసి కార్పొరేషన్‌కు అందజేశారు. పరికరాలను సక్రమ పద్ధతిలో పర్యవేక్షించక పోవడంతో మరమ్మతులకు గురయ్యాయి. ప్రస్తుతం జిమ్ కేంద్రం నిరుపయోగంగా మారింది.. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్విమ్మింగ్ పూల్ సభ్యులు కోరుతున్నారు.


పని చేయని సైక్లింగ్ చేసే పరికరం


పరికరాలు తుప్పు పట్టడంతో జనం లేక ఖాళీగా ఉన్న జిమ్

విద్యార్థులకు టీకాలు



పటమటలంకలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య కార్యకర్తలు బుధవారం టీకాలు వేశారు. తట్టు, రుబెల్లా వ్యాధులు సోకకుండా 15 సంవత్సరాల్లోపు విద్యార్థులకు ఈ టీకాలు వేశారు. ఆరోగ్య కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- పటమట

సిమెంట్ దిమ్మె తొలగించండి



గుణదల ఈఎస్‌ఐ ఆసుపత్రి రోడ్డులోని డ్రెయిన్‌లో సిమెంట్ దిమ్మె పడి మురుగు పారుదల లేక దుర్వాసన, దోమలు వ్యాప్తి చెందడంతో ఎక్కడ వ్యాధులు ప్రబలుతాయని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

- భారతీనగర్

చెట్ల కొమ్మలు తొలగించండి



స్థానిక జమిందారు వీధిలో మూడు రోజుల క్రితం విద్యుత్‌లైన్‌కు అడ్డు వస్తున్నాయని చెట్ల కొమ్మల్ని నరికి వదిలి వేశారు. ఈ కొమ్మల్ని డ్రెయినేజీ పైన, వీధికి అడ్డంగా పడేశారుజ దీనివల్ల వీధిలో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, డ్రెయిన్‌లో మురుగు నీరు పారుదలకు అడ్డంకిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వెంటనే అధికార్లు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

- మాచవరం